డిసెంబర్-84
రు. 4



మీ చర్మానికి శుభ్రమైన, ఆరోగ్యవంతమైన నిగనిగ ఇవ్వండి!



Godrej నిమిన్

శుద్ధమైన వేపనూనె యొక్క సహజ సద్గుణాలు కలిగినది.

నీమ్, మర్గోసా అన్న పేర్లతో పిలువబడే వేపచెట్టు,
చర్మ సంబంధ సమస్యలకై మానవజాతికి ప్రకృతి
ప్రసాదించిన వరాలలో ఒకటి. వేపనూనెను క్రమం తప్పకుండా వాడితే,
అది మీ చర్మం నునుపుగా, తేటగా ఉండడానికి తోడ్పడుతుంది.
గోద్రెజ్, శుద్ధమైన వేపనూనెను చేర్చి రూపొందించిన సబ్బు,
నిమిన్ — మీ చర్మ సమస్యలను కడిగి పారవేసే లగ్జరీ టాయిలెట్ సోపు.
ఈ గోద్రెజ్ నిమిన్ మరింతకాలం మన్నుతుంది.
ఎందుకంటే ఇది ఇతర కొన్ని మర్గోసా సబ్బులవలె మెత్తబడిపోదు.




నిమిన్ — మీ అంత శ్రద్ధగా మీ చర్మాన్ని కాపాడే సబ్బు.

CHAITRA-B G 230 TEL



భారత జాతి ప్రియతమ
నాయకురాలు శ్రీమతి
ఇందిరా ప్రియదర్శిని
మతోన్మాదుల దారుణ
ఘాతుకానికి బలై మహాభి
నిష్క్రమణం చేసారు.

ప్రపంచం యావత్తూ
ఈ నీచమైన వికృతమైన
పిరికి చర్యను తీవ్రంగా
గర్హించింది
అనంత దుఃఖ సాగరంలో
మునిగిపోయిన
యావత్ప్రజలతో పాటు
జ్యోతి బాష్పాంజలి
అర్పిస్తోంది.



స్థాపకుడు
వి.వి. రాఘవయ్య

మేనేజింగ్ ఎడిటర్
లీలావతి రాఘవయ్య

సంపుటి 22 డిశంబరు 84 సంచిక 11

ఇదీ వరస...

ఈ నెల నవలానుబంధం

చీకటి గీతలు

దాట్ల నారాయణమూర్తి రాజు



జ్యోతి. పి.బి.నెం. 1824, హైదరాబాద్–20. ఫోన్. 61180

జ్యోతి సంపాదకులకు,

సెప్టెంబరు '84 జ్యోతి సంచికలో ప్రచురించిన నా "పణుకుల వాగు" కథపై 'రైటప్'ను, అక్టోబరు '84 జ్యోతి సంచికలో కుర్రకారుల (రచయితల) కు ప్రాతినిధ్యం వహిస్తూ శ్రీ డా॥ వి.వి.బి. రామారావుగారి లేఖనూ చదివాను

"పణుకుల వాగు" కథ నేను ఏ ఒక్క వర్గానికి ఉద్దేశించి రాయలేదు అది సకల పాఠకులకూ. కథకు వాతావరణం మాత్రమే ముఖ్యం కాదు- అనేకానేకం కావాలి. కథలో అతి చిన్న అంశము కథ కట్టడంలో అత్యవసరమై ఉంటుంది. కథా శిల్పం బహు క్లిష్టమూ, సున్నితమూ.

"పణుకుల వాగు" కథ శ్రీ డా॥ వి.వి.బి రామారావు గారికి బోధపడిన విధంగా "న్యూరిచ్" (నోవోరిష్!) మనిషిపై నేను రాయలేదు. కథలో "దొరబాబు" బంగారం బిస్కత్తులు (స్మగుల్డు బంగారం) తెచ్చి జిల్లాలో అనేక కేంద్రాలలో అమ్మి అసాధారణంగా డబ్బు చేసుకుంటున్నవాడు. ఆ కారణం చేత మోటారు బైకు మీద హైస్పీడు ప్రయాణాలు చేస్తున్నవాడు. డబ్బు చేసుకుంటున్న వాడి లక్షణాలు వాడికి ఉన్నాయి.

కథ ఉత్తమ పురుషలో చెప్పబడ్డాది. కథ చెబుతున్నట్టు సృష్టించిన పాత్ర- ఒక సామాన్యుడు గౌరవంగా హైచుషంగా బతుకుతున్నవాడు. వాడికి "న్యూరిచ్" మీద గాని డబ్బున్న వాడి మీద గాని "ఏడుపు" ఏ కోశాన్నీ లేదు. దొరబాబు దగ్గర పెసరట్టుకి సిగరెట్టుకి కక్కుర్తి పడలేదు. పబ్బం గడుపుకునే వాడు ఎంత మాత్రమూ కాదు.

కథలో మోటారు బైకు, దాని హైస్పీడు దొరబాబు జీవితంతో అవినాభావ సంబంధం కలవి. అలాగ్గానే పణుకుల వాగు, దానిపై అతి ఎత్తున కట్టిన బ్రిడ్జీ, ప్రమాదకరమైన దాని ఎగుడూ దిగుడూ దొరబాబు జీవితంతో సంబంధం కలవి. పణుకులు = పాషాణాలు. పెద్ద పెద్ద బండరాళ్ళ మీంచి ప్రవహిస్తున్న వాగు పణుకుల వాగు.

హైస్పీడులో మోటారు బైకుపై వెళ్లడం ప్రమాదకరమనే విషయం వ్యక్తం చెయ్యడానికి ఈ కథ నేను రాసేనని సామాన్య పాఠకుడొకడు నాతో చెప్పేడు. ఆ పాఠకుణ్ణి నేను అభినందించగలను. ఎంచేతంటే హైస్పీడు ప్రమాదమన్న విషయం కథలో విదితమై ఉంది. దొరబాబు జీవితం మూడే మూడు విధాలుగా పరిసమాప్తమవుతుంది. అందులో, బహు జాగ్రత్తగా ఆలోచించే; మోటారు బైకు ఏక్సిడెంటును నేను కథకి అత్యవసరంగా తీసుకోవడం అయింది.

నా కథపై అందులో పాత్రలపై ఏ విధంగా అర్థం చేసుకుని ఏ విధంగా అభిప్రాయం వెళ్ళబుచ్చినా శ్రీ డా॥ వి.వి.బి. రామారావుగారి లేఖపై నాకే అభ్యంతరమూ ఉండేది కాదు. లేఖ

ప్రారంభం నుంచి చివరి దాకా వ్యక్తిగతంగా నాపై పదజాలం, భావాలు వ్యక్తం చేస్తూ, రెండవ పేరాలో అతి defamatory గా రాసి, ప్రచురించి దేశం మీద వదిలిపెట్టేరు. అది స్థానికంగా దేశవ్యాప్తంగా నాకు అభ్యంతరకరంగా ఉంది. కాబట్టి న్యాయవాదుల సలహా ప్రకారం తగిన చర్య తీసుకోబడుతుందని తెలియ చేస్తున్నాను.

-చాగంటి సోమయాజులు
విజయనగరం-2.

ఏ కథ మీదయినా సాహితీచర్చ ఆహ్వానించతగినదే-కానీ ఇది సాహితీచర్చ దశ దాటి వెళ్ళినట్టుగా వుంది గనుక ఈ చర్చ ఇంతటితో ఆపు చేస్తున్నాం.

-ఎడిటర్

నవంబరు జ్యోతి చదివాను. 'రాక్షసుడు' చాలా బాగుంది. కంప్యూటర్ టీజింగ్ బాగా నవ్వించాయి. నవ్వి నవ్వి కళ్ళ నీళ్ళు తిరిగాయి. కొత్త రచయితలకు అవకాశాలిస్తున్నారు. ఇప్పుడు కూడా కొత్తవారు రచనలు పంపవచ్చా?

పి సుమిత్ర, ఖమ్మం.

రచయితలు కొత్తవారయినా, పాతవారయినా- ఎప్పుడూ ఆహ్వానిస్తాము.

కమల్‌హాసన్ ముఖచిత్రం ఆకర్షణీయంగా ఉంది. యర్రంశెట్టి శాయి గారి సీరియల్ 'రైల్వే జంక్షన్' ప్రారంభం నుంచీమమ్మల్నెంతో ఆకట్టుకుంటున్నది.

S K. ఖలీల్, పద్మ. తెనాలి-2.

కమల్‌హాసన్ ముఖచిత్రంతో వెలువడిన జ్యోతి చాలా ఆకర్షణీయంగా ఉంది. యండమూరి రాక్షసుడు చాలా ఆసక్తికరంగా సాగుతున్నది. సురేంద్ర గారి కార్టూన్స్ మమ్మల్ని హాయిగా నవ్వించినాయ్. ఆత్మహత్య, బలిపశువు, తులసితీర్థం బాగున్నవి.

S.H.N. సాగర్, తెనాలి.

'కమల్‌హాసన్' ముఖచిత్రం కమనీయం! రాక్షసుడు సీరియల్ మంచి సస్పెన్స్‌తో రక్తికట్టింది. కంప్యూటర్ టీజింగ్ కితకితలు పెడుతోంది.

వేదుల భీమశంకర్, విశాఖపట్టణం-5.

డాక్టరుగా సూదితో నొప్పించకుండా కలంతో పాఠకుల హృదయాలను హాస్యంగా గుచ్చిన సురేంద్రకు ధన్యవాదాలు. వారు గీసిన అన్ని కార్టూన్లు వెరైటీగా ఉండి బాగా నవ్వించాయి.

U. విజయశేఖరరెడ్డి, హైద్రాబాద్-38

నవంబరు సంచిక హ్యూమరాలజీలో శాయిగారు తెలుగు వాచకాల లోపాల్ని చూపించారు. మరి ఇంతవరకూ ఆ పాఠాల్ని బోధిస్తున్న ఉపాధ్యాయులకీ విషయాలు ఎందుకు తట్టలేదో ఆశ్చర్యంగా ఉంది. దీనిని బట్టి మన ఉపాధ్యాయులలో తాము చేస్తున్న పనిపట్ల ఎంతటి నిర్లిప్తత ఉందో బోధపడుతున్నది.

కె. రామారావ్,
హైద్రాబాద్.

నవంబరు సంచికలో అన్నీ బాగున్నాయ్. ముఖ్యంగా ఎడిటోరియల్.

ఆర్. పురుషోత్తం, శోభారాణి.
మిర్యాలగూడ.

'రాక్షసుడు' సీరియల్ మమ్మల్ని ఉత్కంఠతో చదివిస్తున్నాడు.

వి. బాలమోహన్రావ్, తెనాలి-2

ఉత్తరాలు

ఈ నెల ముఖచిత్రం కమల్ హాసన్ చాలా బాగుంది. యండమూరి గారి రాక్షసుడు వెరీ వెరీ ఇంటరెస్టింగ్! ఇక యర్రంశెట్టి శాయి గారి హ్యూమరాలజీ ఎంతో బాగుంది.

డి. శ్వేత, రమ, ఖమ్మం-1

'తులసి తీర్థం' నవలానుబంధం చాలా తృప్తి నిచ్చింది.

చింతల రవీందర్, హైదరాబాద్.

నవంబరు జ్యోతిలో ఆత్మహత్య, బలిపశువు, రాణి కథలు చాలా బాగున్నాయ్. యండమూరి గారి రాక్షసుడు చదువుతున్నంత సేపూ సినిమా చూస్తున్నట్లుగా ఉంది. జోక్స్ చాలా బావుంటున్నాయ్.

గుండారపు అప్పారావ్, పిఠాపురం.

నవంబరు సంచికలో హ్యూమరాలజీ అమోఘంగా ఉంది. రాక్షసుడు, రైల్వే జంక్షన్ సీరియల్స్‌లో ఒకటి ఆంధ్ర ప్రదేశ్ రాజకీయాలు, మరోటి 88 అక్టోబర్‌లోని తుఫానుని గుర్తు తెస్తున్నయ్. నవలల ప్రచురణలో కొంత శ్రద్ధ వహిస్తే బావుంటుందేమో.

I. B. వెంకట్రావ్, కాకినాడ.

నవంబరు సంచికలోని హ్యూమరాలజీ మా ఇంటిల్లిపాదినీ ఆకర్షించినది. ఈ నాటి తెలుగు వాచకాల్ని ఉదాహరణలతో విమర్శించిన యర్రంశెట్టి శాయిగారు సునిశితంగా విమర్శించారు. రాక్షసుడు సీరియల్ లో రాజకీయ నాయకుల కుట్రలను చాలాబాగా రచించారు.

ఎ. విజయభాస్కర రెడ్డి, రాజలక్ష్మి, తెనాలి-2

నవంబరు సంచికలో హ్యూమరాలజీ చాలా ఎడ్యుకేటివ్ గా ఉంది. మన తెలుగు పాఠ్య పుస్తకాలను నిపుణులు వ్రాయడం లేదని స్పష్టంగా తెలుస్తోంది. లేపోతే గురజాడ, శ్రీశ్రీ లాంటి వారిని కాదని ఇంకేవరిగురించో పిల్లలను చదివించడ మేమిటి?

ఆదేకాక అసలు 10వ క్లాసు ఇంగ్లీష్ టెక్ట్స్ పేరే తప్పు! Experience of an anthology of prose and poetry అని పుస్తకం పేరు వుంది. Anthology అంటేనే డిక్షనరీ ప్రకారం collection of poems and writings మళ్ళీ prose and poetry అని ఎందుకో!

అలాగే ఆంధ్రప్రదేశ్‌లో పద్మశ్రీ పుటపర్తి నారాయణా చార్యులు (కడప వాసి)వుండగా పద్మశ్రీ లేని డా॥ దాశరధి గారిని ఏవిధంగా ఆంధ్రప్రదేశ్ ఆస్థాన విదాంసులుగా చేశారో అర్థంకావటంలేదు. బహుశా నారాయణా చార్యులు సినిమా కవిత్వం రాయక పోవడమే కారణం కావచ్చు. నారాయణాచార్యులు, అల్లసాని పెద్దన వంశానికిచెందిన ఏకసంథాగ్రాహి, అష్టావధానంలో నిపుణులు అనిప్రభుత్వంలో ఎవరికీ తెలిసినట్లు లేదు.

మల్లవరపు భాస్కర్ రావ్, హైదరాబాద్.

అంత నిర్భయంగా' రిస్క్ తీసుకుని హ్యూమరాలజీ రాస్తున్న శాయిగారికి నా నమస్సులు. ఏదైనామానసికంగాఅశాంతి కలిగినప్పుడు హ్యూమరాలజీ Best Medicine

'తొలిమాట'లో హైదరాబాద్‌ని కేంద్ర

పాలిత ప్రాంతంగా చేయాలని వ్రాశారు. Hats off to you. అప్పుడే తెలుగు వాడు ధైర్యంగా హైద్రబాద్' రోడ్లమీద తిరగ గలడు. ఇంతటి చక్కటి సూచన పత్రికారంగంలో ఎవరూ చేయడానికి ధైర్యం చెయ్యలేదు.

కె. బి. క్రిష్ణ, హిల్ కాలనీ
508202

మీ 'తొలిమాట' నూటికి నూరు పాళ్ళు కరెక్ట్! సురేంద్రగారి కార్టూన్లయితే కడుపుబ్బనవ్వించాయ్. 103వ పేజీ కార్టూన్ మరీను! ఇక రాక్షసుడి సంగతంటారా? నిజం రాక్షసుడి లాగానే స్మార్త్‌గా మాబుర్రల్ని తింటున్నాడు. కీపిటప్ వీరేంద్రనాథ్!

శింగరాజుమాధవ రావ్, కనిగిరి.

మా మాట

ప్రముఖ తెలుగు రచయిత శ్రీ కాళీపట్నం [illegible] గారి షష్టిపూర్తి ఉత్సవం నవంబరు తొమ్మిదిన జరుగుతుంది. వారికి మా హృదయపూర్వక అభినందనలు. ఈ సందర్భంగా [illegible] కాళీపట్నం రామారావ్ మేష్టారిపై ప్రముఖ [illegible] —వి.వి.ఎస్. మూర్తిగారి రచన [illegible] కృతజ్ఞతలు.

హాస్యప్రియ నిర్వహించిన కార్టూన్ పోటీ ఫలితాలు ఈ సంచికలో మీరు చూడవచ్చు. ఈ పోటీకి న్యాయనిర్ణేతలుగా సుప్రసిద్ధ చిత్రకారుడు, పాత్రికేయులు శ్రీ రాంభట్ల కృష్ణమూర్తిగారు వ్యవహరించారు.

వారికీ, ఈ పోటీలో పాల్గొన్న కార్టూనిస్టులకూ మా కృతజ్ఞతలు. విజేతలకు మా అభినందనలు.

క్యాప్షన్‌లెస్ కార్టూన్లపై శ్రీ రాంభట్ల కృష్ణమూర్తిగారి వ్యాఖ్యానం లోపలి పేజీల్లో ప్రచురించాం.

ఎడిటర్



అభినందన సంస్థ ఆధ్వర్యంలో యద్దనపూడి సులోచనారాణి గారికి మాదిరెడ్డి సులోచన బంగారు పతకాన్ని బహూకరించిన సందర్భంలో అభినందన పత్రాన్ని బహూకరిస్తున్న వాసిరెడ్డి సీతాదేవి, వంశీరామరాజు, భవానీశరత్.



లక్ష్మి పబ్లిసిటీస్ వారి ఆధ్వర్యములో జరిగిన
"మంగమ్మగారి మనవడు" విజయోత్సవ అభినందనసభలో
కోడి రామకృష్ణ, రావికొండలరావు, భానుమతి, గోపాలరెడ్డి తదితరులు.


VESTS
BRIEFS
CASUALS
KIDSWEAR
new you PANTIES
ఆకారం, సౌఖ్యం, ఆకర్షణలలో పేరొందినవి...
టాన్టెక్స్®







కేప్షన్ లెస్ కార్టూన్లు

—రాంభట్ల






ఈ మాట వినగానే 'నాన్సెన్స్' అని ఛీదరించుకుంటారు కొందరు యువ కార్టూనిస్టులు. అలాంటి వారి దృష్టిలో పాఠకులూ భక్తులూ అందరూ ప్రతాపరుద్రీయంలోని పేరయ్య మహారాజులాంటి వారు, తాము వేసిన కార్టూన్లకు ఫ్రేములోనే "స్వారస్యం తాళ్ళ"లా రాతలు రాస్తారు. ఆ తర్వాత వ్యక్తుల నోటి బుడగల్లోంచి "కర్పూర శలాక" లాంటి జోక్సు రచిస్తారు. పత్రికలు తిరగేసిన పేరయ్య మహారాజులు ఆ "సారాసెంబుతాడు" లాగితే ఆహా ఓహో అని మెచ్చుకోలుతో తలూపుతారని వారి నమ్మకం. కర్పూర శలాక లాంటి జోక్సు చూసి "ఆనంద భాష్పాలు" కురిపిస్తారని వారి విశ్వాసం.



"పేరయ్య రాజౌతే పేరెల్లి రాణౌతే, తనకూ మామా వాళ్ళే దండమెడతారంట!" అని ఆ మహారాజు ఆ రోజుల్లో పాడుకున్నాడు. పత్రికలు చదివే పేరయ్యలు రాజులైతే పేరెల్లి లాంటి వారు రాణులైతే తమకు మహా మహా పత్రికల వాళ్ళు దండాలు పెడతారని నేటికీ కొందరి కార్టూనిస్టుల భావన అయివుంటుంది. ఆ భావన మీద నల్లతెర దించారు జ్యోతి పత్రిక సంపాదకులు. వారు దండాల మాట అటుంచి దండం చేత పట్టుకుని వెంటపడినట్లు కనిపిస్తూంది. దీన్తో పుంజాలు తెంపుకొని పరుగు లంకించుకొనే కార్టూనిస్టు డింభకుల్ని చూస్తే జాలిపుడుతుంది. దండధరులైన పత్రిక వారిని చూస్తే గౌరవం కలుగుతుంది. ఏం చేస్తాం "లోకో భిన్న రుచి" అన్నారు పెద్దలు ఈ విషయంలో జ్యోతి పత్రికాధిపతుల అభిరుచీ ఈ రచయిత రుచీ ఒకటే అయింది. అది కేవలం యాదృచ్ఛికం మాత్రమే అని మనవి చేసుకుంటున్నాను. కార్టూన మీద ఈ రచయితకున్న అభిప్రాయం ఇంకా కొంత మంది వృద్ధ కార్టూనిస్టులకు తెలుసు.








కార్టూను అన్న మాట ఇటీవల పుట్టింది. కాని దాని రూపం చిత్ర శిల్ప కళలతోపాటే అవతరించింది. నవ రసాలు కళలన్నింటిలోనూ కనిపిస్తాయని మన పెద్దలంటారు. హాస్యం ముఖ్య రసాల్లో ఒకటి. హాస్యాన్నీ దాని తోబుట్టువులైన వ్యంగ్యం, సెటైరు వగైరాలన్నీ వెల్లడించే వాటిని ఆధునిక భాషలో కార్టూన్లు అని పిలవటంలో తప్పు









లేదు. మన భారతీయ శిల్పులు కొన్ని వందల యేళ్ళ కిందట చెక్కిన గొప్ప కార్టూను శిల్పం అజంతా గుహల్లో చెక్కుచెదరకుండా నేటికీ నిలిచి వుంది. దానికి పైనా కిందా నోటి బుడగల్లోనూ ఎక్కడా కేప్షన్లు లేవు ఏ భాష లోనూ లేవు. కొసకు శిల్పి సంతకం కూడా లేదు. ఆ శిల్పం వైనం కొంచెం వివరిస్తాను. చిత్తగించండి-

ప్రథమ గుహా ముఖద్వారం మీద ఈ శిల్పం ఉంది. అది "జంబాల" సంసారం. మన పురాణాల్లో వున్న కుబేరుడిని బౌద్ధులు జంబాలుడని పిలుస్తారు.

అతగాడికి సకలసంపదలూ వున్నాయి. పొట్టపగిలేలా తినగలడు తిని హరాయించుకోగలడు. ఆయనభార్య హారీతి. ఆమెకు గంపెడుసంతానం. అంటే జంబాలుడికి ఐశ్వర్యంతో పాటుఅన్ని శక్తులూ ఉన్నాయన్నమాట ఇక ఆ శిల్పంపైనా కిందా రెండు పానల్స్‌గా వుంది. పై పానల్‌లో పాడిపంటా పుష్కలత్వంతో జంబాలుడు సింహాసనం మీద కూర్చుంటాడు. ఆయన మహాకాయుడు. వినాయకునికన్నా మించిన లంబోదరుడు పక్కన ఆయన భార్య హారీతి. ఆమె ఒడిలో బిడ్డ, భుజాన బిడ్డలు, కడుపులో మరో బిడ్డ కదులాడుతున్నట్లు అనుమానం. కింది పానల్ పెరిగిన పిల్లలకు విద్యాభ్యాస దృశ్యం. పంతులు కెదురుగా వున్న చిన్నాడు బుద్ధిగా పలక మీద రాసుకుంటూ ఉంటాడు. వాడి వెనకనున్న పై వాడు పలక పట్టుకుని దిక్కులు చూస్తూంటాడు. ఆ తరవాత వాడు పలక పారేస్తాడు. క్రమంగా ఒక్కొక్కరే వెనక్కితిరిగి లేచి నిలబడే రకరకాల భంగిమల్లో వుంటారు.ఆఖర్న పెద్దాడు గాడిద మీద కూర్చుంటేవాడి తరవాతి వాళ్ళు తోక పట్టుకునీ, చెవులు పట్టుకునీ వేలాడుతూ వుంటారు. ఇదీ జంబాల సంతాన విద్యాభ్యాసం తీరు. ఇంతకీ పంతుల్ని వర్ణించనేలేదు కదూ. ఆయన చేతులో ఓ బెత్తం పట్టుకుని కుర్చీ మీద బిగుసుక్కూర్చుంటాడు. న్యాయానికి అలాంటి వాడు మెడిల్ కాలేజీలో మోడల్‌గా ఉండదగ్గవాడు. తోలు కప్పిన పుర్రె. పక్కటెముకలు స్పష్టంగా లెక్కపెట్టవచ్చు. పొట్ట వెనుపూసకు అంటుకుపోయి వుంటుంది. ఇక

మిగతా పక్కపేజీలో....



'జ్యోతి' కాప్షన్ లెస్ కార్టూన్ల పోటీ ఫలితాలు

ప్రథమ బహుమతి 250/- శ్రీ చంద్ర, హైదరాబాదు

ద్వితీయ బహుమతి 150/- శ్రీ జయదేవ్, మద్రాసు

తృతీయ బహుమతి 100/- శ్రీ సుభాని—కారంచేడు

కన్సొలేషన్ బహుమతులు రు. 50/- చొ॥న

పొందిన విజేతలు

1. శ్రీ జన్నా, రాయగడ.
2. శ్రీ శ్రీవల్లి, అమలాపురం.
3. శ్రీ సరసి, హైదరాబాద్.
4. శ్రీ నరేందర్, హైదరాబాద్.
5. శ్రీ ఎ. వి. ఎమ్, విజయవాడ.
6. శ్రీ చైతన్య హైదరాబాద్.
7. శ్రీ ఈశ్వర్, మచిలీపట్నం.
8. శ్రీ గోపాలకృష్ణ, పెనుగొండ.
9. శ్రీ దామోదర్, హైదరాబాద్.
10. శ్రీ ఎమ్. శ్రీధర్, గుంటూరు.

13 వపేజీ తరువాయి....




కూర్చున్న కుర్చీ. దానికో కాలు విరిగిపోయింది. ఆ విరిగిన కాలుని అదే కాలుకి తాళ్ళతో కట్టి బిగించారు అందువల్ల ఆ కాలు పొట్టి అయిపోయింది. దాని కింద ఒక రాయి ఎత్తు పెట్టి కుర్చీ కాళ్ళను లెవెల్ చేసుకున్నాడు. కదుత్తే చాలు అటో ఇటో పడ్డం ఖాయం. దాన్తో కపాల మోక్షం నిశ్చయం. అందుకనే పాపం బిగుసుకుపోయి ఊపిరి ఉగ్గపట్టి కూచున్నాడు. చాలు ఈ వర్ణన. కార్టూన్ కిశోరాల్లారా దీనికి మీరేం కేప్షను పెడతారు. బుడగల్లో ఏం రామాయణం రచిస్తారు. కింద ఎంత చేట భారత వ్యాఖ్య చేస్తారు? ఇవి శేష ప్రశ్నలు.



*

కాప్షన్‌లెస్ కార్టూన్ల పోటీలో
మొదటి బహుమతి పొందిన కార్టూన్



వచ్చే సంచిక నుండీ సుప్రసిద్ధ సైటైరిస్ట్

"శ్రీ ఎమ్వీఎల్"


మీతో

"తాగుడు మాతలు"

ఆడబోతున్నారు సిద్ధంకండి!

మోసే మనిషి

వసుంధర



దేశంలో వివిధ రంగాల్లో అవినీతి నెలకొని ఉన్నది. వివిధప్రాంతాల అవినీతి ఏయే విధంగా జరుగుతున్నదీ గమనించి, సమస్యను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కార మార్గాలు సూచించ

దానికి ప్రభుత్వం ఒక సంస్థను నెలకొల్పి వివిధ రాష్ట్రాల్లో దానికి బ్రాంచి ఆఫీసు లేర్పాటు చేసింది. అలాంటి బ్రాంచి ఆఫీసు ఒకటి విజయవాడ పట్టణ పొలిమేరల్లోనూ వచ్చింది.

సంస్థ డైరెక్టరు సుందర్రావు. ఆయన కింద ఎనమండుగురు ఆఫీసర్లూ, పాతిక మంది గుమస్తాలూ, ముప్ఫయిమంది చప్రాసీలూ ఉన్నారు. ఆఫీసు నానుకునే ఉన్న కాలనీలో వారందరికీ క్వార్టర్సున్నాయి.

కాలనీ మధ్యలో ఉద్యోగులందరి వినోదంకోసం ఒక అందమైన పెద్ద పార్కు, పార్కు మధ్యలో చిన్నక్లబ్బు బిల్డింగు ఉన్నాయి కాలనీ వాస్తవ్యులు రోజూ సాయంత్రాలు కాసేపు క్లబ్బులోనో, పార్కులోనో కాలం గడుపుతూంటారు.

ఈ కాలనీ అంటే ఊళ్ళో చాలా మందికి భయం. ఎందుకంటే ఎక్కడైనా అవినీతి బాహాటంగానే జరిగిపోతున్నది. అదిచూసి బాధపడే వాళ్ళేకానీ ఫిర్యాదు చేసేవాళ్ళు లేకపోవడంవల్ల అవినీతిపరులకు ఇబ్బంది ఉండడంలేదు, కానీ ఈ కాలనీ సిబ్బంది అవినీతికి పరిష్కారం కనుగొనడానికి వెలసింది.

ఊళ్ళోనివారి భయాన్ని సుందర్రావు బాగా ఉపయోగించుకునేవాడు. అతడు రెండేసి నెలలకొకసారి తన కాలనీ క్లబ్బుచేత ఏదో ప్రదర్శన ఇప్పించి టిక్కెట్లను ఎక్కువ ధరపెట్టి ఊళ్ళో అమ్మించేవాడు. ఏడాదికొకసారి సావనీర్ వేయించి అడ్వర్టయిజ్మెంట్లు సంపాదించేవాడు. ఈవిధంగా ఆ కాలనీ క్లబ్బుకి బోలెడు ఆదాయం వచ్చిన ఆదాయంలో సగానికి సగం ఖర్చులపేరిట పోయేది. ఆ ఖర్చుల్లో సుందర్రావుకూ-క్లబ్బు సెక్రటరీకీ చెరిసగం వాటా ఉన్నదని కొందరనుకునేవారు. అనుకునే వారేకానీ, అనే వారు లేకపోవడంవల్ల ఏటా కాలనీక్లబ్బు సెక్రటరీ పదవికి చాలా పెద్దపోటీ ఉంటుంది. అయితే ఎన్నికలు లేకుండా ఏకగ్రీవంగా నాయకుడి నెన్నుకోవడమే ప్రజాస్వామ్య విధానంగా భావించే దేశం మనది. అందువల్ల సుందర్రావు క్లబ్ సెక్రటరీని తానే ఎన్నుకునేవాడు. పోటీఅతడిని మెప్పించడంలోనే ఉండేది. సుందర్రావు కూడా కేవలం ఎన్నికలముందు ఎవరు తనను ఎక్కువతృప్తిపరిచారు అన్న పాయింటు మీదకాక ఎన్నికల తర్వాత ఎవరు తనని ఎక్కువగా తృప్తిపరచగలరు అన్న పాయింట్ ఆలోచించి సెక్రటరీని ఎన్నుకునేవాడు, ఆ విధంగా ముఖ్యమయిన పోటీ ఎక్కువగా కృష్ణమూర్తి, వీర్రాజులమధ్య జరుగుతూండేది. వీళ్ళిద్దరిలో ఎవరికివ్వాలో తేల్చడం కష్టమయినపుడు మాత్రం ఎప్పుడయినా మూడోమనిషికి అవకాశం వస్తూండేది. సాధారణంగా మూడోమనిషిని అవసరపడి ఎన్నుకోవడమే తప్ప-పోటీలో మాత్రం వీరిద్దరే ఉండేవారు.

కానీ ఆ సంస్థ నెలకొన్న ఆరేళ్ళ అనంతరం తొలిసారిగా వారిద్దరి మధ్య మూడో మనిషి వచ్చాడు. అతడి పేరు వేణుగోపాలం.

వేణుగోపాలమంటే సుందర్రావుకి సదభిప్రాయంలేదు. కానీ ఎలాగో అలా

అతడు ఆ సంవత్సరం క్లబ్బు సెక్రటరీ కావాలనుకున్నాడు. ఎందుకంటే అతడి చెల్లెలిపెళ్ళి ఆ సంవత్సరమే చేయవలసి ఉన్నది.

వేణుగోపాలం రంగంలో దిగినందుకు సుందర్రావు విసుక్కుని "ఇది చాలా కష్టమయిన పని. ఇలాంటిది నీ వల్ల కాదు. వాళ్ళిద్దరూ సమర్థులు. అనవసరంగా పోటీలో దిగకు. నీ సి. ఆర్ పాడవుతుంది" అని హెచ్చరించాడు.

"మీ ఆశీర్వాదం లేనిదే నేను పోటీకి రాను. మీ ఆశీర్వాదంకోసం ఎదురు చూస్తాను" అన్నాడు వేణుగోపాలం. అతడు తిన్నగావెళ్ళి సుందర్రావు భార్యను ఆశ్రయించి క్లబ్ సెక్రటరీ అయితే తానేమి చేస్తాడో చెప్పి ఆమెలో ఆశలు రేపాడు. ఆ ఆశలే ఆమె వేణుగోపాలాన్ని ఆశీర్వదించమని భర్తకు సిఫారసు చేసింది. కానీ సుందర్రావామెతో "ఈ విషయంలో నువ్వుకలగజేసుకోకు. నీకేమీ తెలియదు" అని చెప్పేసాడు.

ఇలా వుండగా విజయవాడకు టీ వీ వచ్చింది. ఇదిఅవకాశంగాతీసుకునికృష్ణమూర్తి, వీర్రాజు కాలనీక్లబ్బుకికలర్ టీవీ కొంటామని వాగ్దానాలు చేశారు.

ఆ సమయంలో సుందర్రావు క్లబ్బు మీటింగు ఒకటి పెట్టి- మన క్లబ్బుకు కలర్ టీవీ అవసరం ఉన్నది. కానీ అది క్లబ్బు బిల్డింగ్‌లో ఉంచడానికి స్థలం చాలదు. చూడ్డానికి ఎంతో మంది జనం పట్టరు. అదీకాక బిల్డింగు చిన్నది. అందులోనే క్యారమ్సు, టెన్నిస్ సదుపాయాలున్నాయి. కాబట్టి ఈ సమస్యకు చక్కని పరిష్కార మార్గం సూచించిన వారిని మనం సెక్రటరీగా ఎన్నుకుందాం" అన్నాడు.

కృష్ణమూర్తి వెంటనే లేచి నిలబడి "ప్రస్తుతం సెక్రటరీగా నేను ఎన్నో సాధించాను. వచ్చే సంవత్సరానికి నన్నే ఎన్నుకుంటే మన కలర్ టీ.వీ కోసం ప్రత్యేకంగా ఓ షెడ్డు వేయిస్తాను" అన్నాడు.

"షెడ్డువేయిస్తే పార్కు అందం చెడిపోతుంది" అన్నాడు సుందర్రావు.


వీర్రాజు వెంటనే "టీ వీని క్లబ్బు కిటికీలో ఉంచే ఏర్పాటు చేయిస్తాను. క్లబ్బు బిల్డింగ్ బయట కుర్చీలు వేసుకుని టీవీ చూడొచ్చు" అన్నాడు.

"టీవీ నసలు క్లబ్బు బిల్డింగ్‌లో ఉంచడమెందుకు? హాయిగా ఆరుబయట ఎత్తయిన ప్రదేశంలో ఏర్పాటు చేయవచ్చుగదా" అన్నాడు సుందర్రావు.

"ఆరుబయట టీవీ ఉంటే దొంగతనం జరిగే ప్రమాదం ఉన్నది" అన్నాడు వీర్రాజు.

"మన కాలనీలో దొంగతనమా? ఎవరికైనా ఎన్ని గుండెలుండాలి!" అన్నాడు సుందర్రావు సవాలుచేస్తున్నట్లు.

ఇదివిని అందరూ ఏమనాలో తోచక ముఖముఖాలు చూసుకున్నారు. ఇటీవల కాలనీలో దొంగతనాలు బాగా ఎక్కువయ్యాయి. దొడ్లో ఆరవేసిన బట్టలు, గుమ్మం ముందు పెట్టుకున్న సైకిళ్ళు, ఇంట్లోంచి ట్రాన్సిస్టర్లు ఇలాచాలా మందికి చాలాపోయాయి. ఈ విధమైన దొంగతనాలు కాలనీలో రెండేళ్ళ నుంచే ప్రారంభమయ్యాయి. సరిగ్గా రెండేళ్ళ క్రితమే కాలనీకి ఓ సెక్యూరిటీ ఆఫీసర్



కాప్షన్ లెస్ కార్టూన్ల పోటీలో రెండవ బహుమతి పొందిన కార్టూన్

వచ్చాడు.

దొంగ మనలోనే ఉన్నాడని చాలా మంది అన్నారు. సెక్యూరిటీ ఆఫీసరు మీద చాలామందికి అనుమానాలున్నాయి. సెక్యూరిటీ పేరు చెప్పి అటు ఆఫీసులోనూ, ఇటు క్వార్టర్సులోనూ చాలా వరకూ ఆనుపానులు తెలుసుకున్న అతడి కింద ముగ్గురు చిన్న ఉద్యోగులున్నారు. వాళ్ళే ఈ పనులన్నీ చేయిస్తున్నారని చాలామంది అనుమానించారు. కొందరీ అనుమానాలను సుందర్రావుదాకా చేరవేశారు.

సుందర్రావు మండిపడి "దొంగ మనలోనే ఉంటే ఇంటిదొంగను ఈశ్వరుడు కూడా పట్టలేడు. సెక్యూరిటీ ఆఫీసరేం చేస్తాడు? ఇలాంటి మాటలు నాకు చెప్పొద్దు. చేతనైతే మీలో మీరు వంతులుగా కాపలాకాసి దొంగనుపట్టండి మనలో మనవాళ్ళు చేసినప్పుడు దాన్ని దొంగతనం అనకూడదు. దాని గురించి ప్రచారం చేయకూడదు. మనది అవినీతిని అరికట్టడానికి వెలసిన సంస్థ. మనలోనే దొంగలున్నారని ప్రచారమయిందంటే బయటవాళ్ళకు మనమీద గౌరవం తగ్గిపోయి, మనమంటే భయంపోయి మన క్లబ్బుకింకెవ్వరూ చందాలివ్వరు" అన్నాడు.

"కానీ దొంగతనాలు ఆపడానికి సెక్యూరిటీ ఆఫీసరేం చేయలేదా? అతడిక్కడ ఎందుకున్నట్లు?" అన్నాడో ధైర్యవంతుడు సుందర్రావుతో.

"అతడిక్కడ ఇంటింటికీ కాపలా కాయలేడు. ఎవరివస్తువును వాళ్ళు జాగ్రత్తగా చూసుకోవాలి. డబ్బులసంచిని రోడ్డుపక్కన దాచుకుని మర్నాడు వెళ్ళి తెచ్చుకునేందుకిది అశోకుడి కాలంకాదు. నా మటుకు నేను ఎంతో జాగ్రత్తయిన వాడిని. నా ఇంట్లో ఇంతవరకూ ఒక్క దొంగతనం కూడా జరగందే!" అన్నాడు సుందర్రావు.

"నువ్వు డైరెక్టరువి కదా" అని అనుకున్నారేకానీ ముఖంమీద ఆమాట

అనే ధైర్యం మామూలు విధంగానే ఎవ్వరికీ లేకపోయింది.

"పార్కులో ఒక ఎత్తయిన వేదిక నిర్మించి, దానిమీద టీ వీ ఉంచి ప్రతి రోజూ కార్యక్రమాలు అయిపోగానే షట్టర్స్ వేసేసి ఓ బలమయిన తాళం వేద్దాం. టి వి సున్నితమయిన వస్తువు. దాని తాళం బద్దలకొట్టాలంటే టీ వీ పాడవుతుంది. అందుకని తాళం వేసిన జోలికి ఎవరూ వెళ్ళరు. ఇప్పుడు మార్కెట్లోకి కొత్తగా వస్తున్న శతతాళ్ తాళం మన సమస్యలన్నింటికీ పరిష్కారమార్గం" అన్నాడు సుందర్రావు.

ఆరు బయట టీవీన్ని పెట్టి షట్టర్స్‌కి తాళం వేయాలన్న ఆలోచన అందరికీ హాస్యాస్పదంగా అనిపించింది. ఇద్దరు ముగ్గురులేచి సుందర్రావు సరదాకి అలా గనుంటాడని వ్యాఖ్యానించబోయి అతని చేత తిట్లు తిన్నారు.

"ఇలాగైతే కొన్న టీవీ పోవడం తథ్యం. అంతకంటే కొనకపోవడమే మంచిది." అని అందరూ మనసులో అనుకున్నారు. దీనికి పరిష్కారమేమిటా అని కృష్ణమూర్తి, వీర్రాజులు ఆలోచనల్లో పడ్డారు.

వేణుగోపాలంమాత్రం సుందర్రావుకి తెలియకుండా అతడి భార్యను కలుసుకుని "అమ్మా! ఇప్పుడు మీరు సాయపడితే కృష్ణమూర్తి, వీర్రాజులనుకాదని నేను క్లబ్బు సెక్రటరీని కాగలను. ఎటొచ్చీ మీరు నాకు కాస్త అయ్యగారి అంతర్యం చెప్పాలి" అంటూ ఆరోజు జరిగినదంతా చెప్పాడామెకు.


సుందర్రావు భార్య నవ్వి "అయ్యగారికి కలర్ టీవీ కావాలి. మన సెక్యూరిటీ ఆఫీసర్ చాలా గట్టివాడు. పోయిన టీవీని దుకాణంలో ఇచ్చి మరో కొత్త టీవిని ఇంటికి తేగలడు" అన్నది.

ఆమె అంత బాహాటంగా అసలు విషయం చెప్పినందుకు వేణుగోపాలం ఆశ్చర్యపడలేదు. బాహాటంగా నేరాలుచేసే వారే అధికారంలో కొనసాగగలరు. నాయకులుగా చెలామణీకాగలరు. సెక్యూరిటీ ఆఫీసర్‌కూ, సుందర్రావుకు లాలూచీ ఉన్నదని అందరూ ఊహించగలరు. ఎందుకంటే సుందర్రావు దొంగతనం గురించిన ఫిర్యాదులు విన్నప్పుడు అసలు దొంగతనం గురించి ఏమీ ఆశ్చర్యపడకుండా ఫిర్యాదుచేసినవారిమీద మండిపడి సెక్యూరిటీ ఆఫీసర్‌ను సమర్థించాడు.

"టీవీ పోవడం అయ్యగారికి ఇష్టమని నాకూ తెలుసునమ్మా కానీ దానికి తాళంకూడా ఎందుకు? అది విని అంతా నవ్వుతున్నారు" అన్నాడు వేణుగోపాలం.

"నవ్వితే ఏం చెయ్యగలం? మాకు టీవీతెచ్చే సెక్యూరిటీ ఆఫీసరుకామాత్రం సాయం చేయకపోతే ఎలా? ఆ తాళం ఖరీదు మూడు వందలకు తక్కువ ఉండదు. అలాంటి దొకటి తనకు కావాలని సెక్యూరిటీ ఆఫీసరు మనసుపడుతున్నాట్ట" అన్నది సుందర్రావు భార్య.

అసలు విషయం వేణుగోపాలానికర్థమైపోయింది. అతడు సుందర్రావును కలుసుకుని "అయ్యా! ఈ సంవత్సరం మీకు వీలైనంత త్వరలో ఒక కలర్ టీ.వీ. కొని రహస్యంగా బహూకరించా



కాప్షన్ లెస్ కార్టూన్ల పోటీలో **మూడవ** బహుమతి పొందిన కార్టూన్

లన్న కోరిక నాకున్నది. క్లబ్బు సెక్రటరీని కావాలన్న నా కోరిక తీరక ఏ పనిమీదా మనసు లగ్నం చేయలేక పోతున్నాను" అన్నాడు.

సుందర్రావు అతడివంక ప్రసన్నంగానే చూసి "ఒకసారి సెక్యూరిటీ ఆఫీసర్ని కూడా ఈ విషయం కలుసుకుని మాట్లాడు. ఆరుబయట టీ.వీ. పోతుందంటే తనకు అవమానమని అతడంటున్నాడు" అన్నాడు.

"నేను అతడికొక శతతాళిను బహుమతిగా ఇచ్చాను. అది తీసుకుని అతడు-బయట టీ.వీ. ఉంచితే నా బాధ్యత పెరుగుతుంది. విషయం డైరెక్టరుగారికి చెప్పు-అన్నాడు"

సుందర్రావు సంతృప్తిగా తలాడించి "సరే నువ్వు వెళ్ళు!" అన్నాడు తర్వాత ఆ రోజే ఆఫీసులో క్లబ్బుసమావేశం ఏర్పాటుచేసి "ప్రజాభిప్రాయానికి నేనెప్పుడూ విలువనిస్తాను.మీ అందరిలో అధిక సంఖ్యాకులు కోరినవిధంగా టి.వి ఏర్పాట్లు చేస్తానని నాకు చెప్పిన వేణుగోపాలం ఈ సంవత్సరం క్లబ్బుకి సెక్రటరీగా ఉంటాడు" అని చెప్పాడు.

ఇది విని అందరూ సంతోషించడమేకాక చప్పట్లు కూడా కొట్టారు.

క్లబ్బు సెక్రటరీ అయినాక వేణుగోపాలం కాలనీ సంక్షేమ సంస్థ అన్న మరో సంస్థను నెలకొల్పి కాలనీలో దొంగతనాలను ఆపడానికి జయప్రదంగా కొన్ని చర్యలు తీసుకోగలిగాడు. కాలనీలో దొంగతనాలు ఆగిపోవడం అతడికి మంచి పేరు తెచ్చింది.

"దొంగతనాలాపాలంటే దొంగక్కావలసిందేమిటో తెలుసుకుని ముందుగానే అతడి అవసరం తీర్చాలి" అన్న ఓ కొత్త నీతి సూత్రం తెలుసుకున్న వేణుగోపాలం ఆ అవినీతి నిరోధక సంస్థ కాలనీ క్లబ్బుకు సెక్రటరీ పోటీల్లోకి మూడో మనిషే కాదు-రెండో మనిషిని కూడా మరెన్నడూ రానీలేదని వేరే చెప్పనవసరం లేదు. ■

"అయ్యబాబోయ్ ఇదేమిటి"

అతడు నెమ్మదిగా కళ్ళువిప్పాడు. సూర్యకిరణాలు సూదుల్లా చురుక్కున పొడవటంతో వెంటనే కళ్ళు మూసుకున్నాడు. తరువాత అతికష్టం మీద మళ్ళీ తెరిచాడు.

తన మీదకి వంగిచూస్తున్న ఆకారం కనిపించింది. ఆ ఆకారం చిత్రంగా వుంది.

మీసాలూ, గెడ్డమూ నున్నగా గొరిగినట్టున్నాయి. కానీ జాకెట్టు, చీరె కట్టుకున్నాడు. పొడవాటి జుట్టును ముడి వేసుకున్నాడు. పాన్ వెయ్యటంవల్ల నోరంతా ఎర్రగా పండివుంది. కళ్ళకి కాటుక పెట్టాడు. షాపుల ముందు డాన్సుచేస్తూ

యండమూరి వీరేంద్రనాథ్

రాక్షసుడు

అడుక్కునే వాళ్ళల్లా వున్నాడు.

'అయ్యబాబోయ్, ఇదేమిటి' అని మళ్ళీ అన్నాడు చెయ్యిఅందిస్తూ. ఆ చెయ్యి పట్టుకుని లేవబోయాడు అతడు. అప్పటివరకూ చచ్చుపడినట్టున్న చెయ్యీ కాలూ భగ్గున మండాయి. వడ్డుకువచ్చి పడి చాలా సేపవటంవల్ల, తడిఆరి, గాయాలచుట్టూ ఉప్పు తెల్లగా మెరుస్తూంది రక్తం గడ్డకట్టి భయంకరంగా కనపడుతూంది.

కోల్పోయిన సత్తువనంతా తెచ్చుకుని, అందించిన చేయిసాయంతో అతడు వడ్డుమీద చెట్టునీడ వరకూ రాగలిగాడు. అక్కడకొచ్చేసరికి మరి కదలలేక పోయాడు. చెట్టు మొదట్లో కూలబడిపోతూ "ఇక్కడెవరూ డాక్టర్లులేరా, దగ్గర్లో" అన్నాడు. అతడి కంఠం అతడికే ఎక్కడో నూతిలోంచి వచ్చినట్టూ వినపడింది.

"ఇక్కడా. ఇంకానయం. డాక్టరు కాదుకదా. కాంపౌండరు కూడా లేరు.

జరిగిన కథ :

ఆంధ్ర దేశాన్ని, శాస్త్రకాస్త భారతదేశ రాజకీయాల్ని కంట్రోలు చేస్తున్న వారు ముగ్గురు— కృష్ణమూర్తి (జి.కె.), లోహియా, వంకచెక్కా రామ్మూర్తి. ఒకరంటే ఒకరికి పడదు.

అతడు: అతడు కృష్ణమూర్తి కొడుకు.

ఆంధ్రప్రదేశ్‌లో నీటి కాలుష్య నివారణ నిమిత్తం డాక్టర్ ఫాస్టన్‌ని విదేశాల్నుంచి రప్పించాడు ముఖ్యమంత్రి! డాక్టర్ ఫాస్టన్ హత్య చేయబడ్డాడు.

హత్య చేసిన వంకచెక్కా రామ్మూర్తిని అరెస్టు చేయడానికి నిరాకరించిన రామ్మూర్తి కొడుకు ఇన్‌స్పెక్టర్ విజయ్‌ని అతడు సస్పెండ్ చేయించాడు.

ఇన్‌స్పెక్టర్ నిజాయితీని గుర్తించి తిరిగి ఉద్యోగంలో చేర్పించాడు.

దేశ రాజకీయాలు అనుకోని విధంగా మలుపులు తిరిగినయ్! రామ్మూర్తీ, లోహియా, కృష్ణమూర్తులు రాజకీయ పరిస్థితుల్ని తమ కనుకూలంగా మార్చుకోవటానికి విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. వంకచెక్కా రామ్మూర్తి స్మగుల్ చేస్తున్న కోట్ల విలువైన ముత్యాలను ధ్వంసంచేసి మరల్చుకోవటానికి పథకం రూపొందిస్తాడు అతడు......

కానీ జీ. కే. ల పథకాన్ని రామ్మూర్తికి తెలియజేసి అతడ్ని అంతం చెయ్యాలని ప్రయత్నిస్తాడు. రాబోట్ మరణిస్తాడు. అతడికి కూడా గాయాలై ఇన్‌స్పెక్టర్ విజయ్‌చే రక్షింపబడతాడు.

—ఇక చదవండి...

ఆఁ, కాంపౌండర్ అంటే గుర్తొచ్చింది, మంత్రసాని పంతులమ్మొంది. తీసుకొస్తానుండు"

"మంత్రసాని పంతులమ్మా ?"

"అదే...స్కూలుంది చూడు ! అందులో పాఠాలు చెపుతుంది"

"నువ్వు....నువ్వెవరు ?"

"నేనా...హిహ్హి...నేను కనపడటంలేదూ .... పోతే నా పేరంటావా....అమ్మ నాన్నలు పెట్టినపేరు రాముడు, పెద్దయ్యాక అందరూ జానకి అని పిలుస్తున్నారు జానకీ రాముడనుకో !

అరె...మంత్రసాని విషయం మర్చిపోయాను. వెళ్ళి తీసుకొస్తాను." అంటూ వడివడిగా వెళ్ళిపోయాడు.

అతడు కళ్ళు మూసుకున్నాడు. నదిమీదనుంచి చల్లటిగాలి వస్తోంది. అసలు తనెంత దూరం వచ్చాడో, ఇదేం వూరో, కనుక్కోవాలనిపించింది. అతడు తలతిప్పి చూడటానికి ప్రయత్నించాడు. భుజందగ్గిర నొప్పి పెట్టింది. ప్రయత్నం విరమించుకున్నాడు. నదివడ్డున చెట్లు ఏపుగా పెరిగి వున్నాయి, బహుశా వూరు చాలాదూరంగా వుండి వుండవచ్చు. అతడికి రాబోట్ గుర్తొచ్చాడు. మనసు కలతచెందింది. తామందరూ కలిసి ఒకటిగా చేసిన పనులు గుర్తొచ్చాయి.

తను ఇలా అర్థాంతరంగా మాయమవటం గురించి తమ వాళ్ళు ఏమను

కుంటారు ?, మరణించాననుకుంటారా ?

అసలు రామ్మూర్తికి తనప్లాను సంగతి ఎలా తెలిసింది ?

అతడి తలలో తిరిగి సన్నటి నొప్పి ప్రారంభమయింది. కళ్ళు మూతలు పడ్డాయి అలా మళ్ళీ ఎంతసేపున్నాడో తెలీదు.

వంటిమీద చల్లటి చెయ్యిపడి మెలకువ వచ్చింది. 'అమ్మో' అంటూంది ఓ కంఠం ! అది నాజుగ్గా, మృదువుగా వుంది. ఆ స్వరంలో భయం తొణికిసలాడుతూ వుంది. అంత రక్తాన్నీ, అన్ని గాయాల్నీ ఆ మంత్రసాన్ని ఎప్పుడూ చూడలేదా. ఆ భయం గమ్మత్తుగా అనిపించింది.

"మన దగ్గిర టి చర్ తప్ప ఏమీలేదే. ఏం చేద్దాం ?"

"అవును. ఏం చేద్దాం?

క్లాసులో మాస్టారు ఉన్నట్టుండి విరుచుకుపడిపోతే చుట్టూచేరి ఏం చెయ్యాలో తోచక మాట్లాడుకునే చిన్నపిల్లల్లా వున్నారు వాళ్ళు. తన శరీరంలో రెండు ఇనుప బుల్లెట్లు నిక్షిప్తమై వున్నాయని తెలిస్తే వీళ్ళభావాలు ఎలావుంటాయి ? అయినా ఈ అర్థనారీశ్వరుడు ఒకరిద్దరు మొగవాళ్ళని తీసుకురాకుండా, కాస్తరక్తాన్ని చూసి భయపడే ఈ మంత్రసానిని ఎందుకు తీసుకువచ్చాడు ? ఈ పల్లెలో కాన్పులకికూడా ఈవిడని ఎవరూ పిలవరనుకుంటా.

అతడు నెమ్మదిగా కళ్ళువిప్పాడు.

కళ్ళమీద నుంచి కనురెప్పలు నెమ్మదిగా పైకి వెళ్ళుతూవుంటే రంగస్థలం మీద తెరపైకి లేచినట్టూ ఆమె క్రమక్రమంగా కనపడసాగింది. పసుపుపాదాలు పొడవైన కాళ్ళు, వంపుతిరిగిన నడుము, తెల్లటిమెడ, ఇవికాదు అతడు చూస్తున్నది. ఆమె మొహాన్ని,

గుండ్రంగా వుంది అది ప్రతీఅణువులోనూ అమాయకత్వం తొణికిసలాడు తూంది, ఆమెకళ్ళు పాలపిట్టరెక్కమీదపడిన వర్షపుచుక్కలా స్వచ్ఛంగా వున్నాయి.


అదికూడా కాదు అతడికి ఆశ్చర్యం కలిగించింది. అంతచిన్న అమ్మాయి మంత్రసాని ఏమిటి ?

"ముందు రక్తాన్ని తుడవాలి" అంటూంది ఆ అమ్మాయి,

ఇక వీళ్ళతో లాభంలేదనుకున్నాడు. చాలా నాజుగ్గా సమస్యని చర్చిస్తున్నారు వీళ్ళు. ముందు శరీరంలోంచి బుల్లెట్స్ బయటికి తియ్యకపోతే కష్టం !

"మీ దగ్గిర ఫోర్ సెప్స్ వున్నయా ?"

శవంలా పడుకున్నవాడు అకస్మాత్తుగా అలా మాట్లాడేసరికి, మధ్యలో బాంబు పడ్డట్టు ఇద్దరూ చెరోవైపుకీ గెంతారు. ముందు అమ్మాయే సర్దుకుంది.



"ఫోర్ సెప్స్...అవి ఎందుకు వుంటాయి ? అని అడిగింది.

"నర్స్ దగ్గిర ఫోర్ సెప్స్ లేకపోవటేమిటి"

మొహంలో కొట్టొచ్చినట్టు ఆశ్చర్యం కనపడుతూ వుండగా, "నర్సా, నర్సేమిటి" అంది. అతడు జానకీరాముడువైపు చూసాడు. వాడు తడబడి "అదే...అదే...." అన్నాడు. ఆమెకేదో అర్థమైనట్టు నవ్వి "చిన్న చిన్న మందులూ మాకులూ ఇస్తూవుంటాను. అంతే తప్ప నాకేం అంతగా తెలీదు " అంది.

ఆతడా మాటలు వినడం లేదు. ఆమె నవ్వుని చూస్తున్నాడు. మనసు ఎంతో స్వచ్ఛమైతే తప్ప అంత నిష్కల్మషమైన నవ్వు రాదు.

ఆకస్మాత్తుగా అతడికి 'ఇదేమిటి' అనిపించింది. ఎక్కడ నుంచి ఎక్కడ కొచ్చాడు తన.... కోట్లతో చేసే వ్యాపారాలు- స్మగ్లింగ్- ఒకరి మీద మరొకరు పై ఎత్తులు.... చావులూ- చంపుకోవటాలూ... వీటి నుంచి దూరంగా- ఈ నది ఒడ్డున- ఈ చెట్ల క్రింద- ఓ అమ్మాయి, ఓ అర్థనారీశ్వరుడు- వీళ్ళ మధ్య ఇంత దగ్గరగా అసలింత 'శాంతి' తన జీవితంలో ఎప్పుడైనా అనుభవించాడా....

"అయినా ఫోర్ సెప్స్ ఎందుకు?" అన్న ఆ అమ్మాయి మాటలకి ఈ లోకం లోకి వచ్చి "బులెట్స్ బయటకి తీయాలి" అన్నాడు.

"బులెట్స్...?"

"అవును. భుజంలో ఒకటి- కాలిలో ఒకటి ఉన్నాయి."

"మై...." ఆ అమ్మాయి వూపిరి పీల్చటం కూడా మానేసి స్థాణువైంది "ఎ... ఎవరు నువ్వు... మీ.... మీరు" కళ్ళు పెద్దవి చేసి అడిగింది

"బందిపోటు విక్రమ్‌సింగ్ తెలుసా"

"ఉహూ"

"అతడి ప్రథమ అనుచరుణ్ని"

జానకీరాముడు అడుగు వెనక్కి వేసాడు. అప్రయత్నంగా.

చల్లగాలికి. తీసుకున్న విశ్రాంతికి, అతడికి కొద్దిగా సత్తువ చేకూరినట్టయింది. శరీరంలోంచి వాటిని బయటకు తీయనిదే నడవటం కష్టం అని గ్రహించాడు. వత్తిగిలి కూర్చుని "నీ దగ్గర అగ్గిపెట్టె ఉందా" అని అడిగాడు. జానకిరాముడు పెట్టె తీసి ఇచ్చాడు అతడు జేబులోంచి పెన్‌నైఫ్ తీసి, నాలుగైదు ఎండు పుల్లలు దగ్గర చేర్చి. వాటిని మంట పెట్టి కత్తిని వేడిచేసాడు. కత్తి బాగా వేడెక్కాక, కాలి దగ్గర పాంటు చింపి, గాయాన్ని తుడిచాడు.

అప్పటి వరకూ నిశ్శబ్దంగా చూస్తున్న ఆ అమ్మాయి ఈ లోకంలోకి వచ్చినట్టు చప్పున ముందుకు వంగి, "నేను చేస్తాను" అంది. అతడికి ఆశ్చర్యం కలిగింది. ఈ కత్తి కాల్చటాలూ, రఫ్‌నెస్సూ చూసి మరింత భయపడటం జరుగుతుంది అనుకున్నాడు. అతడి అంచనా తప్పయింది. ఆమె జానకిరాముడి వైపు తిరిగి "పాకలో బ్యాండేజ్, టించర్ వుంటాయి తీసుకురా" అంది "తొందరగా రా!" అతడు తలూపి వెళ్ళాడు.

"అసలే వుప్పు నీళ్ళు! తొందరగా సెప్టిక్ అవుతుంది" అంది.

అతడు మాట్లాడలేదు.

"బులెట్ చాలా లోతుగా దిగబడింది. తీసేసరికి రక్తం బాగా రావొచ్చు. బ్యాండేజి దగ్గరుంటే మంచిది" అందుకే అతడిని పంపించినట్టు అంది. గాయం దగ్గిర గడ్డకట్టిన రక్తాన్ని శుభ్రం చేస్తూ, "పోర్‌సెప్సూ, నైవ్సూ ఎందుకుంటాయి?

నీ ప్లాన్ + నా ఐడియా = చావుకి ప్రాణం

మా పిల్లలకి ఏమైనా దెబ్బలు తగిలితే అవసరానికి టించరు, బ్యాండేజి వున్నాయంతే" అంది తనలో తనేమాట్లాడుకుంటున్నట్టు.

"ఈ వూళ్లో ఆస్పత్రి లేదా?" అన్నాడు.

"ఆస్పత్రా. ఇంకా నయం. స్కూలే లేదు. ఓ పది మందిని చేర్చి చెట్టు క్రింద నేనే పాఠాలు చెప్తూ వుంటాను. అంతే చాలా చిన్న పల్లె ఇది" మళ్ళీ ఎండు కర్రలు దగ్గిర చేర్చి కత్తిని కాలుస్తూ అన్నది "చాలా బాధ కలిగిస్తుంది. ఓర్చుకోవాలి"


నాకు తెలుసు. అనుకున్నాడు.

"మామూలు పరిస్థితుల్లో అయితే ఇది చాలా అపాయకరం. కానీ ఇక్కడ పది కిలోమీటర్లవరకూ డాక్టరు అన వాడు లేడు. అతడు కూడా యంబీబియస్ కాదు, ఆర్ ఎమ్ పి"

"పర్లేదు. అతడొచ్చినా చేసే పని ఇదే" ఆమె చేసే పనిని చూడకుండా మొహం పక్కకి తిప్పుకుంటూ.

కత్తిని గాయం దగ్గిర చేరుస్తూ అంది "కళ్ళు మూసుకో"

మాట్లాడుతూ వుంటే బాధ తెలీదు. "నీ పేరు చెప్పలేదు" అని అడిగాడు మాటలు కొనసాగిస్తు



కార్టూన్ లెన్ కార్టూన్ల పోటీలో కన్సొలేషన్ బహుమతి పొందిన కార్టూన్

"సుమతి"

చప్పున అతడు కళ్ళు విప్పి చూసేడు. సుమతి. సరిగ్గా అతుక్కు పోయే పేరు.

గాయం దగ్గిర ఆమె వేళ్ళు పని చేస్తున్న తీరుని చూసి అతడు ఆశ్చర్య పోయాడు. కర్తవ్యం వచ్చేసరికి ఆమెలో బెరుకుగానీ జంకుగానీ లెవు. చకచకా చేసుకుపోతూంది.

"ఎంత మంది వుంటారు మీ స్కూల్లో?"

"స్కూలుకాదన్నాగా. నేనే ఓ పాతికా- ఇరవై మందికి ఓ చెట్టు క్రింద పాఠాలు చెపుతూ వుంటాను.

"మరి జీతం?"

"కొంత మంది డబ్బు ఇస్తారు. కొంత మంది పప్పు ధాన్యాలు...."

"సరిపోతుందా?"

"ఆ టొటాబొటీగా"

"ఏం చదువుకున్నావు సుమతీ నువ్వు?"

"యం బీ.బి.యస్ ఫైనలియర్ చదువుతూ మానేసాను"

ఎంతటి విషయాన్నైనా చాలా మామూలుగా, కోల్డ్ బ్లడెడ్‌గా తీసుకునే అతడు, ఆ మాటలకి విచలితుడయ్యాడు.

"ఎమ్... ఎమ్బి.బీ.యస్" అని తడబడ్డాడు.

"అవును. ఏం?"

"మరి ఇలా పల్లె కొచ్చి పాఠాలు చెప్పుకోవటం ఏమిటి?"

"అదంతా పెద్ద కథ"

"ఏమిటి?"

ఆమె కొంచెం సేపు పూరుకుని, అతడి గాయాన్ని మరింత పరిశీలనగా చూస్తూ చెప్పసాగింది:

"మా నాన్నగారు సీనియర్ అయ్యే యస్. ఆఫీసరు.... జలంధర్‌లో వుండే వాళ్ళం.... కొత్తగా వచ్చిన ఐ.ఏ.యస్. వాళ్ళకి అక్కడ ట్రెయినింగ్ ఇవ్వబడుతూ ఉంటుంది. తెలుసుగా"

అతడు తలూపాడు.

"అందులో ఒక ట్రెయినీ ఒక లేడీ ఆఫీసర్ మీద అత్యాచారం చెయ్య బోయాడు. అది చిలికి చిలికి గాలివాన అయింది. అతడిని సస్పెండ్ చేసి నాన్నని ఎంక్వయిరీ కమీషనర్‌గా వేసారు. దాదాపు మూడు నెలలు కేసుని కూలంకషంగా పరిశీలించి నాన్న అతడిని దోషిగా నిర్ణయించాడు. ఆ రోజు జరిగిన సంఘటన తాలూకు వివరాల్నీ, సాక్షుల్నీ, అతడి గత ప్రవర్తనని, మొత్తం అన్నీ తీసుకుని సంపూర్ణమైన రిపోర్టు తయారు చేసాడు. ఒక బాధ్యతాయుతమైన పదవికి, ట్రయినింగ్ సమయంలోనే ఇంత హీనంగా ప్రవర్తించిన వ్యక్తి పనికిరాడని ఆయన ఇచ్చిన రిపోర్టు ఆధారంగా ఆ ఆఫీసరు పెర్మినేట్ చెయ్యబడ్డాడు. దాంతో అతడు కోర్టుకి వెళ్ళాడు. అతడి దగ్గిర బంధువు కేంద్రంలో ఉన్నతోద్యోగి. అతడి వెనుక ఇంకా చాలా మంది పెద్ద వాళ్ళున్నారు. వాళ్ళ తరఫున ముందు నుంచీ వత్తిడులు వస్తూనే ఉన్నాయి. అయితే నాన్నగారు వినలేదు. కోర్టులో కేసు నాన్నగారి మీదికే తిరిగింది. ఆయన అడిగిన లంచం ఇవ్వని కారణంగా ఈ విధంగా రిపోర్టు వ్రాసారని అతడు వాదించాడు. చాలా విచిత్రంగా అతడు ఏ స్త్రీ మీద అత్యాచారం జరిపాడో, ఆ లేడీ ఆఫీసర్ కూడా అతడికి అనుకూలంగానే సాక్ష్యమిచ్చింది. (ఆ తరువాత ఆమె చండీగర్ అర్బన్ సొసైటీ చైర్మన్ అయింది) ఆ విధంగా కేసు అనుకోని మలుపు తిరిగింది. సింగిల్ మాన్ కమీషన్‌లో తన విచారణ సరిగా నిర్వర్తించనందుకూ, లంచం అడిగినందుకూ ఆయన సస్పెండ్ చేయబడ్డారు. ఆయనది చాలా సున్నితమైన మనస్తత్వం! ఇంత షాక్ భరించలేక పోయారు. ముఖ్యంగా కేసు తన మీదకు తిరగటాన్ని.... ఆ రోజే ఆయన ఆత్మహత్య చేసుకున్నారు...."

అతడు ఉలిక్కిపడ్డాడు. ఆమె నిర్లిప్తంగా చెప్పుకుపోతూంది. "....ఆయన తన జీవితంలో సంపాదించిందేమీ లేదు. చాలావరకూ దానధర్మాలకే ఖర్చుపెట్టాడు. అప్పుడు నేను యమ్.బి.బి.యస్ మూడో సంవత్సరం చదువుతున్నాను. ఎలాగో కష్టపడి రెండు సంవత్సరాలు కొనసాగించాను. తరువాత లాభం లేకపోయింది. అమ్మ కూడా పోయింది. ఈ పల్లెలో తెలిసినామె ఒకరున్నారు. వరుసకి మేనత్త అవుతుంది. ఆమెకి ఎవరూ లేరు. నాకూ ఎవరూ లేరు. ఇద్దరూ కలిసి ఉంటున్నాం" అంటూ అతడి భుజాన్ని ఎత్తిపట్టుకుంది. కత్తి దగ్గిరకి చేరుస్తూ "ఎప్పుడో చదివిన

పై ఎత్తు ఎప్పుడూ రెలెటివ్ టరమే!

చదువు. ప్రాక్టికల్స్ పూర్తిగా మర్చిపోయాను. ఏమైనా బాధపెడితే ఓర్చుకో-ఏం" అంటూ అతడి మొహంలోకి చూసి, ఫక్కున నవ్వుతూ, "అరే- అదేమిటి- ఇంకా కత్తి ఆన్చుకుందానే నీ కళ్ళలో ఝళ్కు? ఇప్పుడే ఇంత భయమైతే ఎలా బాబూ" అంది.

అతడు మాట్లాడలేదు. ఆమె వైపే చూస్తున్నాడు.

భయమా?... ఈ శరీరం నిండా బుల్లెట్లు తూట్లు తూట్లుగా గుచ్చుకున్నా భయం వుండదు నాకు. రక్తం సెలయేళ్ళలా కారినా బాధ వుండదు నాకు. కానీ రెడ్ టేపిజంతో పుచ్చిపోయిన, బ్యూరోక్రసీతో కుళ్ళిపోయిన ఈ దేశాన్ని చూస్తుంటే రక్తం కన్నీరై ప్రవహిస్తుంది. లంచగొండితనం ఇటికలుగా, అధికారం సిమెంటుగా కట్టిన ఈ పదవి అనే భవంతిలో, రాజ్యాంగం గార్డుగా, న్యాయస్థానం బాడీగార్డుగా నిలబడిన ఈ దేశం అనే బ్రోతల్ హవుస్‌లో- స్వార్థం అనే పక్క మీద భారత మాత దారుణంగా రేప్ చేయబడుతూ వుంటే మాత్రం కన్నుల నీరు వెల్లువలవుతుంది.

దూరంగా అలికిడి అయింది.

జానకి బ్యాండేజి తెస్తున్నాడు. అది చూసి ఆమె బుల్లెట్‌ని బయటకి తీయటానికి ప్రయత్నం మొదలుపెట్టింది. అతడు పళ్ళ మధ్య బాధని నొక్కి పెట్టాడు. నరాలు నలిపేస్తున్న బాధలో కూడా అతడు మామూలుగా వుండటాన్ని గమనించి

ఆమె ఆశ్చర్యపోయింది.

"నిజంగా నువ్వు విక్రమ్‌సింగ్ అనుచరుడివేనా"

"అహఁ"

"ఇలా దొంగతనాలూ అవీ చేయటం తప్పు కాదూ"

"తప్పే"

"మరెందుకు చెయ్యడం"

"అయ్యేయస్. ఆఫీసర్లు తాగి అల్లరి చేయగా లేనిది మామూలు మనుష్యులు దొగతనాలు చేస్తే తప్పేముంది?"

ఆమె మాట్లాడ లేదు. కట్టు కట్టడంలో నిమగ్నమైంది. నిజం చెప్పుదామా అనుకున్నాడు. అప్పుడే వద్దనిపించింది. వాళ్ళిద్దర్నీ చూస్తుంటే అతడికి ముచ్చటగా అనిపించింది. అతడి అండర్ వరల్డ్ ప్రపంచంలో తుపాకులు, బుల్లెట్లు, మాఫియా, గంజాయి, ఎత్తులు పైఎత్తులు తప్ప ఇలాటి అభిమానాలు కానరావు. ముఖ్యంగా ఆమెని చూస్తుంటే సముద్రంలోకి కృంగిపోతున్న సూర్యుడు గుర్తొస్తున్నాడు.

ఆమె కాలి దగ్గిర గాయాన్ని పరీక్షిస్తూంది.

"నువ్వు ఎమ్.బి.బి.యస్. పూర్తి చేయక పోవటం వల్ల దేశం ఒక మంచి డాక్టర్ని- మంచి సర్జన్ని కోల్పోయింది" అన్నాడు. ఆమె సిగ్గుపడింది ఆ సిగ్గులో

లేసర్ కళ్లలో రాజకీయం!

అందం ముచ్చటగా ఇమిడి వుంది.

"కాలేజ్ లైఫ్, చదువు- అంతా మధ్యలో వదిలేసి రావటం నీకు అదోలా అనిపించటం లేదా?" సంభాషణ కొనసాగిస్తూ వుంటే, గాయం దగ్గిర కత్తి చేస్తున్న బాధ తెలియటం లేదు.

"మొదట్లో అనిపించేది. కానీ ఒకసారి ఈ పల్లె వాతావరణానికి అలవాటు పడిన తరువాత ఇదే చాలా బావున్నట్టు అనిపించింది. ముఖ్యంగా చిన్న పిల్లలు. వాళ్ళకి పాఠాలు చెప్పటం...."


"ఇలాగే ఉండిపోతావా"

"అహా"

"పెళ్ళి?"

ఆకుల మధ్య నుంచి పడుతున్న వెలుగులో ఆమె మొహం ఎర్రబడింది. జానకి నవ్వుతూ ఏదో అనబోయాడు. అంతలో ఆమె ఆ ప్రసక్తి మార్చటానికా అన్నట్టు రెండు బుల్లెట్స్‌నీ ఒక చోట పెడ్తూ "ఇవిగో రెండూ. జాగ్రత్తగా దాచుకో" అంది వెక్కిరిస్తున్నట్టు. "చిన్నప్పుడు కాలిలో ముల్లు గుచ్చుకుంటే తీసిన తరువాత ఇలాగే దాచుకునే వాళ్ళం"

"అవును ఇరవై గంటలపాటు శరీరపు భాగాల్లో భాగంగా కలిసివున్నాయి.



కాప్షన్ లెస్ కార్టూన్ల పోటీలో కన్సొలేషన్ బహుమతి పొందిన కార్టూన్

దాచుకోపోతే ఎలా? లేవటానికి ప్రయత్నిస్తూ అన్నాడు. జానకి ఒక వైపు సాయం పట్టాడు.

అతడు లేస్తుండే ఆమె దృష్టి అతడి చేతి మీద పడింది. అరచేతి క్రింద మోచేతి వరకూ నల్లగా కమిలిపోయి వుంది.

"ఏమిటది?" అని అడిగింది.

"ఇదా" అన్నాడు చేతి వంక చూసుకుంటూ. "...దీని వెనుక పెద్ద కథ ఉంది-"

"ఏమిటో"

చిన్నప్పుడు ఎప్పుడో పచ్చ బొట్టు పొడిపించుకోవడానికి వెళ్ళాను. ముందు ద్రవం వ్రాసాడు. ఏ పేరు చెక్కమంటావ్? అని అడిగాడు. సాధారణంగా ఏ పేర్లు చెక్కించుకుంటారని అడిగాను. 'నీ పేరు చెక్కించుకో' అన్నాడు. నాకు పేరు లేదన్నాను. విచిత్రంగా చూసాడు. ఎవరూ పెట్టలేదన్నాను. అయితే కొంత మంది తమకి చాలా దగ్గిర వాళ్ళ పేర్లు గానీ, ఆత్మీయుల పేర్లు గానీ చెక్కించుకుంటారని అన్నాడు. అలాటి వాళ్ళు కూడా ఎవరూ లేరన్నాను. అయితే నీ ఖర్మ అని వదిలేసేడు. ఆ ద్రవం తుడవను కూడా లేదు. ఆ మచ్చ అలాగే వుండిపోయింది."

"అయితే నీ తల్లెవరో కూడా నీకు తెలీవా!"

"తెలీదు"

"చిన్నప్పుడే దొంగల్లో చేరిపోయావా!"

"ఆహా"

ముగ్గురూ వూరి వైపు సాగిపోయారు.

(ఇంకావుంది)



కంప్యూటర్ టీజింగ్



కె. కారంచేటి, న్యూఢిల్లీ-5

ప్ర. అంతరిక్షానికి వెళ్ళబోయే మొదటి భారతీయ మహిళ ఎవరు?

జ. ఏ దేశానికి చెందిన అంతరిక్ష నౌకలోనో వ్రాయలేదు మీరు.



జి. ప్రకాశ్ రావ్, విజయవాడ-3

ప్ర. నేను వివాహితుడినని, నాకో బాబు అని తెలిసికూడా "మిమ్మల్ని ప్రేమించాను, మీరు కాదంటే నా చావుకి మీరే కారణమని ఉత్తరం రాసిపెట్టి ఆత్మహత్య చేసుకుంటానని" ఒక కన్నె పిల్ల నాకు ఉత్తరం రాస్తే—నా కర్తవ్యమేమిటి?

(ఐమీన్ ఆదర్శ పురుషుడిగా)

జ. మీరు వెంటనే ఆత్మహత్య చేసుకోవాలి.

(అయ్ మీన్ ఆదర్శ పురుషుడిగా)

K. R. కుమారి, పేరకలపాడు.

ప్ర. మనుష్యులు తినే ఆహారం కూడా మీరే తినేసి. శక్తిని గాత్రం మా కందించే రోజెప్పుడొస్తుందంటారు?

జ. మనుషులు చేసే మిగతావన్నీ కూడా అలా చేయగలిగిన రోజు.

ఎ. రాజేశ్వర్రావ్,

సికింద్రాబాద్

ప్ర. ఒక సంవత్సరంపాటు జ్యోతి మాసపత్రికను పొందవలెనంటే ఏమి చేయవలెను?

జ. కంప్యూటర్ ని బాగా ఆయిల్ చేయవలెను.




ప్ర. నాది ఎలాంటి స్వభావము?

జ. కార్డు ఖర్చుతో సంవత్సరం పాటు జ్యోతిని పొందాలనే స్వభావము

జి. కృష్ణమూర్తి, రామవరప్పాడు.

ప్ర. అంతరిక్షాన్ని దాటిపోయిన నేటి ధరలు కనీసం అంతరిక్షంలోనయినా స్థిరంగా నిలచేది ఎప్పుడు?

జ. అంతరిక్షం స్థిరంగా ఉన్నప్పుడు.



జీ. రాంబాబు, మెడికో,
గుంటూరు


ప్ర. నిన్ను తయారు చేసిన నన్ను "టీజ్" చేస్తాననడంలో నీ ఉద్దేశ్యం ?

జ. నన్ను తయారుచేసిన నిన్ను 'ప్లీజ్' చేయడమే నా ఉద్దేశం.

వి. కుశకుమార్, హైద్రాబాద్

ప్ర. "జ్యోతి" పాఠకుల చేతులలో అద్వితీయంగా వెలిగిపోతున్నందుకు కారణం ఎవరు ?

జ. జ్యోతే.





వడ్లమాని అన్నాజీరావ్,
గోదావరిఖని.

ప్ర. నాకాఅమ్మడంటే ఎంతో ప్రేమ ఆ అమ్మాయి ఈ మధ్య రాజకీయ ప్రవేశం చేసింది. మేమిద్దరం అగ్నిసాక్షిగా ఒకటయే అవకాశం ఉందంటారా?

జ. గవర్నర్ సాక్షిగా ఒకటయే అవకాశం ఉంది.



అదృష్టమూర్తి, -సుందృష్టి
పాలెం:

ప్ర. నాఅదృష్టసంఖ్య 16973426 పుష్పం నల్లమల్లె. రంగు రక్తవర్ణం. నాకు సంవత్సరంపాటూ జ్యోతివస్తుందా రాదా? ఆగు - రాసేటున్నావ్ కదూ! హహ్హహ్హా! ఓడిపోయావు కంప్యూటరూ! సంవత్సరం చందాకడితేరాకేంచేస్తుంది? హహ్హ.

జ. సరి అయిన అడ్రసు ఇవ్వ లేదుకాబట్టి సంవత్సరం చందాకట్టినా రాదు మూర్తిగారూ. హిహ్హి.



సి. హెచ్. శ్యామ్‌సుందర్ రెడ్డి, బోధన్

ప్ర. కంప్యూటర్ అన్నయ్యా! భార్యాభర్తలకు మధ్య వయసు తేడా ఎంత ఉండాలి?

జ. అవి మీ ఇద్దరిమధ్యా ఉన్న మిగతా తేడాలను బట్టి మారుతూంటుంది.

శ్రీనివాస్‌రావ్, హైద్రాబాద్.

ప్ర. అనుకోకుండా కలసి దూరమయిన 'ప్రేమ', కొన్నేళ్ళ తర్వాత కలసి నీ కొరకే ఇలా ఉన్నా అంటే నా బాధ్యత ఏమిటి?

జ. 'ఇలా' అంటే ఎలా?

N. జగన్‌మోహన్‌రావ్,
బోయినపల్లి

ప్ర. మా వివాహం అయి 15సంవత్సరాలు అయింది. ఇప్పటివరకూ ఇద్దరం కలసి కులాసాగా కబుర్లు చెప్పుకోవటం గానీ, షాపింగ్‌లకు వెళ్ళటం గానీ చేయలేదు. నివారణోపాయం చెప్పగలరా?

జ. ఇద్దరూ "వివాహం' అవలేదనుకుని ప్రయత్నించండి.

S. H. N. సాగర్, తెనాలి

ప్ర. పది రోజులనుండి క్రమం తప్పకుండా ప్రతి రాత్రీ నాకు ఒకే విధమైన "కల" వస్తోంది. నేను నడుస్తూ, నడుస్తూ నీళ్ళల్లో దూకటం, నీళ్ళల్లో మునగకుండా నీళ్ళమీదనడవడం జరుగుతున్నది! కారణం ఏమిటి?

జ. క్రీ.పూ. 683 వ సంవత్సరంలో గ్రీకు చక్రవర్తికికూడామొదటిసారిగా మీలాగే కల వచ్చినట్లు రికార్డ్ చేయబడింది. ఆకలకు భాష్యం చెప్పలేకపోయిన అరవై నలుగురు జ్యోతిష్య శాస్త్రజ్ఞులను ఆయన బహిరంగంగా ఉరితీయించాడు.


ఇకపోతే 1767 లో బిస్పన్ క్రాట్‌ఫీల్డ్ అనే ప్రముఖ ఆంగ్ల శాస్త్రజ్ఞుడికికూడా ఇలాంటి కలలే వచ్చాయి. ఆ కలలవలే మనిషి నీళ్ళమీద నడిచే విధానాన్ని కనుక్కోగలిగాడతను. అంతకు పూర్వం నీళ్ళమీద నడుస్తే మునిగిపోయేవారట! అలా మునిగిపోయిన ఓ వ్యక్తి దేహాన్ని ఇప్పటికీ బ్రిటిష్ మ్యూజియంలో భద్రపరచారు...





అమృతాంజన్‌కే
తెలుసు
ఒంటి నొప్పులు
మరియు
బెణుకుల బాధ
మృదువైన మూలపదార్థము వల్ల
ఉపయోగించుట సులభము.
క్రొత్త కార్కు అమరిక వల్ల
మందు శక్తికి రక్షణ
AMRUTANJAN
Pain Balm
AMRUTANJAN
అమృతాంజన్
ఏ ఇతర బాధలు కల్గించని
శీఘ్ర నివారిణిని నమ్మండి
1984 ఒలింపిక్స్ క్రీడలలో
పాల్గొన్న భారత క్రీడాకారులకు
అధికారపూర్వకంగా పెయిన్ బామ్
సరఫరా చేసినవారు.
OBM 8777 TG

యర్రంశెట్టి శాయి
హ్యూమరాలజీ-23



మా కాలనీ కల్చరల్ సెక్రటరీ పార్వతీదేవి వాళ్ళ చెల్లెలి పెళ్ళికి మా అందరికీ ఆహ్వానాలు వచ్చాయ్. అంతే కాదు. మా కాలనీ సభ్యుల నందరినీ ఓ సారి చూడాలని ఉందని వాళ్ళ బంధువులు కూడా ఉత్తరాలమీద ఉత్తరాలు గుప్పిస్తున్నారట వాళ్ళు. అంచేత అందరం కలసి ఆ పెళ్ళికి వెళ్ళటం ఉత్తమమయిన మార్గమని పార్వతీదేవి అభిప్రాయపడింది. (ఇటీవల మా కాలనీ వ్యవహారాలు న్యూస్‌పేపర్లకెక్కటంతో మేము చాలామంది దృష్టిలోకి రావడం జరిగింది).

ఏమైతేనేం -- నేనూ, శాయిరామ్, రంగారెడ్డి, జనార్ధన్, యాదగిరి, జర్నలిస్ట్ గోపాల్రావ్, నిసార్, అందరం కలసి భార్యాబిడ్డలతో ప్రయాణం ప్రారంభించాము.

చాలారోజుల ముందే రిజర్వేషన్ ఏర్పాట్లు చేసేయడంవల్ల హాయిగా స్లీపర్ కోచ్‌లో ఎక్కి కూర్చున్నాము.

శాయిరామ్ రైల్వే గురించిన కొన్ని కొత్త జోకులు అందరికీ వినిపిస్తున్నాడు. రైలు ఒకటి రెండు స్టేషన్లు దాటిందో లేదో అంతవరకూ మా పక్కనే నిలబడ్డ ఓ గిరజాల జుట్టువాడు మెరుపు వేగంతో మా ఆడాళ్ళ మెడలో గొలుసులు తెంపుకుని, అప్పటికే బాగా స్లో అయిపోయిన రైలు దూకి చీకట్లోకి పారిపోయాడు. మరికొద్ది క్షణాల్లో రైలాగి పోయింది.

"దొంగ దొంగ" అంటూ మేమందరం అరచి వాడివెంట పడ్డానికని బోగీ దిగాము.

కాసీ కింద ఎత్తులూ, పల్లాలూ రాళ్ళూ రప్పలూ కాళ్ళకు తగిలేసరికి ఎటూ పరుగెత్తలేక అక్కడే నిలబడి పోయాము.

టి టి. ఇ. మా వెనుకే నెమ్మదిగా వచ్చాడు.

"ఏమిటి? ఏం జరిగింది?" అడిగాడు



తాపీగా.

"వాడెవడో దొంగ వెధవ! ఆడాళ్ళ మెడలో గొలుసు తెంపుకుని బండి దూకి పారిపోయాడు -" ఆత్రుతతగా చెప్పాడు శాయీరామ్. జనమంతా మా చుట్టూ మూగారు అప్పటికి.

టి.టి.ఇ చిరాగ్గా చూశాడు మావేపు.

"ఈ మాత్రానికి పెద్ద హడావుడి చేస్తున్నారా? చాల్చాల్లే! ఎక్కండిక బండి!" అన్నాడు అలారం డిస్క్ ఎడ్జస్ట్ చేస్తూ.

"ఏమిటండీ! ఓపక్క మెడలో నగలు కొట్టేస్తే మీకు చాలా తేలిగ్గా కనబడుతున్నట్లుందే ఇది?" అన్నాడు రంగారెడ్డి.

"మామూలు విషయం కాపోతే - ఇదేం పెద్ద సెన్సేషల్ వ్యవహారం అనుకున్నారా? మా రైల్వేలో మామూలుగా నగలు రోజూ తెంచుకునిపారిపోతూనే ఉంటారు. మీరు న్యూస్ పేపర్లు చదవరా?" కోపంగా అడిగాడతను.

ఈలోగా రైలు కదిలింది.

రంగారెడ్డి చటుక్కున రైలెక్కి అలారం గొలుసు లాగాడు. రైలు మళ్ళీ ఆగిపోయింది.

"ఏమిటయ్యా - మళ్ళీ గొలుసెందుకు లాగారు?"

"మా ఆడాళ్ళ మెడలో నగల సంగతేమిటో తేలేవరకూ బండిని కదలనీయమయ్యా!" కోపంగా అన్నాడు శాయీరామ్.

టి.టి.ఇ. కొంచెం తగ్గాడు.

"బండిని ఇక్కడ ఆపి లాభమేమిటండీ! పోయిన నగలు తిరిగొస్తాయా? నాకు పధ్నానుగేళ్ళ సర్వీసుందిగానీ రైల్లో పోయిన నగలు తిరిగి రావటం చూళ్ళేదెప్పుడూ - కావాలంటే పక్క స్టేషన్లో రైల్వే పోలీస్ స్టేషన్ ఉంది! అక్కడ రిపోర్టు చేసుకోండి!"

"అంటే రైల్లో ట్రావెలింగ్ కానిస్టేబుల్స్ అంటూ ఎవరూ ఉండరా?"

"ఏమో సార్! అదంతా మాకు సం

నీటయిన పడుచున్న దోయ్! నారాజా...

ఉస్మానియా యూనివర్సిటీ ప్రాంతంలో ఓ స్టూడెంట్ అయిస్క్రీమ్ పార్లర్‌లో కెళ్ళాడు.

''ఈ అయిస్క్రీమ్‌లో కల్తీ లేదుకదా?'' అనడిగాడతను అనుమానంగా.

''కల్తీయా భలేవారే! మీ ప్రియురాలంత ప్యూర్‌గా ఉంటుంది!'' అన్నాడు కౌంటర్‌లో వున్న వ్యక్తి అతిగా పొగుడుతూ.

ఆ స్టూడెంట్ ఓ క్షణం ఆలోచించి "అయితే వద్దులే!" అనేసి వెళ్ళిపోయాడు.

బంధం లేదు. మా డ్యూటీ మేము చేయ డానికే టైమ్ చాలదు - ఇంకా ఇవన్నీ ఎక్కడ చూడమంటారు?"

"సరే - అవన్నీ తేలేవరకూ మేము బండి కదలనీమయ్యా! నీకేమీ సంబంధం లేదుగా! నువ్వెవరుకో -" అన్నాడు జనార్థన్ హీరో పోజులో!

టి. టి. ఇ. కేంచేయాలో తోచలేదు.

మిగతా ప్రయాణీకుల వేపు చూశాడు. అందరూ సీరియస్‌గా మాగజైన్లు చదువు కుంటున్నారు.

కొంతమంది ఆడాళ్ళు అంతకముందు తమ నగలు రైలు దొంగలు ఎలా కాజే సిందీ తీరిగా ముచ్చటించుకుంటున్నారు

సరిగా అప్పుడే ఇద్దరు కానిస్టేబుల్స్ కారేజ్‌లో కెక్కారు.

"కోన్‌హై - కోన్ చైన్ కీంచే అధికారం ఉట్టిపడే స్వరంతో అడిగాడు ఓ కానిస్టేబుల్.

"ఎవరయ్యా గొలుసు లాగింది?" ఇంకో అతను మరింత గట్టిగా దబాయించాడు.

"మేమేనయ్యా!" అన్నాడు శాయి

"ఎందుకు లాగారు?"

"మా ఆడాళ్ళ మెడలో నగలు తెం పుకు పోయారు దొంగ వెధవలు -"

"అయితే? దానికోసం చైన్ లాగు తారా?" పక్క స్టేషన్ కెళ్ళాక రిపో ర్టివ్వాలి?"

"అంటే - ఇక్కడ మీరేం చెయ్యరా?" కోపంగా అడిగాడు రంగారెడ్డి

"మేమేం చేస్తాం? ఎవడు మాత్రమేం చేస్తాడు ఈ చీకట్లో? అయినా మాడ్యూటీ అదికాదు-"

"ఏమిటి? పోలీసులడ్యూటీ దొంగల్ని పట్టుకోవటం కాదూ?"

"మా డ్యూటీ అలారం చైన్ లాగిన వాళ్ళను పట్టుకోవడం! అర్థమైనాదూ అలారం చైన్లు లాగటంవల్ల రైళ్ళులేటవు తున్నాయని అలారం చైన్ స్క్వాడ్" వేసింది రైల్వే!"

"రోజూ ప్రయాణీకుల మెడలో నగలు కొట్టేస్తున్నారని" గోల్డ్ చైన్ తెఫ్ట్ స్క్వాడ్" ఎందుకు వేయదు మీ రైల్వే?"

"అది రైల్వేకు సంబంధంలేదయ్యా! రైల్వే పోలీస్ చూసుకుంటుందవన్నీ -"

ఓ కానిస్టేబుల్ వెళ్ళి అలారం చైన్ డిస్కని మళ్ళీ ఎడ్జస్ట్‌చేశాడు.


రైలు కదిలింది మళ్ళీ.

"ఊ చెప్పండి! మీ పేర్లేమిటి?" ఓ కానిస్టేబుల్ దగ్గరకొచ్చి నోట్ బుక్ తీస్తూ అడిగాడు.

"ఎందుకు?"

"అలారం చైన్ లాగినందుకు కేస్ పెట్టాలి!"

"ఏమిటి అలారం చైన్ లాగినందుకు



కాప్షన్ లెస్ కార్టూన్ల పోటీలో కన్సొలేషన్ బహుమతి పొందిన కార్టూన్

కేస్ పెడతావా? నీకేమయినా బుద్ధుందా?"

కానిస్టేబుల్ కోపంగా చూశాడు.

"ఏయ్ మిస్టర్! సీదా బాత్ కరో! లేకుంటే గలత్ మాటలు చెప్పినందుకు ఇంకొక కేస్ అవుతది -"

"లేపోతే ఏమిటయ్యా! బంగారు నగలు పోయాయని? మేము చెప్తుంటే అలారం గొలుసు గొడవేమిటి మధ్యలో?" రంగారెడ్డి మండిపడ్డాడు.

కానిస్టేబుల్ కి రెడ్డి వ్యవహారం చూసి కోపం ముంచుకొచ్చింది.

''అరెస్ట్ !" అని అరచాడు గట్టిగా.

బోగీలో అందరూ ఉలిక్కిపడ్డారు ఆ కేకకు. నిద్రపోతున్న చిన్నపిల్లలు కొంతమంది దడుసుకుని కెవ్వుమంటూ ఏడవసాగారు.

"ఎవరా సచ్చినోడు అలా అరచాడు! లేదు లేమ్మా ఊరుకో! ఏడవకు-"అందో తల్లి.

"అరెస్ట్ చేసేయ్ ఇతన్ని -" ఆ కానిస్టేబుల్ ఇంకో కానిస్టేబుల్ తో మళ్ళీ చెప్పాడు.

రెండో కానిస్టేబుల్ రంగారెడ్డి భుజం మీద చేయి వేయబోయాడు గానీ, రంగారెడ్డి ఒక అడుగు వెనక్కు వేస్తూ ''మీద చెయ్యిపడిందో జాగ్రత్త!'' అంటూ బెదిరించాడు.

ఈలోగా రైలుస్టేషన్లో ఆగింది. అందరం సామాన్లతో సహా దిగిపోయి ప్లాట్ ఫారం మీదున్న రైల్వేపోలీస్ స్టేషన్ లో కెళ్ళాము.

అరెస్ట్ చేస్తామని బెదిరించిన ఆ కానిస్టేబుల్స్ ఏమయ్యారో ఎంత వెతికినా కనిపించలేదు.

పోలీస్ స్టేషన్లో ఇనిస్పెక్టర్ మమ్మల్ని చూస్తూనే మొఖం చిట్లించాడు.

"ఏం గావాల?"

మేము ఇప్పుడు వెళ్ళిన ఎక్స్ ప్రెస్ నుంచి దిగామండీ!" చెప్పాడు శాయీరామ్

"ఏం గావాల?"

"మధ్యలో ఒక దొంగ మా ఆడాళ్ళ మెడలో నగలు తెంపుకుని రైలు దూకి పారిపోయాడండీ!" రంగారెడ్డి జవా

విచ్చాడు

"మేమేం జేయాలి!" మళ్ళీ అడిగా డతను

అందరం మొఖాలు చూసుకున్నాం.

"దొంగను పట్టుకోవాలండీ?" చెప్పాడు శాయీరామ్ శాంతంగా.

"ఎందుకు పట్టుకోవాలి?"

రంగారెడ్డికి మళ్ళీ కోపం ముంచు కొచ్చింది.

"సరదాకండీ! పోలీసులు దొంగల్ని ఎలా పట్టుకుంటారో చూడాలని మా ఆవిడకు ఎప్పటినుంచో చాలా సరదా! అందు కని...." అన్నాడు వ్యంగ్యంగా.

ఇనిస్పెక్టర్‌కి వళ్ళు మండిపోయి నట్లుంది.

"ఇన్‌కో అందర్ డాల్‌దోజీ—" అన్నాడు పక్కనే నిలబడ్డ కానిస్టేబు ల్‌తో.

కానిస్టేబుల్స్ ఇద్దరు వచ్చి రంగారెడ్డిని లాక్కెళ్ళి లాకప్‌లో వేసే శారు అందరం నిశ్చేష్టులయిపోయాము

కొద్దిక్షణాల తర్వాత నేను జనార్ధన్ కోలుకున్నాము.

"దిసీజ్ టూమచ్! కంప్లెయింట్ ఇవ్వటానికొస్తే అరెస్ట్ చేస్తారా?" అన్నా న్నేను.

"మీకేం గావాలి?" అన్నాడు ఇని స్పెక్టర్ మళ్ళీ.

"మావాడి నెందుకు అరెస్ట్ చేశారు?" నేను కోపంగా అర్చాను.

"ఇన్‌కో భీ అందర్ డాల్‌దోజీ—" కానిస్టేబుల్స్‌తో చెప్పాడతను. కానిస్టే బుల్స్ నన్నుకూడా తీసుకెళ్ళి లాకప్‌లో రంగారెడ్డి పక్కకు తోశారు. గోపాల్రావ్ ఇంక ఆలస్యం చేయలేదు.

తన జేబులోనుంచి ప్రెస్ ఎక్రిడిషన్ కార్డ్ తీసి ఇనిస్పెక్టర్‌కి చూపించాడు.

"నేను పత్రికా విలేఖరిని! ఇక్కడ జరుగుతుందంతా పేపర్లో రాయదల్చు కున్నాను—" అన్నాడు చిరునవ్వుతో. హఠాత్తుగా ఇనిస్పెక్టర్ ధోరణిలో మార్పు వచ్చింది.

"ఏం గావాలి?" అన్నాడు ఈసారి సౌమ్యంగా :

"మా నగలు రన్నింగ్ ట్రైన్‌లో ఎవడో కొట్టేశాడు—"

"ఏడ?"

"తండు స్టేషన్ల ముంగట—" అన్నాడు యాదగిరి.

"అయితే ఈడకెందుకొచ్చిన్రు?"

"రిపోర్టియ్యానికి—"

"రిపోర్టిచ్చేడిది ఈడగాదు— సికింద్రా బాద్‌లో"

"అదేమిటి? ఇక్కడెందుకివ్వ కూడదు?" ఆశ్చర్యంగా అడిగాడు శాయీరామ్.

"ఇన్‌కోభీ అందర్......" అని అనబోయి ఎంచేతో అనకుండా ఆపే శాడు.


"దొంగతనం మాఏరియాలో జరగలే" సికింద్రాబాద్ రైల్వేపోలీస్ చూడాలి!"

ఇంక మా కక్కడ చేయగలిగిందేమీ లేదనిపించింది.

"ఓ దోనోంకో ఛోడ్‌దోజీ—" అన్నాడు ఇనిస్పెక్టర్.

నన్నూ, రంగారెడ్డినీ లాకప్ నుంచి బయటకు తోలేశారు వాళ్ళు.

అందరం కలిసి బస్‌లో సికింద్రా బాద్ స్టేషన్ చేరుకుని రైల్వేపోలీస్ స్టేషన్‌లో కెళ్ళాం.



కాఫన్ లెస్ కార్టూన్ల పోటీలో కన్సొలేషన్ బహుమతి పొందిన కార్టూన్

అక్కడ సబిన్‌స్పెక్టర్ సీరియస్‌గా పలుకరించాడు.

"ఏం జరిగింది?"

జరిగిందంతా చెప్పాడు శాయిరాం

"దొంగ ఎట్లావుంటాడు?"

అందరం మొఖాలు చూసుకున్నాం.

"గిరజాల జుట్టుందండీ!"

"సరిగ్గా చూడలేదండి!"

"రైళ్ళలో ప్రయాణం జేసేప్పుడు నగలు ఎవరు పెట్టుకోమన్నారు?"

"పెట్టుకో కూడదాండీ?" అడిగాడు రంగారెడ్డి కోపంగా.

శాయిరామ్ రంగారెడ్డిని వెనక్కి లాగేశాడు.

"పెట్టుకుంటే ఇట్లాగే కొట్టేస్తారు!"

"మరి మీరున్నది ఎందుకండీ?" హీరోలాగా రెండు చేతులూ నడుముమీద పెట్టుకుంటూ అడిగాడు జనార్ధన్.

తనను లాకప్‌లో పడేస్తారేమోనని మేము జనార్ధన్‌కి అడ్డువెళ్ళాము.

"ఎన్ని తులాలుంటుంది గొలుసు?"

"మా ఆవిడది రెండు తులాలు- యాదగిరి భార్యది ఒకటిన్నర తులం" అన్నాడు శాయిరామ్.

కంప్లెయింట్ రాసియ్యండి"

ఇద్దరూ కంప్లెయింట్ రాసిచ్చారు.

"ఇక పోండి!" అన్నాడు హెడ్ కానిస్టేబుల్

"ఎక్కడికి?"

"ఏడకు పోతారో మాకే మెరుక?"

"మరి మా నగలో?"

"దొరికితే కబురు జేస్తాం" అన్నాడు ఇనిస్పెక్టర్.

నెల- రెండు నెలలు కూడా అయిపోయింది,

నేనూ, శాయిరామ్ చాలాసార్లు ఆ ఇనిస్పెక్టర్‌ని కలుసుకున్నాంగానీ లాభం లేకపోయింది.

"రోజుకి అర డజను మంది నగలు పోగొట్టుకుంటున్నారయ్యా- ఎంత మంది వని దొరుకుతాయ్?" అన్నాడతను.

ఓ రోజు గోపాల్రావ్ హడావిడిగా యాదగిరి, శాయిరామ్‌లతో పాటు మా ఇంటికొచ్చాడు.

"పదండి గురూ! నిన్న ప్రెస్ కాన్ఫరెన్స్‌లో పోలీస్ కమీషనర్‌గారితో పరిచయమయింది. వెంటనే మన నగల దొంగతనం గురించి చెప్తే- వివరాలు కావాలన్నారు" అన్నాడతను.

అందరం ఆటోలో ఆయన ఆఫీస్‌కి వెళ్ళి జరిగిందంతా వివరించాము.

ఇది జరిగిన వారం రోజులకు ఓ రైల్వే పోలీస్ కానిస్టేబుల్ మా కాలనీ కొచ్చాడు శాయీరామ్, యాదగిరిల అడ్రస్ తీసుకుని

"ఏమిటి సంగతి?" అడిగాం అతనిని.

"ఇనిస్పెక్టరుగారు- ఈ సార్ లిద్దరినీ తీసుకు రమ్మన్నారు సార్!"

"ఎందుకు?"

"ఏమో సార్!"

అందరం బయల్దేరి వెళ్ళాము.

ఇనిస్పెక్టర్ చాలా ఆదరంగా ఆహ్వానించాడు మమల్ని.

"ఏయ్- త్రీ బై సిక్స్‌చాయ్ తీసుక్రరమ్మను" అంటూ కానిస్టేబులుని పురమాయించాడు.

మేం ఆశ్చర్యపోయాం పోలీసుల్లో కనీ వినీ ఎరుగని ఆప్యాయతకు.

అందరం 'టీ' తాగాము.

"కమీషనర్ సాబ్ మీ కేస్ గురించి ఫోన్ చేశారు. మీ నగలేమో ఇంత వరకూ దొరకలేదు. అంచేత మీరు 'సరే' నంటే ఓ పని చేద్దాం!" అన్నాడు ఇనిస్పెక్టర్.

"ఏమిటది?"

"మీ యిద్దరికీ చెరో గొలుసూ యిస్తాను. ఒకటి ఒక తులం- ఇంకోటేమో ముప్పావు తులం- అవి తీసేసుకుని మీ నగలు మీకు దొరికాయని రాసిచ్చెయ్యండి"

మేము అదిరిపడ్డాం.

"అదేమిటి? అలా ఇంకొకరివి తీసుకోవటం తప్పు కదూ?" అడిగాడు శాయీరామ్

"తప్పా లేదు- ఏమీ లేదండీ! మీ నగలు దొరుకుతాయో లేదో నమ్మకం లేదు. ఒక వేళ దొరికితే మీ కంటె ఎక్కువ తులాల బంగారం పోయినవారికి అవి ఇస్తాము- ఇలా అందరికీ కొంత వరకూ 'అడ్జస్ట్' అవుతుంది కదా- మీ ఇష్టమయితేనే- లేపోతే లేదు! కమీషనర్ సాబ్ చెప్పారు కాబట్టి ఈ ఆఫరయినా"

మాలో మేము అరగంట మాట్లాడుకుని చివరకు ఏదో నగ తీసుకోవటమే మంచిదని నిర్ణయించుకున్నాం. లేపోతే మొత్తం నష్టమే కదా!

అతను ఆ రెండు తెగిన గొలుసులు తీసి మాకు చూపించాడు.

జాగ్రత్తగా గుర్తుపెట్టుకోండి! రైల్వే మేజిస్ట్రేటు మిమ్మల్ని ఈ రెండూ చూపించి ఇవి మీవేనా అని అడిగినప్పుడు మావే అని చెప్పాలి- సరేనా?"

"సరే-"


వారం రోజుల తరువాత మేజిస్ట్రేట్ కోర్టుకెళ్ళి ఆ నగలు గుర్తించి తీసుకున్నాం

ఇనిస్పెక్టర్ బయట కనిపించాడు మళ్ళీ.

"కమీషనర్ సాబ్‌తో- ఈ గొడవంతా చెప్పకండి! మీ నగలు మీకు దొరికాయని చెప్పండి! ఏమంటారు?"

"సరే!" అన్నాం చేసేదిలేక.

ఆరోజు నుంచీ మా కాలనీలో ఎవరూ నగలతో ప్రయాణాలు చేయలేము మళ్ళీ. *



చర్మానికి మేలిమి కాంతులు
ఇస్తుంది రెక్సోనా
Rexona
FOR SOFT AND GLOWING SKIN

శ్రీ కాళీపట్నం రామారావు

మాస్టారు అరవయ్యోపడిలో ప్రవేశిస్తున్నారు- మీరేమయినా నాలుగు ముక్కలు మీ నోటికి తోచినవనండి- అంటే కొందరు పెద్దలు ఏమనవచ్చు అంటే-



కాళీపట్నం రామా
రావ్ చేసిన కథా భీమా
ఆజన్మాంతమూ సరిపోతుందనే ధీమా
తో రాతకు ఫుల్ స్టాపించడం సక్రమమా!
రామారావ్ పట్నం కాళీ
తయారించిన యజ్ఞం గోళీ
రచయితల కిచ్చింది సరికొత్త పాళీ
విమర్శకుల్ని చేసింది పూర్తిగా మోళీ-

అని ఓ మహాకవి అంటే-

అతని కథలలో అనంతానుభవపు
వాడి గాథలు కలవు! నివాస హీన
కర్షకావళి జీవనగాథ వేదనాగ్ని వాహిని
ప్లుష్ట సమాజఛాయ- అందు నెడనెడ గలవు!
నిరంతరము శ్రమైక జీవనులై-
హృదయాంతరంగ ప్రేమ వేదనోన్మాదముల్-
పేరెరుగక వసియించెడువారి వాస్తవ సుహాసభాషణల్
వానిలో వినబడుచునుండు!
విప్పుడవురూప భావనోత్తేజ మెసగు
విప్లవాలోకనాలోక వీధులవియె:

అని మరో మధురకవి అనవచ్చు!

ఇది యజ్ఞం సంగతి. ఇదంతా చెలం గొడవకాదు. ఇష్టం లేనివాళ్ళు

పేరడీ విసిన మార్తి.

ఝూపేరా వదిలేస (దీంట్లో మీ సెక్సుని ఉద్రేకించే సంగతులు ఏమీలేవు) రామారావు భావాల్లో కురకండి. అప్పర్రావుడి వాదనలో, సీతారాముడి వేదనలో ఊపిరాడక, దారిదొరకక మనం నమ్మిన సమాజపు అభివృద్ధ అంతా యింత బోగస్సని తెలిసాక, గాంధీ సుభాషితాలూ నెహ్రూ ప్రణాళికలూ హంబక్ హంబక్ హంబక్ అని గ్రహింపయాక, యీ పుస్తకాలనుంచి పొలాల్లోకీ పొలాలనుంచి అడవుల్లోకీ పదండి ముంధుకు పదండంటూ పరుగెత్త చూస్తారు!—

అని ఓ పెద్దమనిషి కితాబు నిస్తే—

నా చిన్నప్పుడు మా వూరి బళ్ళో ఓ అయ్యవారుండేవారు.

మనలో మనమాట— ఏ అయ్యవారూ లేకపోతే నేనిక్కడ ఇలా రాయటం కుదిరేదే కాదు. మీరిది చదవటమూ కుదిరేదే కాదు. చదువురాని వాడవనీ దిగులు చెందకూ— అని ఎవరో మాట వరసకు అనేసినా మనం చదవబట్టే కదా— యీకధల్లో మనం యిలా కలుసుకోడం జరుగుతున్నది.

అయ్యవార్లందే బెత్తాలే గుర్తు రానివ్వండీ అక్షరాలే గుర్తురానివ్వండీ కధల్లోకి వస్తే మాత్రం మన పిలక పట్టుకుని కూర్చోబెట్టి మనకి తెలిసిన మంచిలో చెడ్డేమిటో చెడ్డలో మంచేమిటో ఆమూలాగ్రంగా చెప్పే రామారావు మాస్టారే గుర్తు వస్తారు.

కధల కడలిలో లేచిన కొత్త తరంగం— అని వూరకే అన్నారా మా వారు.

అంటూ మరో యిల్లాలు ముచ్చటించవచ్చు.

కధకులనుబట్టి ప్రతికధా మధురమగును
ధ్యేయమునుబట్టి కధకుడు దివ్యుడగును—

అని ఓ ప్రఖ్యాత కవి గజలించితే

బెత్తము చేతిలోది! ఝళిపించుట పిల్లలనో, సమాజ సం
పత్తిని మింగు పెద్దలనో! వ్యక్తి కథాటవిలో సమాజమున్.
వి త్తుట చేతనో! యెరులు వీడిన పాత్రల నెత్తినందుకో!
మొత్తము మీద కొత్తదనమున్ కధ కెత్తితివోయి రామయా!

అని మరో ప్రఖ్యాత కవి మెచ్చవచ్చు!

అనుకోకే పోవాలిగాని, సునిశిత పరిశీలనా సూక్ష్మవివరణా నిత్య ప్రసన్నాలు మా కాశీపట్నానికి.

స్ఫురణ, ప్రతిభ సహజాతం కొందరికే.

కాక— మనిషి అయినవాడికి- ఆత్మ విశ్వాసం ఉంటే- పరిశ్రమ ఉంటే- యెంతో వుపకారం చేస్తుందీ ప్రవృత్తి.

ఆ విద్య సాధించటంలో ఆ మనిషి చూపించిన పరాకాష్ట తానెందుకు చూపించ గూడదూ!

ఇలాంటి వూహ అందరికీ వుండవు, నిజమే.

ఇలాంటి కసీ అందరికీ వుండదు, సత్యమే.

ఉండినా, చివరిదాకా నిలవనూ నిలవవు కొందరికి.

నిలిచాయా, మా కాళీపట్నంలా కోటలో పాగా వేశారన్నమాటే—

అంటూ ఓ ఖద్దరు వ్యతిరేకి అభిప్రాయపడితే—

షష్టిపూర్తి యన అరువదియేండ్లు పూర్తగుట. కధకులకూ షష్టిపూర్తి యగుట కలదు. ఆయన కధకుడు— కధకునికి అనుభవములుండును. అనుభూతు లుండును. స్వీయానుభవమును అందించువాడు ఉత్తమ కధకుడు. స్వీయానుభూతిని అందించువాడు ఉత్తమకవి. అనుభూతినందించు కధకులూ కలరు. అనుభవమునందించు కవులునూగలరు. కాని యొకభేదమున్నది. అదియే కవితారీతి. అదియే కధన రీతి. రీతిని చిన్నచూపు చూచువారు గలరు వారికి కాళీపట్నం నచ్చును. నచ్చినదేరీతి యని వారు వాదించుట కలదు. కాని రీతి రీతియే యగును. వాదన వాదనయే యగును.

అంటో ఓ సనాతనవాది అభిప్రాయపడవచ్చును.

కాళీపట్నం రామారావు-

మనవాడు!

ఉహుఁ మనలో వాడు!

ఎప్పుడయాడు?- ఎందుకయాడు?-

రాసాడటు-!

రాయడం అందరూ రాసినట్టే కలంతోటే రాసాడు!

ఏం రాసాడు, శాంతి ఆర్తి!-


శాంతి ఎవరికవసరమో రాసాడు- ఆర్తి ఎవరిదో రాసాడు-

అప్పుడయాడు— మనవాడు

అందుకయాడు- మనలోవాడు

అంటూ ఓ శాస్త్రిగారు డు, ము, వు, లు చెపితే—

ఫలానా మనిషిగురించి రెండు మాటలు చెప్పూ- అంటే నాకాట్టే టయింపట్టదు. వెంటనే చెప్పేస్తానా అన్నది వేరేమాట. రామారావు మాస్టారిగారి గురించి చెప్పమంటే, కధకుడిగా ఆయన సాహిత్యం మంచిచెడ్డల గురించి చెప్పాల్సి వుంటుందనీ. మనిషిగా ఆయన మంచిచెడ్డల గూర్చి చెప్పాల్సివున్నదనీ చెప్పవచ్చే నేమో? సాహిత్యం మొత్తంగా ఎవరో ఒకరి మంచికి పాటుపడుతుందని మనం సులువుగా నమ్మవచ్చు.



కాప్షన్‌లెస్ కార్టూన్ల పోటీలో కన్సొలేషన్ బహుమతి పొందిన కార్టూన్

నేను సృష్టిస్తున్న సాహిత్యం, ఎవరి మంచికయితే నిలబడాలని నేను అనుకుంటానో, వారి మంచికోసమే మాస్టారి సాహిత్యమూ పాటుపడుతుందనే. మీకు లాగే నేనూ స్పష్టంగా నమ్ముతున్నాను.

ఇంతకీ నేను చెప్పేదేమిటంటే : మనం రాస్తున్నది మనకి నచ్చడం మానవ సహజం.

పోతే—

నాకు మంచి కబుర్లు చెప్పేవాళ్ళకన్నా మంచిపనులు చేసే వాళ్ళంటే మరీ యిష్టం.

అందుచేతనే—

మాస్టారంటే నాకు యిష్టం, గౌరవం, భయం

షరా : భయానికీ, మంచికీ పొందిక లేదు. పిరికివారెవరూ కూడా మంచి వారు కాజాలరు, మంచికి నిలబడలేరు. ఇందుకు ఎంతో గారంటీ ఉంది.

మంచిగా ఉండాలంటే గుండె నిబ్బరం చాలా ఉండాలి.

అంటూ మరో శాస్త్రిగారు సారాంశం చెప్పవచ్చు.

చాలామందికి నచ్చేలా రాసేవాళ్ళు చాలామంది ఉంటారు. ఎందువల్లనో సమాజం వాళ్ళనీ వాళ్ళ రచనలనీ తొందరగా మర్చిపోతుంది. కొద్దిమందికయినా మార్చేలా రాసేవాళ్ళు కొద్దిమందే ఉంటారు. వాళ్ళు చాలాకాలం మిగుల్తారని చాలా దాఖలాలు చూపించవచ్చు. ఆధునిక సాహిత్యంలో నాలుగు కాలాలపాటు నిలబడే రచనకు విధిగా ఓ లక్షణముంటుందని దీన్నిబట్టి గ్రహించవచ్చు. ప్రజల అభిరుచుల మేరకుగాక ప్రజల ప్రయోజనాల మేరకు రచన స్వరూప స్వభావాలు ఉంటే

టమే ఆ లక్షణం.

అలాంటి లక్షణం పుష్కలంగా గల రచనలు చేసినవారిలో రామా రావుగారు ఒకరు.

అంటూ సాహితీ కులపతి సూత్రీకరించితే.

62లో 'నేనెందుకు రాసానో' సమీక్షించుకుంటూ ఎందుకు రాయటం మానేసానో చెప్పుకున్నాను. 72 లో జనాన్ని విడిచి వ్యక్తుల గురించి రాయడాన్కి నాకు మనస్కరించదని సంజాయిషీ యిచ్చుకుంటూ చెప్పాను....

పోతే—

ఈ పన్నెండేళ్ళుగా ఎందుకు రాయలేదు.

-అంటే ఇప్పుడు కూడా అంత చప్పున జవాబిచ్చుకోలేను.

అందుకు కారణాలు లోగడ యిచ్చుకున్నవే అయినా, మరికొన్ని కారణాలు వేరే అవుపిస్తున్నాయి.

నేడు సాహిత్యం మారింది. సంపాదకులు బాధ్యతలు (లాంబల్టీన్) మారాయి. పాఠకుల అభిరుచులు మారాయి. యిప్పుడు ప్రజాసంబంధమైన ఏ కళా రూపానికయినా వేగం ప్రధానలక్షణం.

యిప్పుడు నేనేం చెప్పాలన్నా వేగాన్ని పట్టుకోవాలి. అదో సమస్య.

అంతే కాక—

నే నెప్పుడు ఏం రాసినా మారుతూనే రాసాను. ఎప్పుడు మానేసినా ఎలా మారటమో తెలియకే మానేసాను.

కాదంటే—

నేను మార్పుచెందే సామర్థ్యాన్ని కోల్పోయానా- అన్నది నన్నిప్పుడు పీడిస్తున్న సమస్య.

ఆ సమస్య నుంచి నేను బయట పడాలి.

అందాకా- నేను రాయలేను.

అంటూ మాస్టారే స్వయంగా సంజాయిషీ యిచ్చుకోవచ్చు. ఇంతవరకూ ఇన్ని వాగిన నన్ను మాస్టారి గురించి మాట్లాడమంటే...

సాహిత్యంలో లబ్ద ప్రతిష్ఠులయిన వారి గొంతులనూ, పద్ధతులనూ, శీర్షికలనూ అనుకరిస్తూ సర్కస్ ఫీట్లు చేసిన నేను- (వారి రాతలలో వాక్యాలకు వాక్యాలే ఎరువు తెచ్చుకున్న నేను)- ఇందులోని పొరపాటు అభిప్రాయాలూ పొగడ్తలూ నావేననీ ఆయా పెద్దలకెలాంటి సంబంధమూ లేదనీ చెంపలు వేసుకుంటూ- నా మెదడుకు పదునుపెట్టిన మాస్టారి వ్యక్తిత్వానికి ఓ నమస్కారం పెట్టడం తప్ప- ఏం మాట్లాడగలను—?

—————— విహిన మూర్తి


స్వేచ్ఛా విహంగం
- వింధ్యావాసిని

అనంత విశ్వంలోని కొన్ని వేల అతి చిన్న ఉపగ్రహాల్లో ఒకటయిన "స్వేచ్ఛా" గ్రహంలో సూర్యోదయనం అయి రెండు గంటలు దాటి ఉంటుంది. పసుపు రంగు సూర్యకిరణాలు నేల మీద మెల్లిగా పరచుకుంటున్నాయి.

నిర్మలంగా ఉన్న ఆకాశం వయిపు, అప్పుడొకటి అప్పుడొకటి ఎగురుతూ కని పిస్తున్న పక్షుల వయిపు ఆసక్తిగా చూస్తోంది నిత్య. ఆమెలో ఉత్సాహం పెల్లుబుకు తోంది. మరి కొంచెం సేపట్లో ఆ పక్షులను మించిన వేగంతో, తను గగన విహారం చెయ్యబో తున్నానని తలుచుకుంటే ఆనందం పట్ట లేకుండా వుంది.

ఆరేళ్ళ వయసుగల నిత్య, అరవయ్యేళ్ళ తాతయ్య చేతి వ్రేలు పుచ్చుకొని వెంట నడు స్తోంది. అనంతం తాతయ్యకు ఆరోప్రాణం ఈ మనుమరాలు. అందుకేనేమో ఈ రోజాయన ప్రాణం కొట్టుకుంటోంది. "అయినా రెక్కలొచ్చిన విహంగాన్ని ఎగర కుండా ఆపడానికి నేనెవర్ని" అని తన మనసు తనే సమాధాన పరచుకుంటూ ముందుకు నడుస్తున్నాడు అనంతం.

ఇళ్ళు, వీధులూ దాటి, కనుచూపుమేర ప్రదేశం అంతా పచ్చని ఇసుక మయంగా కనిపిస్తున్న మైదానాన్ని చేరుకున్నారు ఇద్దరూ. అక్కడక్కడ ఆలస్యంగా ఆకాశ విహారానికి బయలుదేరుతున్న వారు కనిపిస్తు న్నారు. కొందరు దుస్తులు మార్చుకుంటు న్నారు; కొందరు నేలమీద గొంతుక్కూర్చుని, రెండు చేతుల కిందా ఉన్న ప్లాస్టిక్ సంచుల వంటి రెక్కలను నేలమీద పరచి వాటిలో గాలి నింపుకుంటున్నారు. గాలి నిండిన రెక్కలను క్రమపద్ధతిలో ఆడిస్తూ గాలిలోకి తేలి పైకి వెళ్ళినవాడు మరునిముషంలో ఆకాశంలో అదృశ్యం అయిపోతున్నాడు.

"తాతయ్యా, పైకి ఎగిరినవారు పక్షుల మాదిరి మనము ఎగురుతూ కనిపించరేం" అడిగింది నిత్య ఆశ్చర్యంగా.

"మనం సమానంగా ఎత్తుకు ఎగిరి, పాటికన్నా ఎన్నో రెట్లు వేగంగా ప్రయాణిస్తాము, అందుకనే అంత తొందరగా ఎగిరినవారు కనిపించకుండా పోవటం" మనుమరాలి సందేహం తీరుస్తూ ఒకచోట ఆగాడు అనంతం.

ఇద్దరూ మెడనుంచీ పాదాలదాకా కప్పే స్తున్న పొడవాటి అంగీలు వేసుకుని ఉన్నారు. అనంతం ఆగినచోట నిలబడి ఒకసారి ఆకాశం వంక చూసి అంగీ విప్పుతూ నిత్యను అదేపని చెయ్యమని ఆదేశించాడు.

నీలిరంగులో వున్న వాళ్ళ శరీరాలమీద, మెడచుట్టూ, భుజాలమీదా, నడుం నుంచీ కింది మోకాళ్ళ పైవరకు, చర్మాన్ని నీలి ఆకుపచ్చ రంగు ఈకలు కప్పి ఉంచు తున్నాయి. నిత్య శరీరంమీది ఈకలయితే లేతరంగుల్లో మెరిసిపోతూ, పట్టుకుచ్చుల్లా, ముట్టుకుంటే ఊడి వచ్చేస్తాయా అన్నంత సున్నితంగా ఉన్నాయి.

అనంతం ఇసుకలో మునిగాళ్ళ మీద గొంతుక్కూర్చుంటూ నిత్యనూ అలా కూర్చోమన్నాడు. మనమరాలి చేతులు రెండూ పొడవుగా చాచి, చేతుల కిందున్న రెక్కల సంచీల మడతలు విప్పి వాటిని నేలమీద పరవడంలో సహాయం చేశాడు. తన రెక్కలు కూడా విప్పుకున్న తర్వాత "ఇదిగో ఇలా లోతుగా గాలిపీల్చి వదలకుండా బిగదీసి ఉంచు... తర్వాత కొంచం వదిలి.... మళ్ళీ లోతుగా గాలి పీల్చాలి," అని చెబుతూ చేసి చూపించాడు.

నిత్యకు ఆ విధంగా చేయటం అతి సుల భంగా వచ్చేసింది. తాతయ్య వయిపు చూస్తూ, ఆయన చేస్తున్నట్లే తనూ చేస్తోంది. కొన్ని సెకండ్లు గడిచే సరికి తన రెక్కలు రెండూ గాలితో నిండుతూ ఉండటం గమనించింది.

నిత్య. అప్పుడే గాలిలో తేలిపోతున్నంతగా ఆనందించింది ఆ అమ్మాయి.

రెక్కలు రెండూ గాలితో నిండేసరికి, శరీరం మొత్తం కొద్దిగా వేడెక్కడం తెలుస్తోంది నిత్యకు. మరికొన్ని క్షణాల్లోపలే శరీరం అంతా తేలికయిపోయి, నేలమట్టం నుండి పైకిలేవటం గమనించి, "తాతయ్యా" అని అరచింది ఉత్సాహంగా. అప్పటికే మరింత ఎత్తుకు లేస్తోంది అనంతం శరీరం. అయినా ఆయన దృష్టి అంతా నిత్యమీద ఉంది. ధైర్యం చెప్తున్నట్లుగా ఒకసారి అమ్మాయి చేతి వేళ్ళు పట్టుకుని, "కొంచం సేపు ఇద్దరం కలిసే ఉందాం రామ్మా" అన్నాడు. ఇద్దరూ జతగా ఆకాశవీధుల్లోకి ఎగిరిపోయారు.

పైకి ఎగిరిన మొదటి క్షణంలో ఒక్కసారి కింద పడిపోతానేమో అనిపించినా తర్వాత సర్దుకుంది నిత్య. తన ప్రయత్నం ఏమీ లేకుండానే మేఘాల నడుమ దారిచేసుకుంటూ దూరిపోవటం ఆమెకు గొప్పగా, ఆశ్చర్యంగా ఉంది,

తన చేతిలో ఉన్న నిత్య చేతివేళ్ళను నొక్కుతూ, "ఎలా ఉంది తల్లీ విహారం?" అని అడిగాడు అనంతం.

"భలే బావుంది తాతయ్యా...కానీ గాలి పీల్చటమే కష్టంగా ఉంది."

"అవును. పైకి వెళ్ళిన కొలదీ అట్లాగే ఉంటుంది. కొంచం సేపయితే అలవాటు అయిపోతుంది. కంగారు పడద్దు. కానీ ఏ పరిస్థితిలోనూ, నీవు పీల్చేగాలి, బయటికి వదిలే గాలికన్నా ఎక్కువగా ఉండాలి."

మౌనంగా కొంతసేపు, కబుర్లు చెప్పుకుంటూ కొంతసేపు ఇద్దరూ చాలా దూరం ప్రయాణం చేశారు.

"ఇంక చాలు నిత్యా! వెనుదిరుగుదాం," అన్నాడు అనంతం కొంతసేపటికి నిజానికి నిత్యకు ఇంకా చాలాదూరం వెళ్ళాలనుంది. కానీ తాతయ్యకు ఎన్నో పనులు. తనతోడే ఉండిపోతే ఎలా? అనుకుని సరేనన్నది. "రేపట్నుంచీ ఎలాగూ తన ఇష్టమే. తన ఇష్టం వచ్చినంతసేపు తిరగొచ్చు. అనుకుని సరిపుచ్చుకుంది.

తాము బయల్దేరిన ఇసుక మైదానం కనిపించగానే, "ఇదుగో ఇట్లా ముక్కుతో కొద్దిగా గాలిపీల్చుతూ, నోటితో హెచ్చుగా గాలి బయటికి వదిలేస్తూ ఉండు నెమ్మదిగా క్రిందికి దిగుదాము" అన్నాడు అనంతం.

నిత్య ఆయన చెప్పినట్లే చేసింది. మెల్లిగా రెక్కల్లో గాలి తగ్గిపోయి, శరీరం ఉష్ణోగ్రత తగ్గటం, మొత్తం శరీరం అంతా కొద్ది కొద్దిగా భారం ఎక్కువవడం గుర్తించింది. చివరికి గాలిపోయి ముడుచుకుపోయిన రెక్కలతో ఇద్దరూ నేలమీదికి దిగారు. ఆకాశంలో విహరిస్తుంటే తెలియలేదుగానీ, అప్పటికి సూర్యోదయమయి నాలుగు గంటలయిందేమో, సూర్యకిరణాలు, వాడి, వేడి హెచ్చుగా ఉంది. తాతా మనుమరాళ్ళిద్దరూ అంగీలు తొడుక్కొని ఇంటిదారి పట్టారు.



"నువ్వు మా అమ్మాయిని చేసుకుంటానంటున్నావ్ బాగానే ఉంది కానీ దాని నెలా పోషిద్దామనుకుంటున్నావ్?" అడిగారు కాబోయే మామగారు.

"ఎలాగేముందండి నాకొచ్చే రెండువేలతో" ధీమాగా చెప్పాడతను.

"అయితే నేనివ్వాలనుకుంటున్న నెలకు రెండువేలతో కలిపి మీకు"

"క్షమించండి! అది కలుపుతేనే రెండువేలు అయింది" అన్నాడతను వినయంగా.



క్యాప్షన్ లెస్ కార్టూన్ల పోటీలో కన్సోలేషన్ బహుమతి పొందిన కార్టూన్

"మళ్ళీ ఎప్పుడు తాతయ్యా?" ఉత్సాహంగా అడిగింది నిత్య.

అది మొదలు ఆమె ఎగిరినప్పుడల్లా, తను వెంట వెళ్ళడం అసంభవం, అని అనంతానికి తెలుసు. తన మనుమరాలు అమాయకురాలే కాదు, వెనుకా ముందూ చూడలేని వయసు ఆమెది; ఉత్సాహం చూస్తే అంతుచేకుండా ఉంది. అందుకే తనకు దూరంగా ఆకాశమధ్యంలోకి వెళ్ళనిస్తే ఈ పిల్ల ఏమయిపోతుందో అని ఆయన భయం.అలా అని తన భయాల మూలంగా, సహజబద్ధంగా జరగవలసిన ఏ కార్యాన్నీ ఆపటం తన ధర్మంకాదని కూడా అతనికి తెలుసు.

"మళ్ళీ రేపు ఉదయం" అన్నాడు. నిత్యకు జవాబుగా.

"సాయంత్రం వస్తే ఏం?

"ఒద్దు. సాయంత్రం బయలుదేరితే, ఎప్పుడు సూర్యుడు అస్తమిస్తాడో సరిగ్గా గుర్తించి జాగ్రత్తపడలేవు నువ్వు. ఇంకా కొన్నాళ్ళు అయితే వెళ్ళొచ్చు."

"సూర్యుడు లేకపోతే ఏం? ఏమవుతుంది?"

అనంతం తనకున్న పరిజ్ఞానంతో నిత్య సందేహం తీర్చే ప్రయత్నం చేశాడు. "విశ్వంలో గల కోట్లకొలదీ ఇతర నక్షత్రాలు, గ్రహాలతో పోలిస్తే, మన "స్వేచ్ఛ" చాలా చిన్నగ్రహం. ఇందులోను సగం సముద్రం నిండి ఉంది. సూర్యుడు వెలుగుతున్నంతసేపూ,తనచుట్టూ తను ప్రదక్షిణం చేసుకునే మన గ్రహం ఒక్కొక్క భాగం ఒక్కొక్క స్థాయిలో సూర్యకిరణాల వేడిని స్వీకరిస్తూ ఉంటుంది. ఒక్కొక్కచోట ఏర్పడే ఉష్ణోగ్రత ఒక్కొక్క స్థాయిలో గాలి పీడనాన్ని కలిగిస్తుంది. ఈ పీడనం తేడాలవల్లే, మన గ్రహం మీది వాతావరణంలో బలమయిన గాలి కదలిక ఏర్పడుతుంది. "దీని సహాయం వల్లనే మనం గాలిలో ఎగురగలుగుతున్నాం. మనకు రాత్రులు మూడు గంటలు సూర్యదర్శనం ఉండదుగద. సూర్యుడు లేనప్పుడు వీచే గాలిలో బలం ఉండదు. ఉష్ణం ఉండదు. అందుకనే మనం రాత్రిళ్ళు ఎగురలేము."

అర్థమయిందా అన్నట్లు చూశాడు అనం-

తం, పొడవాటి పసుపు రంగు గెడ్డంలో వేళ్ళు దూర్చి ఆడిస్తూ.

తాతయ్య ఏది చెప్పినా ఆమెకు అర్థం అవుతుంది. ఎందుకంటే ఆయన రోజూ పాఠాలు చెప్పే బడిలో ఆమె మూడు సంవత్సరాల క్రితమే చేరి, చదువుకుంటున్నది.

* * *

నిత్య మొదటిసారి తాతయ్య చేతివేళ్ళు పట్టుకుని గాలిలోకి ఎగిరిన రోజునుండీ, పన్నెండు గంటలకొక రోజు, అయిదువందల రోజులకొక సంవత్సరం చొప్పున పది సంవత్సరాలు గడిచాయి.

ఇప్పుడామె ఒక్కసారి గాలిలోకి వెళ్ళిపోయిందంటే ఆమె వేగంతో పోటీపడగల అమ్మాయిలెవరూ ఆమె వయసులో లేరనే చెప్పవచ్చును. కొన్ని గంటల్లో ఆమె కొన్ని మిలియన్ల కిలోమీటర్ల దూరం ప్రయాణం చేసి తిరిగి వస్తూ ఉంటుంది. అయినా ఆమెలో తీరని కోరిక ఒకటుంది. ఎక్కడో సుదూరంలో ఉన్న మరేదయినా గ్రహం మీద దిగితే ఎలా వుంటుంది? అక్కడి మనుషులు తమలాగా ఉంటారా? అన్నది తెలుసుకోవాలన్న కుతూహలం చాలా ఉంది ఆమెకు. కానీ 'స్వేచ్ఛ' గ్రహం మీద నివసించే మనుషుల కట్టుబాటు ప్రకారం, ఎవరయినా ఎంత దూరమయినా, ఆకాశంలో ప్రయాణించ వచ్చుగానీ, అక్కడినించే కనిపించే ఏ దృశ్యమయినా, భూభాగం అయినా, గ్రహం అయినా చూడాల్సిందే తప్ప క్రిందికి దిగరాదు. వెనుదిరిగి వచ్చి దీనిమీదే దిగాలి అని నిర్బంధం. ఈ నిర్బంధంలో అర్థంలేదని నిత్య వాదం ఆమె కొన్ని రోజులుగా, ఆ నిర్బంధాన్ని అతిక్రమించగల ఆత్మవిశ్వాసాన్ని, తన మనసులో పేర్చుకుంటూ వస్తున్నది. కానీ విషయం అక్కడే నిక్షిప్తంగా ఉండిపోయిందే తప్ప, అనంతం తాతయ్యకు గానీ, ఆమెను ప్రాణంగా ప్రేమించే స్నేహితుడు పావన్‌కి గానీ తెలియలేదు.

* * *


నిత్య కోరిక తీరగల రోజు వచ్చింది.

పావన్‌తో స్నేహం గట్టిపడింది మొదలు నిత్య ఎన్నడూ ఒంటరిగా గగన విహారానికి వెళ్ళలేదు. ఎప్పుడూ వెంట స్నేహితుడు కూడా ఉండవలసిందే!

అలాంటిదీరోజు పావన్ ఏదో ముఖ్యమయిన పనివల్ల రాలేకపోవటం, నిత్యకు గొప్ప అవకాశం అయింది. ఆవేళ సెలవు రోజు కూడా! మరొకప్పుడయితే, పావన్ వెంట ఏ సుదూర సుందర ప్రాంతానికో వెళ్ళి రోజంతా ఆనందంగా గడిపి ఉండేది. ఇవాళ అతను లేడు. అయినా ఉదయమే బయలుదేరింది.

"నీ స్నేహితుడు లేడు కదమ్మా" అని వారించబోయిన తాతయ్యకు "ఒక గంటలో తిరిగి వచ్చేస్తాలే తాతయ్యా" అని చెప్పి ఒప్పించి ఆకాశంలోకి ఎగిరిపోయింది.

రోజూ సూర్యదర్శనం అయే దిక్కుగా



'రాజశ్రీ! ఒక వేళ నాకున్న ఆస్తి అంతా పోగొట్టుకున్నా నువ్వు నన్నిలాగే ప్రేమిస్తుంటావా?" అడిగాడు లక్షాధికారి లక్ష్మయ్య.
రాజశ్రీ ఆరాధనగా అతని కళ్ళలోకి చూస్తూ "అవునండీ నా ప్రేమ ఎప్పుడూ ఇలాగే ఉంటుంది! కాపోతే మీకు దూరమయ్యాననే బాధమాత్రం అప్పుడప్పుడు కలుగుతుందనుకుంటాను!" అంది.

ప్రయాణిస్తూ ముందుకు వెళ్ళింది. ద్విగుణీకృతమయిన ఉత్సాహంతో ఆమె అలా ఎంత దూరం వెళ్ళిందో, ఎన్ని గంటలసేపు ప్రయాణించిందో ఆమెకు గుర్తు తెలియలేదు, ముందుకు వెళుతున్న కొలదీ సూర్యుని పసుపురంగు తేలిక అవుతూ వచ్చి పూర్తి తెల్లని కాంతిగా మారిపోవడం నిత్య గుర్తించింది సమయము గడుస్తున్న కొలదీ, సూర్యకిరణాల వేడి తగ్గిపోవటం గమనించి రాత్రి కాబోతున్నదేమో అనుకుంది. వెళుతున్న ఎత్తునుండీ కొద్దిగా కిందికి దిగి పరీక్షగా నేలమీదికి చూపులు సారించి చూసింది. అక్కడేదో నగరమో, ఊరో ఉన్న ఆనవాళ్ళు కనిపించాయి. ఆమెకు కావలసింది అదికాదు. తనకు కనిపిస్తున్నది 'స్వేచ్ఛ' లోనే మరొక భాగంకాదు అని కచ్చితంగా తెలిస్తే సంతోషిస్తుంది. అందుకోసం మరింత కిందికి దిగాల్సి వచ్చింది.

ఆమె కిందికి చూడబోయే లోపల ఆమె చూపులను మరొక వింత వస్తువు ఆకర్షించింది. తను వెళుతున్న ఎత్తులోనే, తన వేగంలో పదో వంతు వేగంతో గాలిలో తేలుతున్న ఆ వస్తువు, తను చిన్నప్పుడు ఆడుకున్న రబ్బరు బెలూను ఆకారంలో, అంతకు వంద రెట్ల పరిమాణంలో ఉన్నది. తన వేగం తగ్గించుకుని దాన్ని వెంబడించింది. కిందికి దిగేదాకా ఆ బెలూను ఆకారం లోపల ఒక మనిషి ఉన్నాడని, అతను తన్నే గమనిస్తున్నాడని నిత్యకు తెలియలేదు.


ం ం ం

అది అయిదు అంతస్తులతో ఒక ఎకరం ప్రదేశంలో విస్తరించి ఉన్న రాజ భవనం. మూడవ అంతస్తులోని పదహారవ గదిలో ఉన్న నిత్య కిటికీ దగ్గర నిలుచుని, కిటికీ ఊచలు పట్టుకుని బయటికి చూస్తూ ఉంది. తను ఆ గదిలో చేరి మూడు రోజులయింది. ఆమెకు ఊపిరి ఆడనట్లుగా ఉంది. తను ఇలా నిర్బంధంలో ఎందుకు ఉన్నదీ ఆమెకు అర్థం కాకుండా ఉంది. వచ్చినప్పటి నుంచీ వరుసగా జరిగిన సంఘటనలను గుర్తు చేసుకుంది నిత్య.

నేల మీద దిగగానే కుప్పగా అయిపోయిన బెలూన్ లోపల్నుంచీ తప్పించుకుని బయటికి వచ్చిన తనకు రెండంతలు ఎత్తు, అందుకు తగిన ఆకారంలో ఉన్న మనిషిని చూసి భయపడింది. కానీ అతని స్నేహపూర్వకమయిన నవ్వు, పలుకరించిన తీరు, భాష ధైర్యాన్నిచ్చాయి. కొద్దిగా ఉచ్చారణలో తేడా తప్పితే అతనిదీ తమ భాషే.

ఆశ్చర్యంగా తన రూపాన్నీ, రెక్కలనూ గమనిస్తూనే అతడు తన వివరాలు అన్నీ అడిగి తెలుసుకున్నాడు. అతని పేరు వాయుదూత అట. రోజుకు అయిదారుసార్లు బెలూన్‌లో ఆకాశంలోకి వెళ్ళి వాతావరణంలో మార్పులను గమనించి రికార్డు చేయటమే తన ఉద్యోగం అట. ఆ గ్రహం పేరు 'లోహ' అనీ, తను దిగిన ప్రదేశం, 'లోహ'ను విస్తరించి ఉన్న దేశానికి రాజధాని అనీ తెలిసి చాలా సంతోషించింది నిత్య. అక్కడ రోజుకు ఇరవై గంటల కాలం ఉంటుందని కూడా ఆమెకు వాయుదూత ద్వారానే తెలిసింది. కిందికి దిగి రెక్కలు ముడుచుకోగానే వేసుకునేందుకు తన దగ్గరే దుస్తులూ లేవు. అవీ వాయుదూతే ఇచ్చాడు. అతను రెండు అంగీలు ఇవ్వడం చూసి ఒకటి చాలన్నది నిత్య. "రెండూ అవసరం అవుతాయి వేసుకో" అని అతనందే ఆశ్చర్యపోయినా, అతను చెప్పినట్లే చేసింది. అందులో ఒకటి మెడ నుంచీ నడుం దాకా సరిపోయింది. రెండోది నడుం నుండీ పాదాల వరకూ కప్పింది.

అతను నిత్యను తన ఇంటికి తీసుకుని వెళ్ళాడు. ఆ వెళ్ళడం చాలా రహస్యంగా నిశ్శబ్దంగా జరిగింది. అంత రహస్యం



కార్టూన్ రెగ్ కార్టూన్ల పోటీలో కన్సొలేషన్ బహుమతి పొందిన కార్టూన్

ఎందుకో తనకు మరో గంటకు తెలిసి వచ్చింది. 'వాయుదూత' బల్ల మీద అయిదారు పళ్ళాలలో ఏవేవో పదార్థాలు ఉంచి తనూ కూర్చుంటూ నిత్యను భోజనం చేయమన్నాడు. భోజనానికి అంత ఆహారం ఎందుకో ఆమెకు అర్థం కాలేదు అందులో నాలుగోవంతు తాము రోజు కొక్కసారి తినటం; అతను అంతేసి ఆహారాన్ని రోజుకు మూడుసార్లు తింటామని చెప్తే అదిరిపోయింది. అన్నం అనీ, ఉడికించిన పప్పు కూరగాయలు, గుడ్లు, వేయించిన చేప ముక్కలు ఇలా ఒక్కొక్క పదార్థం పేరూ అతన్ని అడిగి తెలుసుకుంది. ఆసక్తిగా అన్నీ రుచి చూసింది. చాలా బాగున్నాయనిపించింది.

తర్వాత అతను తనకున్న రకరకాల దుస్తులు అన్నీ చూపించాడు. వాటిల్లో అన్ని రకాలు, అన్ని రంగులు ఉండగలవని ఆమెకి ఇప్పుడే తెలిసింది. అతనికి తన గురించి, చెప్తూ, అతని గురించి తను తెలుసుకుంది. వీళ్ళు తమలా స్వయంగా గాలిలో ఎగరలేక పోవటం తప్పిస్తే, అన్ని విధాలా ఇక్కడి జీవనం తమకన్నా మెరుగు అనిపించింది.

అతని మాటల్లో నాలుగైదు సార్లు 'నియంత' అన్న పదం వినటం జరిగింది. కుతూహలంగా అడిగింది, "నియంత అంటే ఎవరు?" అని. "ఈ గ్రహం మొత్తానికి సర్వాధికారి 'నియంత' మాకు తిండి, దుస్తులు, ఇల్లు అన్నీ ఆయనే ఇస్తాడు" అని అతనింకా వివరాలు చెప్పే లోపల బయట తలుపులు తట్టిన చప్పుడయింది.

చప్పుడు విని అతనెందుకో కంగారు పడటం గమనించింది నిత్య. తలుపు తీసాడు. వచ్చింది దాదాపు అతని అంతే ఎత్తూ, లావూ ఉండి, బిగుతుగా ఒంటికి అతుక్కున్నట్లు దుస్తులు వేసుకుని, చేతిలో పొడవాటి లోహపు కడ్డీలేవో పట్టుకుని ఉన్నారు.

"వాళ్ళెవరు?" అన్న తన ప్రశ్నకు అతను "సైనికులు.... నియంత సైనికులు" అని జవాబిచ్చే లోపల, వాళ్ళు 'వాయుదూత'ను తనను గురించి ప్రశ్నించటం గుర్తించింది నిత్య.

వాళ్ళు చాలా వేగంగా మాట్లాడుతుండటం వల్ల, వాళ్ళ సంభాషణ ఏమీ నిత్యకు అర్థం కాలేదు. మాటలు అయిన తర్వాత, "పద పోదాం మనం నియంత దగ్గరికి వెళ్లాలి" అన్నాడు వాయుదూత.

"ఆయనకు.... ఎలా తెలిసింది?"

"తెలియకూడదనే నిన్ను రహస్యంగా

తీసుకొచ్చింది.... లాభం లేదు.... ఆయన గొప్పవాడు. అన్నీ తెలిసిపోతాయి....నువ్వు ఈ గ్రహం మీద దిగి తప్పు చేశావేమో" అని గొణుగుతున్నట్లుగా అంటూ నిత్య చేయి పుచ్చుకుని లాక్కుని సైనికుల వెంట బయలుదేరాడు వాయుదూత.

అప్పటి నుంచీ తను ఈ రాజభవనం లోని ఈ గదిలో చేర్చబడింది. అది మొదలు రకరకాల ఆహార పదార్థాలు తినటం, దుస్తులు వేసుకోవటం, నిద్రపోవటం తప్ప తను ఏమీ చేయటం లేదు. రెండవ రోజు నిత్యను 'నియంత' మందిరంలోకి తీసుకు వెళ్లారు.

నియంతను చూడగానే నిత్యకు, తెల్లని రాతిలో చెక్కిన ఏడడుగుల విగ్రహం కదిలి వస్తున్నట్లు అనిపించింది. అతని దుస్తులు, తలమీది ఆభరణం కూడా కళ్ళు చెదిరేలా మెరిసిపోతున్నాయి. అతని రూపం, ఆకారం చూసి చాలా గొప్పగా, అందంగా ఉన్నాడని అనుకుంది. కానీ అతని చూపుల్లో తీవ్రత మాత్రం భరించలేనిదిగా ఉంది. అతనొక సేవకురాలిని పిలిచి, నిత్య వేసుకున్న దుస్తులు తీయించాడు. ఆమె రెక్కలను, శరీరం మీద ఉన్న ఈకలను ఆశ్చర్యంగా గమనించాడు. తనకు ఎగరటానికి వెళ్లేటప్పుడంతా అలా దుస్తులు తీసేయటం అలవాటే అయినా, అలా నియంత ఆజ్ఞ మేరకు దుస్తులు తీయటం, తన శరీరాన్ని ప్రదర్శించటం ఎందుకో ఎబ్బెట్టుగా అనిపించింది. అతని చూపులు తన శరీరంలో వేడిని పుట్టిస్తున్నట్లు అనుభూతి కలిగింది. మళ్ళీ దుస్తులు వేసుకుని, ఈ గది లోకి వచ్చేసిన తర్వాత కంగారు తగ్గి, ఒళ్ళు చల్లబడినట్లు తేలికగా తోచింది. అప్పటి నుంచీ ఈ భవనం లోంచి ఎప్పుడు బయట పడతానా అని ఎదురుచూస్తోంది. మళ్ళీ ఆకాశంలో ఎగిరి పోవాలని, తాతయ్య దగ్గరికి చేరుకోవాలనీ, పావన్‌తో షికారు చెయ్యాలనీ నిత్య మనసు పీకుతోంది.

నిత్య అలా కిటికీ లోంచి చూస్తూ ఉండగానే సాయంత్రం గడిచి రాత్రి అయింది. తలుపు తీసిన చప్పుడయితే వెనుదిరిగి చూసింది. వాయుదూత వచ్చాడు. సంతోషంతో అతని రెండు చేతులూ పట్టుకుని, "ఎక్కడికి పోయావు?" అని అడిగింది.

అతను జవాబేం చెప్పకుండా "ఎట్లుందిక్కడ?" అని అడిగాడు.

"బావుంది. కానీ నేను మా తాతయ్య దగ్గరికి పోవాలి. నన్నెప్పుడు వెళ్ళనిస్తారు?"

"నిన్ను 'నియంత' పెళ్ళి చేసుకోబోతున్నాడు" తల వంచుకుని చెప్పాడు వాయుదూత. ఒంటరివాడుగానే నలభయి ఏళ్ళ జీవితాన్ని గడిపిన అతనికి, నిత్యలో తల్లి, చెల్లి, ప్రియమైన స్నేహితురాలు, కూతురు అందరూ కలగలిసిపోయి ఒక రూపంగా దర్శనం అవుతున్నది. జాలితో, అభిమానంతో అతని హృదయం కరిగిపోతున్నది.

" 'పెళ్ళి' అంటే..."

"పెళ్ళంటే నీకు తెలీదా? ఒక స్త్రీ పురుషుడితో కలిసి ఉండేందుకు జరిగే ఒప్పందాన్ని మేం పెళ్ళి అంటాము."



"నువ్వలా అందంగా చూస్తుంటే ఏమనిపిస్తుందో తెలుసా?"
"ఏమనిపిస్తుంది?" సిగ్గుపడుతూ అడిగింది హేమలత
"నిన్ను ముద్దుపెట్టుకోవాలనిపిస్తుంది!" చెప్పాడతను.
"అయితే త్వరగా కానీ! ఇలా ఎక్కువ సేపు చూడటం కష్టం" అంది హేమలత.



కె.సత్యం
సమర్పించు
సుప్రా క్రియేషన్స్
ఈ చరిత్ర ఇంకెన్నాళ్ళు
దర్శకత్వం: రాజాచంద్ర
నిర్మాత: కందె వెంకట నారాయణ గుప్తా
సంగీతం: కృష్ణ చక్ర కెమెరా: చంగయ్య మాటలు: కాశీ విశ్వనాథ్

"మరి ఆయనకు నాతో ఏం పని?? ఇక్కడే తన ఇష్టమయిన వారుంటారుకదా"

"ఎందుకు లేరు? ఇప్పటికి తనకు నచ్చిన అయిదుగుర్ని పెళ్ళి చేసుకున్నాడు. నువ్వు ఆరోదానివి".

"ఛ! అదేమిటి? మాలో ఒక పురుష ఢితో ఒక స్త్రీ మాత్రమే స్నేహం చేస్తుంది. కలిసి వుంటుంది. అయినా నేనిక్కడ ఎలా వుండిపోతాను? మా గ్రహానికి వెళ్ళిపోవాలి కదా!"

"నువ్వు వెళ్ళటం లేదు. నిన్ను వెళ్ళ నివ్వరు. నియంతకు నచ్చిన స్త్రీని ఈ భవనం దాటి వెళ్ళ నివ్వరు. అసలు నేను నిన్ను చూడరావటం ఎంత కష్టం అయిందో నీకు తెలీదు."

పరిస్థితి అర్థంలయింది నిత్యకు నియంత రూపాన్ని గుర్తు తెచ్చుకుంది. అతనితో అప్పటికే అయిదుగురు స్త్రీలను చేపట్టిన మనిషితో తను ఆరోదానిగా కలిసివుండటం తలుచుకుంటే ఒళ్ళు జలదరించింది.

"వద్దు మిత్రమా! నేనిక్కడ ఉండటమే జరిగితే ఎక్కువ రోజులు బ్రతకలేను. స్వేచ్ఛలేని ఈ జీవితం, నాకు ఊపిరి ఆడ నివ్వదు. ఆకాశంలో విహరించలేని రోజు నేను బ్రతికిఉంటే వ్యర్థమే నన్నే రకంగా అయినా ఈ నిర్బంధం నుంచీ తప్పించు," అని వాయుదూతను బ్రతిమాలుకుంటున్న నిత్యకు ఏడుపు కట్టలు తెంచుకుని వచ్చే సింది.

"వద్దు ఏడవకు. ఏడ్చి అలసిపోవద్దు. ధైర్యం తెచ్చుకో. నువ్వు చేయవలసింది చాలా ఉంది. నువ్వీరాత్రి ఈ భవనం నుంచీ తప్పుకునే ఏర్పాటు చేశాను. జాగ్రత్తగా బయటపడి, హాయిగా ఎగిరిపో" అన్నాడు వాయుదూత మెల్లగా, నిత్య కన్నీళ్ళు తుడుస్తూ.


"రాత్రి బయటపడి ఏం లాభం? సూర్యుడు పుట్టిన తర్వాతగాని నేను ఎగుర లేను. పోనీ అంతవరకూ నన్ను నీ ఇంట్లో ఉంచుకో" అన్నది కొద్దిగా ధైర్యం కూడ కుంటున్నది ఆమెలో.

"నా ఇంట్లో నీకు రక్షణలేదు. బయట పడిన వెంటనే నువ్వీగ్రహాన్నుంచీ దూరంగా వెళ్ళిపోవలసిందే. నువ్వు రాత్రి ఎగరలేవని నాకు తెలుసు. అందుకే ఒక ఏర్పాటు చేశాను. నీ కోసం ఈ భవంతి పై కప్పు మీద ఒక బెలూన్ తయారుగా ఉంచాను. దాంట్లోకి వాయువు ఎలా నింపాలో, ఇంధన వాయువు సిలెండర్ల సహాయంతో ఎలా వేడెక్కించాలో, వేడెక్కిన బెలూన్ ఆకాశం లోకి ఎగిరిన తర్వాత దాన్ని ఎలా నడ పాలో, ఏ వయపు వెళ్ళాలో నీకు వివరంగా అన్ని చెప్తాను. దాని వేగం నీ వేగంతో ఎక్కడా సరితూగదు అయినా తప్పదు. నువ్వు ఎగరలేనంత సేపు దానిలో వెళ్ళు. రాత్రి గడిచి సూర్యదర్శనం అయినతర్వాత నీకు దాని అవసరం ఉండదు. హాయిగా నీ రెక్కలతో ఎగిరిపో "మనకు సమయం ఎక్కువగా లేదు. నేను త్వరగా ఎవరూ గమ నించక ముందే ఇక్కడి నుంచీ బయట పడాలి. జాగ్రత్తగా విను" అన్ని వివరాలు చెప్పటం ప్రారంభించాడు వాయుదూత.

అంతా విన్న తర్వాత "నువ్వు నాతో రావూ?" అని అడిగింది నిత్య, "నాకు నీ మాదిరి రెక్కలు లేవు కదా? నేనేం చేయ గలను. నా అవసరం నీకు లేదులే నువ్వు విహంగానివి. నేను మామూలు మనిషిని" అని మొదటిసారిగా చిరునవ్వు నవ్వాడు వాయుదూత.

ం ం ం ం

నిత్య సూక్ష్మగ్రాహి కనుక వాయు దూత చెప్పిన దంతా సులభంగా అర్థం చేసుకుంది. అర్థరాత్రి దాటిన తర్వాతగది లోంచి బయటికి చేరుకుంది వాయు దూత సూచించిన మార్గం



కార్టూనిస్ట్ కార్టూన్ల పోటీలో ఇన్స్పిరేషన్ బహుమతి పొందిన కార్టూన్

లో భవనం పై కప్పు చేరుకుంది.

బెలూన్‌లో హీలియం నింపుకుని, లోపల చేరి, గాస్ బర్నర్ వెలిగించింది. మిగతా ఉపకరణాలు, వెళ్ళ వలసిన దిక్కును, వేగాన్ని నియంత్రించే మానిటర్లను సరి చూసుకుంది. ఉష్ణోగ్రత మాపకాన్ని గురించి తీసుకోవలసిన జాగ్రత్త గుర్తుచేసుకుంది. మాపకంలో ముల్లు, ఎరుపు రంగు మార్క్ దాటి వెళ్ళేంత ఉష్ణోగ్రత పెరగ నివ్వకుండా చూసుకోవాలి. ఎందుకంటే వేగం కోసం, వేడి ఎక్కువ చేస్తూపోతే, బెలూన్ తయారు చేసిన ప్లాస్టిక్ పొరలు కరిగిపోయి, బెలూన్ మొత్తం కూలి పోగలదు. నిత్యకి జాగ్రత్తలు ఏర్పాట్లు అన్నీ చిరాకుగా వున్నాయి. ఆకాశంలో హాయిగా ఎగర గలిగి, రెక్కలు ముడుచుకుని ఇలా బెలూన్‌లో కూర్చోవటం ఆమెకేమీ నచ్చటం లేదు. అయిదునిముషాల్లో బెలూన్ భవంతి కప్పు నుంచీ ఎగిరి గాలిలో పైకి లేచింది.

అలా ఎన్ని గంటలు బెలూన్ లో ప్రయాణించిందో కానీ, బెలూన్ ప్లాస్టిక్ పొర లోంచి బయట చీకట్లు తొలిగి వెలుగు కిరణాలు కనిపించటం గుర్తించి ఆనందం పట్టలేక పోయింది. రెక్కలు విప్పుకుని బెలూన్ లోపలే వున్న చోటులోనే సర్దుకుని తయారుగా కూర్చుంది. బయటి గాలి నింపిన సిలిండరు ట్యూబు కలిసిన మాస్క్ ముఖానికి వేసుకుంది.

మొదటి సూర్యకిరణాలు కనిపించిన గంట తర్వాత నిత్య బెలూన్ నుంచీ బయట పడి, రెక్కలతో ఎగురుతూ ఆకాశ వీధిలోకి దూసుకు వెళ్ళింది. అలా తన రెక్కలతో తాను ఎగురుతూ వుంటే పోయిన ప్రాణం లేచి వచ్చినట్లుగా వుంది ఆమెకు.

కానీ బెలూన్ వదిలేసిన తర్వాత తను తమ గ్రహం వయిపు సరి అయిన మార్గం లో వెళ్ళుతున్నదీ లేనిదీ తెలుసు కోవటం కష్టం అయింది. అయినా వచ్చేటప్పుడు ఎలా వచ్చిందో తన మెదడులో రికార్డ్ అయి వుంటుందని తెలుసు. ఆ ధైర్యం తోనే ముందుకు వెళ్ళ సాగింది.

మధ్యాహ్నం అయే సరికి నిత్య వేగం బాగా పెరిగింది. కానీ తమ గ్రహం దరి దాపులకు కూడా వచ్చినట్లు అనిపించలేదు. తగినంత విశ్రాంతి లేకనేమో, నిత్యకు అలసటగా వుంది. అయినా పట్టుదలగా ఎగురుతూ వుంది.

క్రమంగా సాయంత్రం అయి సూర్యుని వెలుగు, వేడి తగ్గటం ప్రారంభమయింది. నిత్య గుండె జారి పోతున్నది. కొద్దిగా కిందికి

దిగి తను ఏ ప్రాంతంలో వున్నదీ గమనించి చూసింది. వీలయితే ఆ ప్రాంతంలో దిగి రాత్రి గడిపితే నయం అనిపించింది. మసక వెలుగులో క్రింద ఆకుపచ్చని నీళ్ళతో సముద్రం కనిపించింది. సముద్రంలో కెరటాల శబ్దం పలుచగా వినిపిస్తోంది. సముద్రంతమ గ్రహానికి సంబంధించిందే నని తెలుసు. దాంతో సంతోషంగా వున్నా, సముద్రం దాటడం ఎలా సాధ్యమవుతుందో నిత్య అర్థం కాలేదు. తనిప్పుడు ఏ మాత్రం రెక్కల్లో గాలి తగ్గించుకున్న క్రింద సముద్రంలో పడి చచ్చిపోవటం ఖాయం. సముద్రంలోని వేడినీళ్ళ వెచ్చదనం తనకింత దూరానికే తెలుస్తోంది. ఏమయితే అయిందని రెక్కల్లో గాలి పూరించుకుంటూ మరింత ఎత్తుకు ఎగిరి ముందుకు సాగింది. చల్లని సాయం కాలపు గాలికి ఎదురు నిలిచి, రెక్కలను ఆడిస్తూ దారి చేసుకుని వెళ్ళింది.

o o o o

నక్షత్రాల వెలుగులో తళతళ లాడుతున్న ఇసుక మైదానంలో ఒకచోట ఒంటరిగా కూర్చుని రోదిస్తున్నాడు అనంత. ఎవరిదో భుజం మీద చేయి పడితే చూశాడు. నిత్య స్నేహితుడు పావన్. "రా తాతయ్యా! రాత్రి అయి పోయింది గద!" అని పిలుస్తున్నాడు.


నిత్య కనిపించకుండా వెళ్ళిన రోజు నుంచీ ఆ యువకుడు ఈ వృద్ధుని అంటి పెట్టుకుని వుంటున్నాడు. అతనికి తోడుగా కొంతసేపు ఏడుస్తూ, మరి కొంతసేపు ధైర్యం చెపుతూ ఉన్నాడు.

నిరాశగా ఆకాశంలోకి చూడబోయిన అనంతం కళ్ళకి నక్షత్రాలు కనిపించలేదు. చీకట్లో తెల్లని రెక్కలు చాచి ఎగురుతూ వస్తున్న నిత్యను చూసి స్థాణువయి నిలుచుండి పోయాడు తాతయ్య.

"పావన్ అటు చూడు" అన్న మాటలు అతి కష్టం మీద ఆయన స్వరాన్ని దాటి వెలికి వచ్చాయి.

అప్పటికే పావన్ కళ్ళు కూడా ఆకాశం వయిపు తిరిగి వున్నాయి. నిత్య మెల్లగా క్రిందికి దిగుతోంది. రెండు చేతులు చాచి ఆమె క్రింద పడితే పట్టుకుందామని వెళుతున్న ఆ ఇద్దరికీ ఆమె ఆ చీకట్లో రెక్కలు విరి చేసే చలిగాలులతో పోటీ పడి ఎలా ఎగిరి వచ్చిందీ అర్థం కాలేదు. ●

రైల్వే జంక్షన్



యర్రంశెట్టి శాయి

రావ్ ఎంతోకాలం తర్వాత తనింటి కొచ్చిన చంద్రకళ అందానికి దాసుడయి ఆమెను పెళ్ళి చేసుకోవాలనుకున్నాడు.

డివిజనల్ ఆపరేటింగ్ సూపరింటెండెంట్ మహీధర్ -అలనాడు తనను కవ్వించిన-తులసిని స్టేషన్లో కలుసుకుని, తనిప్పుడు ధైర్యవంతుడినని రుజువు చేయడానికని తనింటికి తీసుకెళ్ళాడు.

ప్రమాదకరమయిన గుండెజబ్బుతో బాధపడుతున్న సుహాసినికూడా స్కూల్ ఎక్స్‌కరన్‌కి తీసుకెళ్ళింది స్వప్న. ఆమెను వెంబడించాడు భవానీ శంకర్. వైజాగ్ బీచ్‌లో ఉండగా ట్రాన్సిస్టర్‌లో తుఫాన్ హెచ్చరిక విని ఎక్స్‌కర్షన్ అర్ధాంతరంగా ముగించుకుని తిరుగు ప్రయాణం కడుతుంది స్వప్న!

స్టేషన్‌లో చిక్కుకుపోయిన ప్రయాణీకులందరికీ భోజన సదుపాయాలు చేయటానికి ఉద్యుక్తులవుతారు. స్వప్న, పిల్లలు బయలుదేరిన రైలు తుఫానులో చిక్కుకుపోయింది.

ఇక చదవండి!

తులసి ఫోన్ అందుకుని- ఎదురుగా ఉన్న రైల్వే డైరక్టరీ తీసి స్టేషన్ సూపరింటెండెంట్ ఫోన్ నంబర్‌కి డయల్ చేసింది.

రావ్ ఫోన్ అందుకున్నాడు.

"హలో డి.ఆర్.ఎమ్. రావ్ హియర్"

"హలో అక్కడ మహీధర్‌గారున్నారాండీ?" అడిగింది తులసి.

"స్టేషన్లో ఉన్నారు గానీ- ఈ రూమ్‌లో లేరు- మీరెవరు?"

తులసి ఉక్కిరిబిక్కిరయింది. ఏం చెప్పాలి. ఎవరని చెప్తే బావుంటుంది? ఫ్రెండ్ అనా? ఫ్రెండ్స్ ఇలా సైక్లోన్‌లో- తెల్లారుజామున ఫోన్లు చేస్తారా?

"హలో...." మళ్ళీ అన్నాడు రావ్.

"ఆ.... నేను.... ఆయన మిసెస్‌నండీ! ఇంటి దగ్గర్నుంచీ ఫోన్ చేస్తున్నాను-"

"అయ్‌సీ! నేనిప్పుడే మహీధర్‌ని పిలిపించి మాట్లాడిస్తాను మేడమ్! మీరు డిస్కనెక్ట్ చేసేయండి!"

ఫోన్ డిస్కనెక్ట్ చేసి తనలో తను నవ్వుకుంది. తులసి.

ఇప్పుడు మహీధర్ వచ్చి ఫోన్‌లో అచ్చం భార్యతో మాట్లాడుతున్నట్లే మాట్లాలి అందరి ఎదురుగ్గా- ఎంత బావుంటుందలా? అతని భార్యగా కొద్దిసేపు ఫోన్‌లో గడిపే అవకాశం! ఎంత రొమాంటిక్‌గా ఉంటుంది?

అయిదు నిముషాల్లో స్టేషన్ సూపరింటెండెంట్ రూమ్‌కి చేరుకున్నాడు మహీధర్.

"మహీధర్- నీ కోసం మీ మిసెస్ ఫోన్ చేశారు- మాట్లాడండి!" అన్నాడు రావ్ అతనిని చూడగానే. మహీధర్ ఉలిక్కిపడ్డాడు. అంటే తులసే ఫోన్ చేసిందా?

ఆమె తన మిసెస్ అని చెప్పిందా? లేక రావ్ అలా అనుకున్నాడా?

తన మొఖంలో ఖంగారు కనబడకుండా మానేజ్ చేశాడతను!

"మా మిసెసా? అలాగే- సరే-" అంటూ ఫోన్ తన దగ్గరకులాక్కుంటూ కుర్చీలో కూర్చున్నాడు. తులసి అన్నంత పనీ చేసింది! 'గంట లోపల రాకపోతే ఏం చేస్తానో చూడు' అంది ఇందాక.

హఠాత్తుగా రావ్ ఏదో గుర్తు కొచ్చినట్లు మహీధర్ వేపు చూశాడు.

"మహీధర్! నిన్నే మీరు- మీ మిసెస్‌కి డెలివరీ కెళ్ళి ఇంకా రాలేదని చెప్పారనుకుంటాను"

మహీధర్ ఉక్కిరిబిక్కిరయ్యాడు.

"ఆ! అవున్సార్! చెప్పాను- చెప్పాను- కానీ.... మీకు చెప్పిన కాసేపటికే ఆమె ఊరి నుంచి వచ్చేసింది-" తక్కున అబద్ధం చెప్పేశాడతను.

మహీధర్ కొంచెం వణకుకున్న చేతుల్తో ఇంటికి డయల్ చేశాడు.

"హలో...." అన్నాడతను.

"హలో శ్రీవారూ! నేను మీ శ్రీమతిని మాట్లాడుతున్నాను!"

మహీధర్ ఆమె మాటలు పక్కనే ఉన్న రావ్‌కి వినబడతాయేమో అన్న భయంతో రావ్ వేపు చూశాడు.

"తులసీ! ఎందుకు ఫోన్ చేశావ్?"

నవ్వు వినిపించింది.

"ఏమండోయ్ శ్రీవారూ! ఒక చిన్న మాట! ఇంటికోసారి వస్తారా, ఏదీ కానీ వేళ-" సన్నగా పాడిందామె.

మహీధర్‌కి ఖంగారు ఎక్కువై పోయింది.

"వ... వస్తున్నాను తులసీ! ఇంకో గం.. గం....ట.... అంతే...."రావ్ వినకుండా ఉండాలని వీలయినంత నెమ్మదిగా మాట్లాడాడతను.

ఇంకో గంటా? అసలు సంగతి ఇప్పుడు తెలిసిందిలే! ఎన్ని కబుర్లు చెప్పినా నువ్వు నిజానికి ఇంకా ఆనాటి మహీధరవే! అంటే ఎవరివో తెలుసా? పి....రి....కి....పం....ద !"

ఫోన్ డిస్కనెక్ట్ చేసిందామె కోపంగా.

"హలో- తులసీ-" అనేసి ఫోన్ పెట్టేసి గాబరాగా మళ్ళీ రావ్ వంక చూశాడతను.

"మహీధర్- మీమిసెస్ పేరు బాలత్రిపురసుందరి కదూ?" ఆలోచిస్తూ అడిగాడు రావ్. ఆఫీసర్స్ క్లబ్‌లో చాలాసార్లు మహీధర్ భార్యను చూశాడు రావ్. పరిచయం కూడా ఉంది! మహీధర్‌కి ఊపిరాడ లేదు.

"ఆ....అ....అవున్సార్! కరెక్ట్- బాలత్రిపురసుందరే!"

"మరి మీరు 'తులసీ' అంటున్నారేమిటి?"

"ఆహ్....అది....అదీ....అది ముద్దుపేరండీ! ఆమెను వాళ్ళింటి దగ్గర అలా పిలుస్తారు"

"ఎందుకు?"

"ఎందుకు? ఆ! ఎందుకంటే- అదేదో సెంటిమెంట్ సార్! ఏదో జరిగితే ఏదో పేరు పెట్టుకుంటామని మొక్కుతారు చూడండి! అలా ఏదో నాకు సరిగ్గా తెలీదు!"

"అయ్‌సీ- ఇంతకూ ఈ వేళప్పుడు ఫోన్ చేశారెందుకుట?"

"మరేం లేదు సార్- సైక్లోన్ కదా- కొంచెం భయపడుతోంది- అంతే!"

"మన జాబ్ అలాంటిది మహీధర్! ఎప్పుడెక్కడుంటామో మనకే తెలీదు!" సానుభూతితో అన్నాడు రావ్.

రాజగోపాలన్ తలుపులు తెరచుకొని లోపలకు ప్రవేశించి తనతోపాటు లోపలకు దూసుకొచ్చిన గాలినీ, వర్షాన్నీ ఆపటానికి వెంటనే మళ్ళీ తలుపులు మూసేశాడు.

"యస్ రాజగోపాలన్ ఎనీ సక్సెస్?"

యస్సార్ హోటల్ రాజేశ్వరిని కంటాక్ట్ చేశాను. అతను ఉదయం ఎనిమిదికల్లా వెయ్యి ప్లేట్ ఇడ్లీ, కాఫీ సప్లయ్ చేస్తానన్నారు. ఇక ఉడిపి హోటల్ వాళ్ళు...."

"వివరాలక్ఖర్లేదు! హోటల్ సప్లయ్స్ చెప్పండి!"

"మొత్తం అన్ని హోటల్స్ నుంచీ-అయిదువేల మందికి కాఫీ ఫలహారాలు, భోజనాలు ఏర్పాటు చేశానండీ!"

"దట్స్ గుడ్- మరి మన డిపార్ట్‌మెంటల్ కాంటీన్ సంగతేమిటి?"

"షుమారు పదివేల మందికి ఫలహారాలు. భోజనాలు తయారుచేయిస్తున్నామండీ! ఎ.సి.యస్స్ మురహరి ఆ పని మీదే ఉన్నాడు!...."

రావ్‌కి ఆందోళన చాలా వరకు తగ్గిపోయింది.

o o o o

గాలి. వర్షాల తీవ్రత మరీ ఎక్కువయిపోయింది.

తుఫాను తీరాన్ని తాకిన సమయం అది. ఆ సమయంలో తుఫానులు చాలా వరకూ క్షీణదశలో ఉంటాయ్! కానీ కొన్ని తుఫానులు తీవ్రదశలోనే ఉండి భూభాగంలోకి చొచ్చుకుపోయే కొద్దీ బలహీనపడతాయ్

వైజాగ్-విజయవాడ పాసింజెరు బండి ఆ సమయంలో చిన్నాపురం స్టేషన్ వదలి చీమలా పాకుతోంది.

ఇంజన్ డ్రైవర్ నరసింహం లోలోపల ఆందోళన పెరిగిపోతుంది. విపరీతమయిన వర్షం- ఇంజన్‌లో నిలబడటానికి కూడా కష్టమయేంత విసురుగా గాలి- తను చిన్నాపురం నుంచీ తన ట్రైన్ స్టార్ట్ చేయడం తన పొరబాటేనని తెలిసిపోయిందతనికి. కానీ అక్కడి నుంచీ స్టార్టవకపోతే సైక్లోన్ పూర్తిగా ముగిసి


అక్కడ తాగడానికి మంచినీళ్ళు కూడా దొరకవు. తమ స్టాఫ్ అయితే ఎలాగోలా మానేజ్ చేసుకోవచ్చు. కానీ చిన్న పిల్లల టూరిస్ట్ బోగీ ఒకటి తన ట్రైన్‌తో ఉంది. కేవలం ఆ పిల్లలకు ఇబ్బంది కలుగగూడదనే ట్రైన్‌ని పక్క స్టేషన్‌కి తీసుకెళ్లేందుకు నిర్ణయించుకున్నాడు.

హఠాత్తుగా విజృంభించిన గాలీ, వర్షం నరసింహాన్ని మరింత కలవరపెట్టి సాగినయ్. ఇంజన్ హెడ్‌లైట్ వెలుగులో- ముందు పది, పదిహేను గజాల దూరం వరకే రైల్వే ట్రాక్ కనపడుతోంది. ఇలాంటి భారీ వర్షాల్లో ట్రాక్ పైకి సరిగానే ఉన్నట్లు కనిపించినా ఒకోసారి కృంగిపోయేందుకు అవకాశం ఉంది. అదే అతనిని ఆందోళన కలిగిస్తున్న విషయం.

ఫైర్‌మన్ రామరాజు ఎంతో కష్టం మీద టెండర్‌లో నుంచి బొగ్గు షవల్‌తో తీసి బాయిలర్‌లో వేస్తూనే ఉన్నాడు. అంత వర్షంలోనూ, అంత గాలిలోనూ అతనికి చెమటలు పట్టేస్తునాయ్. ఎదురుగ్గా పట్టాలకు రెండువేపులా నీరు ఎగదన్ని నిలవటం చూచి నరసింహం గాబరాగా వాక్యూమ్* అప్లయ్ చేశాడు. ట్రాక్ పరిస్థితి స్వయంగా చూడందే రైలుని ముందుకి నడపడం మంచిది కాదనిపించిందతనికి.

*[నోట్ :- వాక్యూమ్ అంటే— ఇంజన్ నుంచీ, కింద ఇనుపగొట్టాలతో ఆఖరి బోగీ వరకూ కలపబడి ఉండే ఏర్పాటు. ఆ గొట్టాలలో ఇంజన్‌లోని యంత్రం ద్వారా వాక్యూమ్ సృష్టించడం జరుగుతుంది. (వాక్యూమ్ అంటే గాలి కూడా లేని పూర్తి ఖాళీ) ఆ గొట్టానికి ప్రతి బోగీలోని అలారం 'గొలుసు ద్వారా కనెక్షన్ ఉంటుంది. అత్యవసర సమయాల్లో ఎవరయినా గొలుసు లాగితే ఆ గొట్టాల్లోకి గాలి ప్రవేశించి- చక్రాలకున్న బ్రేకులను అదుముతుంది. దాంతో బండి ఆగి పోతుంది. మళ్ళీ వాక్యూమ్ సృష్టించే వరకూ బ్రేకులు వెనక్కు రావు.]

తను ఇంతకు ముందు చాలా సైక్లోన్స్‌లో బండి నడిపాడు. ట్రాక్ పరిస్థితి ఏ మాత్రం అనుమానం కలిగించినా బండిని నిలిపివేయటమే ఉత్తమమయిన మార్గం. ఒకే ఒక్కసారి తను పొరబాటు పడ్డాడు. ఆ పొరబాటు ఖరీదు ఎనిమిది ప్రాణాలు. ఆఖరి బోగీ తలక్రిందులయింది. ముప్ఫయ్ ఏళ్ళ స్త్రీ- ఆమె నలుగురు పిల్లల్లో ఇద్దరు, ఓ పెళ్ళికూతురు, ఓ ముసలయనా, ఇద్దరు బిచ్చగాళ్ళు, ఆ బండి గార్డు- ఆ రైలు ప్రమాదంతో మరణించారు. ముఖ్యంగా ఆ పసివాళ్ళు- ప్రశాంతంగా నిద్రపోతున్నట్లు ఆ బోగీ పక్కనే కిందపడి ఉండటం చూచినప్పుడు మాత్రం తనకి దుఃఖం ఆగలేదు వాళ్ళ మరణానికిగానీ, ఆ యాక్సిడెంట్‌కి గానీ పూర్తి బాధ్యుడు కాదు. అయినా తను మరింత జాగ్రత్త తీసుకుని ఉంటే, ప్రమాదం జరిగే ముందు ఇంజన్‌కి అసాధారణమయిన 'జర్క్స్' (కుదుపు) లు వచ్చినప్పుడు బండి వేగం తగ్గించి ఉన్నట్లయితే- వాళ్ళ ప్రాణాలు పోయేవి కాదేమో! తన తప్పుకి కొద్ది రోజుల తర్వాత శిక్ష అనుభవించాడు తను! ఎనిమిదేళ్ళ తన పాపను భగవంతుడు తీసుకెళ్ళిపోయాడు. ఆ తరువాత మళ్ళీ పిల్లలు కలుగలేదు. అందుకే



పిల్లలంటే తనకి ప్రాణం, ఎవరి పిల్లలయినా సరే! ఇంటి చుట్టుపక్కలున్న పిల్లలందరూ తన పిల్లలే ఇప్పుడు! అంతే కాదు. తను నడిపే పాసింజర్ బండిలో కిటికీ దగ్గర ఏ పిల్లలు కనబడినా, నిమ్మతొనలు అమ్మేవాడిని పిలిచి ఆ పిల్లలకోసం నిమ్మతొనలు తనే కొని పంపించేవాడు. ఇప్పుడీ సైక్లోన్‌లో బండి నడపడం ప్రమాదకరమని తెలిసినా- పక్క స్టేషన్‌కి ఎలాగోలా తీసుకెళ్ళాలనుకోవడం కేవలం- ఆ చిన్న పిల్లల టూరిస్ట్ బోగీ ఉండటం వల్లే! అక్కడయితే ఓ రోజంతా గడపాల్సి వచ్చినా భోజనానికీ, ఇతర సదుపాయాలకూ వారికెలాంటి ఇబ్బందీ కలుగదనే ఉద్దేశ్యంతోనే!

ఫైర్‌మన్ రామరాజు బొగ్గు వేయడం ఆపివేసి నరసింహం వంక చూశాడు ప్రశ్నార్థకంగా

"ఏమయింది బాస్?"

"ట్రాక్ వరకూ నీళ్ల వచ్చేసినయ్-" అన్నాడు నరసింహం.

"దిగి చూడమంటావా బాస్?"

నరసింహం ఓ క్షణం ఆలోచించాడు. ఆ గాలిలో ఇంజన్ దిగి నడవడం మంచిది కాదేమో అనిపించిందతనికి. ఎందుకంటే ట్రాక్ చుట్టూ నీళ్లు. పొరబాటున కాలుజారిగానీ. గట్టు కృంగిపోయిగానీ, ఆ నీళ్ళలో పడితే- ఎక్కడెంత లోతుందో ఆ గాలి వేగానికి తట్టుకుంటూ మళ్ళీ పైకి రాగలడో లేదో తెలీదు. అలా అనెప్పి ఊరుకోడానికి కూడా వీల్లేదు. ఏదొకటి చేయాలి. ఎలాగోలా రైలు ముందు స్టేషన్‌కి తీసుకెళ్ళాలి- వెనుక బోగీలో నిద్రపోతున్న పసివాళ్ళను క్షేమంగా పక్క స్టేషన్‌కి తీసుకెళ్ళాలి!

తుఫాను గాలి శబ్దం భయంకరంగా మారిపోతోంది క్షణక్షణానికి!

రామరాజుకి ధైర్యం పాళ్ళు ఎక్కువ! అతని మీద ఫైటింగ్ సినిమాలు, డిటెక్టివ్ నవలల ప్రాబల్యం ఎక్కువ! అంచేతే నరసింహాన్ని 'బాస్' అని పిలుస్తుంటాడు.

"గంగులూ. నువ్వూ- ఇద్దరూ చూచి రండి!"

సెకండ్ ఫైర్‌మన్ గంగులూ, రామరాజూ ఇద్దరూ షవల్, టార్చిలైట్ తీసుకుని ఇంజన్ దిగారు.

"జాగ్రత్త చేతులు పట్టుకుని నడవండి!"

"ఇద్దరూ దిగి షవల్‌తో నీళ్ళల్లో మునిగిన రైలు కట్టను పరీక్షిస్తూ ముందుకి నడవసాగారు. వంద గజాల దూరం నడవడానికి అరగంట పట్టింది వారికి. వర్షపు నీళ్ళు నిలచి పోవడంవల్ల ఆ నీరు పట్టాల వరకూ వచ్చింది గానీ, నీళ్ళల్లో ఫోర్స్ గానీ. కట్టను కోసివేయడం గానీ ఏమీ జరగలేదు. వెనక్కు తిరిగి ఇంజన్ దగ్గర కొచ్చారు వాళ్ళు.

"ట్రాక్ బాగానే ఉంది బాస్! బ్రిడ్జి వరకూ ఈజీగా వెళ్ళిపోవచ్చు! బ్రిడ్జి దగ్గర మాత్రం ఆగి ఓసారి బ్రిడ్జి పరిస్థితి చూచుకుంటే చాలు-"

నరసింహం తృప్తిపడ్డాడు.

బండి నెమ్మదిగా కదిలింది మళ్ళీ.

అక్కడి నుంచీ డౌన్ గ్రేడియంట్ ప్రారంభమవుతుంది. అంటే క్రమేపీ నేల బాగా పల్లమవుతుందన్న మాట!

అంచేత ఆటోమేటిగ్గా రైలు వేగం పెరిగిపోతుంది.

నరసింహం ముందు నుంచే బ్రేక్స్ అప్లయ్‌చేస్తూ నెమ్మదిగా వెళ్లేట్లు కంట్రోల్ చేస్తున్నాడు.

రెయిన్ కోటు లోపలకు కూడా వర్షపు నీళ్ళు నెమ్మదిగా యింకుతున్నాయ్.

గంగులూ, రామరాజయితే పూర్తిగా స్నానం చేసినట్లు తడిసిపోయారు, అందుకే స్టీమ్ ఇంజన్లని తిట్టుకుంటూంటారు వాళ్ళు.

పల్లపు ప్రాంతం మధ్యలోకొచ్చేసింది రైలు.

హఠాత్తుగా ఇంజన్ హెడ్‌లైట్స్ వెల్తురులో పాతిక గజాల దూరంలో ట్రాక్ మీద నీళ్ళు ప్రవహించడం గమనించాడు నరసింహం.

మళ్ళీ వాక్యూమ్ అప్లయ్ చేసి బండిని ఆపేశాడు.

"బుడమేరు పొంగిందా. వర్షపు నీళ్ళా?" అనుమానంగా అడిగాడతను.

"ఏమో బాస్! ఇంత కాలం ఈ సెక్షన్‌లో వర్క్ చేస్తున్నాంగానీ ఎప్పుడూ ఇలా ట్రాక్ మీద నీళ్ళు ప్రవహించ లేదు-" ఆశ్చర్యపోతూ అన్నాడు రామరాజు.

"ఈ వర్షానికి నీళ్ళు క్రమేపీ పెరుగుతాయేగానీ తగ్గవు" అన్నాడు గంగులు.

నరసింహానికేం చేయటానికీ తోచడం లేదు.

బ్రిడ్జి ఇంకో అయిదారు వందల గజాల దూరంలోనే ఉంటుంది. ఒకవేళ

బుడమేరు పొంగి నీరు అలా ప్రవహించడం లేదు కదా! అతని గుండె వేగంగా కొట్టుకుంది. అదే జరిగేట్లయితే వరద నీరు తగ్గటానికి చాలా టైము పడుతుంది. ఆ తరువాతయినా బ్రిడ్జి పరిస్థితి ఎలా ఉంటుందో—

"బాస్ ఓ పని చేద్దామా?" అడిగాడు రామరాజు.

"ఏమిటది?"

"బండి - వెనక్కు తీసుకెళ్ళిపోదాం—"

నరసింహం చిరాకుపడ్డాడు.

"నీకేం మతి పోలేదు కదా! డబల్ లైన్ సెక్షన్‌లో రైలు వెనక్కు నడుపుతారా ఎక్కడయినా- అట్నుంచీ ఇంకో రైలు వదిలిందంటే కొంపలు మునుగుతాయ్. అదివరకు సైక్లోన్‌లో జరిగిన జనతా ఎక్స్‌ప్రెస్ యాక్సిడెంట్ సంగతి మర్చిపోయావా?"

రామరాజు మాట్లాడ లేదు.

స్టేషన్ మాస్టర్ పర్మిషన్ ఉంటేనేగానీ రైలుని వెనక్కు నడపకూడదని రూల్స్‌లో స్పష్టంగా ఉంది. పర్మిషన్ కావాలంటే మళ్ళీ చిన్నాపురం స్టేషన్‌కి ఎవరయినా నడిచి వెళ్ళి పర్మిషన్ తీసుకురావాలి!

ఈ సైక్లోన్‌లో అంత దూరం నడవటం ఇంచుమించుగా అసాధ్యమే!

హఠాత్తుగా గంగులు కేకవేశాడు.

"సార్! మన ఇంజన్ ముందు కూడా ట్రాక్ మునిగిపోయింది!"

నరసింహం, రామరాజు ఉలిక్కిపడి హెడ్‌లైట్ వెలుగులోకి చూశారు.

ఇప్పుడు ఇంజన్ నిలబడ్డ చోట కూడా పట్టాల మీదకు నీళ్ళు వచ్చేసినయ్. అంటే పావు గంటలో పాతిక గజాల ప్రాంతాన్ని ముంచివేసినయ్ నీళ్ళు.

"అనుమానం లేదు బాస్! ఇది బుడమేరు వరదే! లేపోతే ఇంత త్వరగా ముంచుకురాదు" అన్నాడు రామరాజు.

నరసింహానికి గుండెల్లో దడ ప్రారంభమయింది.

"ఏమయితే అయింది బాస్! బండిని వెనక్కు పోనిద్దాం!" అన్నాడు రామ



"బాయ్స్ హాస్టల్, గర్ల్స్ హాస్టల్ ఎదురెదురుగ్గా ఉన్నాయ్. ఓ రోజు రూమ్ నెంబర్ ఫర్టీసిక్స్‌కి ఓ ఉత్తరం వచ్చింది అమ్మాయిల హాస్టల్‌నుంచి.

"అయ్యా! మీ పేరేమిటో తెలీదుగానీ మీ రూమ్ కిటికీకి కర్టెన్లు తగిలించండి! ఎందుకంటే మాకు "ఎనాటమీ" కోర్స్ చదవటం ఇష్టంలేదు!"

రూమ్‌లోని కుర్రాళ్ళు వెంటనే ఎదురుగ్గా ఉన్న ఆడపిల్లల రూమ్‌కి జవాబు రాశారు.

"అమ్మాయిలూ! ఈ కోర్స్ ఆప్షనల్! కంపల్సరీకాదు!"

రాజు మళ్ళీ.

"అంతేనంటావా?" ఆలోచిస్తూ అన్నాడతను.

ఆఖరి బోగీ టూరిస్ట్ బోగీ! అందులోనే స్కూలు పిల్లలున్నారు. ఒక వేళ వెనక్కి పోనిస్తే- అటు నుంచీ మరో బండి బయల్దేరితే- ప్రమాదం జరిగేది ఆ పిల్లలకే- చూస్తూ చూస్తూ అంత రిస్క్ తీసుకోవటం ఎలా?

ఎటూ తోచటం లేదతనికి. చివరకు వెనక్కి నడపడమే మంచిదనిపించిందతనికి. లేపోతే ఈ వరద ఉధృతం ఎలా ఉంటుందో ఊహించడం కష్టం!

"ఏయ్ చేయి పట్టుకో" గాలి హోరులో అస్పష్టంగా—

ఇంజన్‌కి పక్కనే కేక వినిపించి అటువేపు చూశాడు నరసింహం. గార్డ్ ప్రభాకర్ రెయిన్‌కోట్‌తో కింద నిలబడి ఉన్నాడు.

"చెయ్ అందించవయ్యా- చూస్తావేమిటి?" అరచాడతను.

నరసింహం, రామరాజు కలసి చెరో చేయీ అందించగానే ఇంజన్‌లోకి ఎక్కాడతను.

ఆయాసంతో ఒగరుస్తున్నాడు ప్రభాకర్, అతని ముఖం మీద నుంచీ వర్షపు నీళ్ళు కిందికి జారిపోతున్నయ్.

"బండి వెనుకంతా నీళ్ళు ట్రాక్ పైకి వచ్చేశాయ్. పొరపాటున వెనుకకు నడుపుతావేమోనని చెప్పడానికొచ్చాను..."

నరసింహానికి అర్థం అయిపోయింది.

తమ బండి వరదలో ఇరుక్కుపోయింది. వెనక్కూ, ముందుకూ కూడా కదలటానికి వీల్లేదిక!

టైము చూచుకున్నాడతను. అయిదవతోంది. అయినా చీకట్లు విచ్చుకోవడం లేదు. వెల్తురు కనిపించడం లేదు. అర్ధరాత్రి లాగానే ఉంది. ఉండుండి ఇంజన్‌లో అటు నుంచి ఇటు- వర్షం యదేచ్ఛగా గాలితోపాటు ప్రయాణం చేస్తోంది.

"ప్రభాకరం గారూ! అదివరకోసారి ఇలాగే బుడమేరు వరదలో ట్రాక్ మొత్తం కొట్టుకుపోయింది కదూ?"

"అవును!"

"మీరు ఫీల్డ్ టెలిఫోన్‌లో* కంట్రోలర్‌తో మాట్లాడ్డానికి ప్రయత్నిస్తే మంచిది. మన బండి ఇలా వరదలో ఇరుక్కుందని తెలుస్తే మనకేమయినా సహాయం దొరుకుతుందేమో!"

ప్రభాకర్ చిన్నగా నవ్వాడు.

*[ఫీల్డ్ టెలిఫోన్ అనేది ప్రతి పాసింజెర్ గార్డ్ దగ్గరా ఉండే పరికరం. ప్రమాదాల్లోగానీ, మరో అసాధారణమయిన పరిస్థితిలో ఇరుక్కున్నప్పుడు గార్డ్ ఫీల్డ్ టెలిఫోన్‌ని పట్టాల పక్కనే ఉండే టెలిగ్రాఫ్ తీగలతో కంట్రోల్ ఫోన్ తీగకు కనెక్ట్ చేసి కంట్రోలర్‌తో మాట్లాడగలుగుతాడు]



"రాత బావుంటే మంగలెందుకన్నట్లుంది నీ వ్యవహారం! ఫోన్‌లన్నీ సరిగ్గా ఉంటే మన బండి లైన్ క్లియర్ లేకుండా ఎందుకు బయల్దేరుతుంది?"

"మరేమిటి చేయడం?"

"దేవుడి మీద భారం వేయటమే!"

నరసింహం గుండెలో భయం, దిగులు చిక్కబడిపోతున్నయ్.

హఠాత్తుగా రామరాజు గట్టిగా అరచాడు.

"బాస్- ఇటా! నీళ్ళ మట్టం చూడు ఎలా పెరిగిపోతోందో?"

నీళ్ళల్లోకి టార్చిలైట్ వేసి చూస్తున్నాడతను.

నరసింహం, ప్రభాకరం ఇద్దరూ అటుప్రక్కకు నడిచి ఇంజన్‌లో నుంచి కిందకు చూశారు. నీటి మట్టం పెరిగి ఇంజన్ చక్రాలు సగం వరకూ మునిగాయ్ ఇప్పుడు.

"మైగాడ్- ఎంత ఫాస్ట్‌గా పెరిగిపోతున్నాయో చూడు-" అన్నాడు ప్రభాకరం.

ఈసారి ఎవ్వరూ మాట్లాడలేదు. అందరికీ తమ భార్యాబిడ్డలు గుర్తుకొచ్చారు.

"తమ ప్రాణాలకేమీ అపాయం కలుగదు గదా?" అందరి మనస్సుల్లోనూ ఇదే ఆలోచన.

o o o o

భయంకరంగా వీస్తోన్న గాలీ కుండపోతగా కురుస్తోన్న వర్షం శబ్దాలకు స్వప్నకు మెలకువ వచ్చేసింది.

నైట్ బల్బ్ కాంతిలో టైమ్ చూసుకుందామె.

అయిదున్నర-

అంటే ఇంకో అరగంటలో తెల్లారిపోతుంది.

ఈ సైక్లోన్ ఇంత త్వరగా ముంచుకొస్తుందని తను అనుకోలేదు. తమ ఊరు చేరుకున్నాక ఏం జరిగినా ఫరవాలేదనుకుంది- కానీ- పిల్లలందరూ దుప్పట్లు కప్పుకుని గాఢ నిద్రలో ఉన్నారు.

పక్క బెర్త్ మీదున్న సుహాసిని వేపు చూసింది స్వప్న.

చలికి ముడుచుకుని పడుకుందామె

రైలెక్కడో ఆగిపోయి ఉందని తెలుస్తూనే ఉంది. ఎక్కడ ఆగిందో, ఎంత సేపటినుంచీ ఆగిపోయిఉందో తెలీదు.

బోగీలో పిల్లలందరూ సరిగ్గా దుప్పట్లు కప్పుకున్నారో లేదో చూడాలనిపించిందామెకి.

బెర్తు మీదనుంచి లేచి చెప్పులు తొడగడానికని కాళ్ళు కింద పెట్టింది అంతే! గుండెలు ఝల్లుమన్నయ్.

పాదాలు మునిగేంతలోతున నీళ్ళు!- చల్లగా- ఐస్‌లాగా- ఛటుక్కున కాళ్ళు బెర్తుమీదకు లాగేసుకుని కింద చూసిందామె.

నీళ్ళు ఆ గుడ్డి కాంతిలోనే మిలమిల మెరుస్తున్నయ్.

ఎలా వచ్చాయి ఇన్ని నీళ్ళు? వర్షపు నీళ్ళా?- వర్షపు నీళ్ళయితే ఇంతలోతున ఎలా నిలుస్తాయ్? తలుపు సందుల్లోనుంచి కిందకు జారిపోవాలి కదా!

ఏమీ తెలీటం లేదామెకి.

మూలకు జరిగి కిటికీ షట్టర్ పైకెత్తి అద్దంలోనుంచి బయటకు చూసింది. అంతా చీకటి- ఏమీ కనిపించటం లేదు.

"ఓ! మైగాడ్!" అంటూ రేనీ సిస్టర్ పక్క కంపార్ట్‌మెంట్‌నుంచీ గట్టిగా అరవడం విని ఉలిక్కిపడింది స్వప్న.

చప్పున బెర్త్ దిగి నీళ్ళల్లో నడుస్తూ రేనీ సిస్టర్ దగ్గరకెళ్ళిందామె.

రేనీ సిస్టర్ బెర్త్ దిగి కిందనిలబడి ఉంది. ఆమె ముఖంలో భయాందోళనలు స్పష్టంగా కనబడుతున్నయ్.

"స్వప్నా! వేర్ ఫ్రమ్ దిస్ వాటర్ ఈజ్ కమింగ్?' అడిగిందామె గాబరాగా.

"నేనూ అదే ఆలోచిస్తున్నాను సిస్టర్! నాకూ ఏమీ అర్థం కావటంలేదు-"

ఇద్దరూ బెర్త్‌మీద కూర్చుని వుడెన్ షట్టర్ పైకెత్తి అద్దంలోనుంచి పరీక్షగా బయటకు చూడసాగారు. కానీ బయట ఏమీ కనిపించటంలేదింకా! అద్దం బయట నుంచీ వర్షపు నీళ్ళు జలపాతంలా కిందకు పడటం తెలుస్తోంది.

"వెరీసివియర్ సైక్లోన్- అయ్ థింక్" అంది రేనీ సిస్టర్, విపరీతమయిన శబ్దంతో వీస్తోన్న గాలి హోరుమంటూ

"నేనూ అదే అనుకుంటున్నాను-" అంది స్వప్న. ఇద్దరూ మౌనంగా బయటకు చూస్తూండిపోయారు. మరికాసేపటికి కొంచెం కొంచెంగా చీకట్లు విచ్చుకున్నయ్.

అద్దాల్లోనుంచి అస్పష్టంగా, బయటి వాతావరణం కనిపించసాగింది.

చుట్టూ సముద్రంలా కనబడుతున్న నీళ్ళను ముందు రేనీ సిస్టర్ చూసింది.

"మైగాడ్! వుయార్ ఫినిష్డ్-" అందామె వణుకుతున్న స్వరంతో

స్వప్న ఆ దృశ్యం చూసి నిశ్చేష్టురాలయింది. రైలు సగం వరకూ నీటిలో మునిగి ఉన్న సంగతి అప్పుడు తెలిసిందామెకు. మెదడు, శరీరం మొద్దుబారిపోయినట్లయింది. ఏమీ ఆలోచించలేక పోతోంది. ఏమీ మాట్లాడలేక పోతోంది! భయం, దిగులు, బాధ- దుఃఖం అన్నీ మిళితమయి మనసుని కెలచివేస్తున్నయ్.

కొద్ది క్షణాలు మౌనంగా ఉండిపోయారిద్దరూ.

"సిస్టర్! అసలేం జరిగిందో అర్థంకావటంలేదు. మన ట్రైన్ కేమయినా ప్రమాదం జరిగిందా?- లేపోతే ఇంత పెద్ద నీటి ప్రవాహం మధ్య ఎలా ఇరుక్కుపోతాము?"

"లెటజ్ సీ అవుట్ సైడ్...." అంది రేనీ సిస్టర్.

స్వప్న తలుపు తెరచి బయటకు చూడ్డానికని లేచినిలబడి "సిస్టర్" అంటూ గాబరాగా పిలచింది.

"కింద నీళ్ళు చూడండి! ఇందాకటి కంటె ఇంకా పెరగలేదూ?"

రేనీ సిస్టర్ తనూ నీళ్ళల్లో నిలబడి భయంగా చూసింది

పాదాలపైన మరో రెండంగుళాల వరకూ నీటి మట్టం పెరిగింది.

ఇద్దరి మొఖాలూ వాలిపోయాయ్.

రేనీ సిస్టర్ అప్రయత్నంగా ప్రార్థన ప్రారంభించింది.

స్వప్న తలుపు బోల్ట్ తీసి కొంచెం తెరచేసరికి గాలి విపరీతమయిన శక్తితో లోపలకు తోసివేసింది. స్వప్న వెనక్కు పడబోయి, బాలెన్స్ చేసుకుని తలుపు వదిలేసింది. పెద్ద శబ్దంతో తలుపు వెనుకకు కొట్టుకుని బార్లా తెరచుకుంది. దానితో పాటు వర్షం విరుచుకుపడింది.

స్వప్న పూర్తిగా తడిసిపోయింది.


నెమ్మదిగా ముందుకి నడిచి మెట్లదగ్గరున్న బ్రాకెట్స్ రెండు చేతులతో గట్టిగా పట్టుకుని బయటకు తొంగి చూసిందామె.

బార్వతీశం బార్‌లో విచారంగా కూర్చుని ఉన్నాడు. ఈలోగా అతని ఫ్రెండ్ బీర్‌కుమార్ వచ్చి "ఏమిటి సంగతి అలా వున్నావ్?" అంటూ ఆప్యాయంగా పలకరించాడు.

"నేను వెధవలవాట్లు మానకపోతే మా ఆవిడ నన్ను వదిలేసి వెళ్ళిపోతానని ఫైనల్ వార్నింగిచ్చేసింది!" ఇంకా కృంగిపోతూ అన్నాడు బార్వతీశం.

"వెరీబాడ్!" అన్నాడు బీర్‌కుమార్ సానుభూతితో.

"అవును! ఇకనుంచీ ఆమె లేకుండా గడపాలంటే చాలా ఇదిగా ఉంది-" అన్నాడు బార్వతీశం ఇంకొంచెం దిగులుగా.



ఎటుచూసినా నీళ్ళు- చూపు పరిధిని ఎక్కడికక్కడే పరిమితం చేసేస్తోంది వర్షం! భయంకరంగా- గడ్డిపోచల్లా- ఊగిపోతున్న చెట్లు- మధ్యలో రైలు-

ఆమె కేమీ అర్థం కావటం లేదు. ఏం జరిగిందో, ఈ నీళ్ళల్లో రైలెలా ఇరుక్కుపోయిందో తెలీదు. అయితే ఒకటి మాత్రం స్పష్టంగా తెలుస్తోంది. తామందరి ప్రాణాలకూ ఏ క్షణంలోనయినా ముప్పు కలుగవచ్చు-

అంతవరకూ ఉన్న కొద్దిపాటి ధైర్యం కూడా సన్నగిలిపోయిందామెకి.

సరిగ్గా అప్పుడే పక్క బోగీలోనుంచి తమ బోగీలోకి రావడం కోసం కాళ్ళు చేతులూ చాచి బ్రాకెట్ అందుకున్నాడు భవానీశంకర్.

అతన్ని చూడగానే పోయిన ప్రాణాలు తిరిగివచ్చినట్లనిపించిందామెకి.

★ ★ ★

చిన్నాపురం ఏఎస్సెమ్ రామ్మోహన్‌కి ఆ రైలు చిన్నాపురం వదిలిన క్షణం నుంచీ అశాంతిగానే ఉంది. మధ్యలో బుడమేరు బ్రిడ్జి పరిస్థితి ఎలావుందో అన్న అనుమానం అతనిని సతమతం చేస్తోంది. వచ్చే 48 గంటల్లో సైక్లోనిక్ వెదర్ ఉంటుందన్న వెదర్ వార్నింగ్ మెసేజ్ వచ్చిన దగ్గర్నుంచీ ట్రాక్ పెట్రోలింగ్ ఏర్పాటు చేశారు. ఉదయం నుంచీ గాంగ్‌మన్ రెండు స్టేషన్లమధ్యా తిరుగుతూ బ్రిడ్జిని కనిపెడుతూనే ఉన్నారు- కానీ సైక్లోన్ ఉధృతమయేసరికి పెట్రోల్‌మన్ తిరిగి వచ్చేశాడు. అదే తనకు ఆందోళన కలిగిస్తున్న విషయం.

కరెంట్ పోవటంవల్ల వెలిగించిన టేబుల్ దీపం గాలికి రెపరెపలాడుతోంది.

కంట్రోల్ ఫోన్ తీసి చెవిదగ్గర పెట్టుకున్నాడతను. నిశ్శబ్దంగా ఉందది. ఎవరి గొంతూ వినిపించటంలేదు.

"హలో" అన్నాడతను- ఇంకెవరయినా ఫోన్ మీద ఉన్నారేమోనని.

జవాబు రాలేదు.

తిరిగి ఫోన్ టేబుల్ మీద పెట్టేశాడు.

"మా బండికి చిన్నపిల్లల టూరిస్ట్ బోగీ ఒకటి తగిలించారు గురూ! అన్న గార్డు ప్రభాకరం మాటలే గుర్తుకొస్తున్నాయతనికి ఉండుండి. అసహనంగా లేచి కిటికీ దగ్గరకెళ్ళి అద్దాల్లోనుంచి బయటకు చూశాడు. అప్పుడే చీకట్లు కొంచెం కొంచెంగా విచ్చుకుంటున్నయ్ రోజూ ఆ కిటికీలోనుంచి స్పష్టంగా కనిపించే నేషనల్ హైవే- దానికొక్కంచెం దూరంలో ఉన్న కొండ ఇప్పుడు అసలు కనిపించటం లేదు. కొండమీదున్న వైర్‌లెస్ స్టేషన్‌లో లైట్లు లేవివాళ! అంచేత అదీ కనిపించటం లెదు.

మళ్ళీ వెనక్కి తిరిగి వచ్చి కుర్చీలో కూర్చుని కంట్రోల్ ఫోన్ తీసి చెవి దగ్గర పెట్టుకున్నాడు. చిన్న స్టేషన్లలో పనిచేసే ఏఎస్సెమ్‌లకు కంట్రోల్ ఫోన్ ఓ పెద్ద టైం పాస్! ఆ ఫోన్ చెడిపోతే- వాళ్ళకింక ఏమీ తోచదు. పిచ్చెక్కినట్లయిపోతుంది.

"హలో- చిన్నాపురం!" అన్నాడు మరోసారి ఫోన్‌లో.

★ ★ ★

స్వప్న లోపలకు జరగగానే భవానీశంకర్ ఆ బోగి లోపలికొచ్చి రెండు చేతులతో బలంగా తలుపు మూసివేసి బోల్ట్ చేసేశాడు. అతని తల మీద నుంచి వర్షపు నీళ్ళు చుక్కలు చుక్కలుగా కారుతున్నయ్. రేనీ సిస్టర్ అతన్ని చూసే సరికి ఆనందంతో పొంగిపోయింది.

"అయ్ థింక్- గాడ్ హేజ్ సెంట్ యూ" అంది ఆప్యాయంగా చూస్తూ.

భవానీశంకర్ చిరునవ్వు నవ్వాడు.

"మన ట్రెయిన్ వరదలో చిక్కుపడిపోయింది మేడమ్! అయినా గాభరా పడాల్సిన పని లేదు. అయ్ థింక్ వుయ్ కెన్ మేనేజ్ టు సర్వైవ్! బై ది బై మన లిటిల్ జయంట్స్ నిద్ర లేచారా స్వప్నాజీ!"

"లేదు" అంది స్వప్న.

"అయ్యయ్యో! ఈ అద్భుతమయిన థ్రిల్ వాళ్ళనుభవించాలి మేడమ్! పదండి లేపేద్దాం వాళ్ళను. ఇంకో చిన్న విషయం- ఏ పరిస్థితిలోనూ మీరు వాళ్ళను గాభరా పెట్టకండి! ఇక నుంచీ ప్రతి క్షణం వాళ్ళు ఆనందం పొందాలి! ఆఖరికి- అందరూ ఈ నీళ్ళల్లో మునిగి చనిపోతున్నా సరే! హేపీగా ఉండాలి!" అంటూ లోపలకు నడిచి నిద్రపోతున్న పిల్లల్ని తట్టి లేపుతూ గట్టిగా పాడసాగాడతను.

-రింగా రింగా రోజెస్
పాకెట్ ఫుల్లాఫ్ రోజెస్
అష్షా బుష్షా ఆల్ ఫాల్ డౌన్
రింగా రింగా రోజెస్-

మరు క్షణంలో. పిల్లలంతా బెర్తుల మీద లేచి కూర్చున్నారు కళ్ళు నులుము కుంటూ. కొంత మంది నిద్ర కళ్ళతోనే ఆ పాట కోరస్ పాడసాగారు.

కమాన్ చిల్డ్రెన్! త్వరగా దిగండి! ఇక్కడ నీళ్ళు చూశారా- ఎంత బావున్నాయో! త్వరగా లేవండి! కాగితం పడవలు చేసి వదుల్దాం! మీకు పడవలు చేయటం వచ్చా! రాపోతే స్వప్నా టీచర్ నడగండి!"


మరు క్షణంలో పిల్లలంతా బెర్త్ మీద నుంచి కిందకు దిగి నీళ్ళల్లో నిలబడ్డారు ఉత్సాహంగా.

బోగీలో అంతా నవ్వులు. కేరింతాలు, కేకలతో నిండిపోయింది. కొంత మంది నీళ్ళల్లో అటూ ఇటూ పరుగులు పెట్టసాగారు సరదాగా!

హల్లో సుహాసినీ! కమాన్ డార్లింగ్! నువ్వు కూడా పరుగెత్తమ్మా! మనం నీళ్ళల్లో దిగినా, తడిసినా కోప్పడ్డానికి ఇక్కడ మన మమ్మీ, డాడీలు లేరు కదా! అంచేత- నీళ్ళల్లో తెగ ఆడుకోడానికి ఇదే ఛాన్స్ అన్న మాట!...." ఆమెను ఎత్తు కుని నీళ్ళల్లో దింపబోయాడతను.

కానీ సుహాసిని నీళ్ళల్లోకి దిగడానికి ఇష్టపడలేదు.

వాటీజ్ ది మేటర్ డియర్! భయమేస్తోందా?" నవ్వుతూ అడిగాడు భవానీ



శంకర్.

"కాదంకుల్! మా మమ్మీ- నన్నెప్పుడూ నీళ్ళల్లో దిగవద్దంది. దిగుతే నాకు జ్వరం వస్తుందిట–" అంది దిగులుగా.

స్వప్న చప్పున భవానీశంకర్ దగ్గరకొచ్చింది.

"సుహాసినిని నీళ్ళలో దిగనీకండి! ఆమె హెల్త్ మంచిది కాదు" అంది కలవరపాటుతో.

భవానీశంకర్ ఆశ్చర్యంగా చూశాడామె వేపు.

"చాలా తమాషాగా ఉంది స్వప్నాజీ! పిల్లలు నీళ్ళల్లో ఆడితే ఆరోగ్యం పాడవుతుందనే ఏకైక టీచర్ మీరే కనిపించారు నాకు. ఒకవేళ ఈ పాపకేమైనా ఎబ్‌నార్మల్ ...."

"అవును! సుహాసిని హార్ట్ పేషెంట్...."

భవానీశంకర్‌కి అర్థమయింది.

"ఓ! సారీ స్వప్నాజీ! - ఓ.కే. సుహాసినీ - నువ్విక్కడే కూర్చుని కిటికీలో నుంచి చూస్తూండు. నేను బయట నీళ్ళల్లోకి దూకి ఈత కొడుతూ నీ కిటికీ దగ్గర కొస్తాను. అప్పుడు నువ్వు ఈ అద్దంలో నుంచి నాకో స్వీట్ కిస్ ఇవ్వాలన్న మాట! సరేనా?"

సుహాసిని కళ్ళల్లో మెరుపు కనిపించింది.

"ఊ!" అంది వుత్సాహంగా.

స్వప్న ఉలిక్కిపడింది.

"ఈ గాలీ, వర్షంలో ఈత కొడతారా?" గాబరాగా అడిగిందామె.

అతను స్వప్న కళ్ళల్లోకి చూసి నవ్వాడు.

"మీ అంత అందమయిన అమ్మాయి - నా గురించి ఇలా గాబరా పడటం

[illegible]
నేను జీవితాంతం ఇలా సైక్లోన్‌లో – వరద నీళ్ళల్లో ఈదుతూంటానని హామీ ఇస్తున్నాను. అసలు సంగతేమిటంటే నేను – ఎలాగోలా తంటాలు పడి ఇంజన్ డ్రైవర్ దగ్గరకు చేరుకోవాలి! పరిస్థితేమిటో తెలుసుకుంటేగానీ – తరువాతి కార్యక్రమం చేపట్టటానికి వీలుండదు- ఓ.కే. చిల్డ్రన్! అందరూ కళ్ళుమూసి భగవంతుని ప్రార్థించండి! భవానీశంకర్ అంకుల్ క్షేమంగా నీళ్ళల్లో మునిగిపోకుండా ఈత కొట్టాలని-"

పిల్లలందరూ కిటికీ అద్దాల దగ్గర అతను నీళ్ళల్లో దూకే సాహసాన్ని చూడ్డానికని మూగిపోయారు

సుహాసిని అందరి కంటే ఉత్సాహంగా; ఆనందంగా కిటికీలో నుంచి సుడులు తిరుగుతూ ప్రవహిస్తోన్న నీటిని చూస్తోంది.

భవానీశంకర్ తలుపు బోల్ట్ తీసి నీళ్ళల్లోకి ధనేల్ మంటూ దూకాడు.

అతను నీళ్ళల్లో మునిగి పూర్తిగా కనబడకుండా పోయేసరికి పిల్లలందరూ భయభ్రాంతులయిపోయారు. అందరి మొఖాల్లోనూ ఆందోళన, కలవరపాటు. ఒకరిద్దరు పిల్లలు ఏడుపు ముఖం పెట్టారు.

కానీ మరు క్షణంలో కిటికీకి అతి సమీపంగా నీళ్ళల్లోనుంచి పైకి వచ్చాడతను.


అందరూ ఆనందంతో కేకలేస్తూ చేతులూపసాగారు. భవానీశంకర్ ఈదుకుంటూ కిటికీ దగ్గరకొచ్చి సుహాసిని ఉన్న చోట కిటికీ అద్దానికి తన బుగ్గ ఆనించి సుహాసినికి ముద్దు పెట్టుకోమని సైగ చేశాడు

సుహాసిని ఆనందంతో అద్దం మీద ముద్దు పెట్టుకుంది.

అతను వెనక్కి విరగబడి, వెల్లకిలా నీళ్ళ మీద పడుకుని చేతులూపుతూ ఇంజన్ వేపు దూసుకుపోసాగాడు.

అప్రయత్నంగా స్వప్న రేనీ సిస్టర్ కూడా మిగతా పిల్లలందరితో పాటు చేతులూపసాగారు.

అప్పుడే సన్నగా గుండె నొప్పి మొదలయింది సుహాసినికి. అంతవరకూ ఆమె పెదవుల మీద నాట్యం చేసిన చిరునవ్వు దూరమయింది. తన పక్కనే ఉన్న స్వప్న చేయి పట్టుకుందామె భయంగా. (ఇంకావుంది)



రామలక్ష్మి అనితా పిచ్చాపాటీ మాట్లాడుకుంటున్నారు ఒంటి అపర్లో.

"మగాళ్ళను పుస్తకం చదివినట్లు చదివేయవచ్చు మన స్త్రీలు! అన్నట్లు నువ్వేమధ్యేమయినా పుస్తకాలు చదివావా?" అడిగింది రామలక్ష్మి.

"ఈ మధ్యే ఓ మగాడి చదవటం మొదలుపెట్టాను" అంది అనిత ఓ క్షణం ఆలోచించి.


ఎన్నిసార్లు తిన్నా యింకా,యింకా
తినాలనిపిస్తుంది
CRANE
SUGANDHI SUPARI
TRADE MARK
25P.
TASTES COOL AND NICE
ENJOYED BY
MILLIONS OF PEOPLE
CRANE
BETEL NUT POWDER
క్రేన్ వక్కపొడి
SPECIAL
క్రేన్
వక్కపొడి
దీనికి సాటి మరొకటి లేదు.



ఆసహజమైన ప్రేమల పట్లా అభిమానాల పట్లా నాకు విముఖత ఎక్కువ. అసలైన ప్రేమకి నిర్వచనం ఏమిటి? ఎందరో గొప్పవాళ్ళు ఎన్నెన్నో రకాలుగా ప్రేమని నిర్వచించారు. ఎవరెన్ని విధాలుగా అర్థం చెప్పినా నా ఉద్దేశ్యంలో మాత్రం ప్రతిఫలాపేక్ష లేని అనురాగమే నిజమైన ప్రేమ. మొదటి నుంచీ నా అన్వేషణ అటువంటి ప్రేమ కోసమే

మొదట్లో మామయ్య నేనంటే అంత శ్రద్ధ చూపించేవాడు కాదు. కాని, మేం అక్కడికి చేరి ఒక సంవత్సరం తిరగక ముందే, అక్కడి స్కూల్లో నేను ఫస్టు రావటం, ఊరంతా "నన్ను" 'తెలివైన కుర్రాడు. జీవితంలో బాగా పైకొస్తాడు' అని అభినందించటం చూసిన తర్వాత మామయ్య, అత్తయ్య నా ఆలనా, పాలనా బాగా చేశారనే చెప్పాలి. ఆదరణలోనూ, అభిమానంలోనూ తన కూతురితోపాటే నన్నూ సమానంగా చూసేవాడు మామయ్య. తండ్రి లేడనే లోటు నాకు అంతగా అనిపించేది కాదు.

మాధవి కూడా చాలా సౌమ్యమైన అమ్మాయి. "బావా, బావా" అంటూ నన్నంటి పెట్టుకుని తిరిగేది.

ఇక అత్తయ్య మాటకొస్తే "అల్లుడూ" అంటూ నవ్వుతూ మాట్లాడేది. ఆవిడ అలా అంటూంటే నాకు చాలా మొహమాటంగా ఉండేది. అదికాస్త మరీ బయటకు ప్రదర్శిస్తే "మామయ్యకీ, అత్తయ్యకీ అల్లుడివి కాకపోతే మరేమవు

తావ్?" అనేది అమ్మ మందలింపుగా.

నాకూడా వరసలు సంగతి ఆలోచిస్తే అంతేగదా అనిపించేది. ఆ పల్లెటూరినుంచి పట్నం వెళ్లి డిగ్రీ చదివినా తర్వాత బెంగుళూరులో మేనేజిమెంట్ చదివినా, నా స్వయం కృషితోపాటు మావయ్య ఇచ్చిన చేయూత నన్నొక ప్రయోజకుడ్ని చేసిందనే చెప్పాలి.

బెంగుళూరులో చదువు అయ్యాక నాకు ఉద్యోగం వచ్చింది. ఆ రోజు మామయ్య మొహం ఆనందంతో వెలిగిపోయింది. అత్తయ్య స్వీట్సు చేసింది.

మాధవి నూతి దగ్గర తువ్వాలు అందిస్తూ "కంగ్రాట్యులేషన్స్ బావా!" అంది అదోరకం సిగ్గుతో.

అమ్మ కాళ్ళకి నమస్కరించబోతే "సుఖంగా ఉండు తండ్రీ" అంది తల మీద చేయి వేసి.

ఆ మర్నాడు నా ప్రయాణం. గదిలో ప్రయాణానికి కావల్సినవి సర్దుకుంటున్నాను.

వీధి అరుగుమీద మామయ్య "అవునండి చౌదరిగారూ! చిన్నప్పట్నుంచి పెంచి పెద్దచేసి ఇంతవాణ్ణి చేసింది ఎందుకంటారూ! ఇంటల్లుడు అవుతాడనేగా?...బయటవాళ్ళకిచ్చినా వేలకి వేలు ఇస్తేనేగాని పెళ్ళికొడుకు దొరకడు గదండీ....ఆ ఖరేదో ఇలా వీడిమీద పెట్టాను" అని ఎవరితోనో అంటున్న మాటలు నా చెవిన పడ్డాయి.

నాకు మనసుఅదోలా అయిపోయింది. చిన్నప్పట్నుంచీ మామయ్య నా మీద చూపించిన ప్రేమ, ఖర్చుపెట్టిన డబ్బు చిన్న చిన్న అల్లికలుగా నాకు తెలియకుండా నా చుట్టూ ఒక వలని తయారు చేశాయి అనుకునేంత అనుమానం వేసింది. మామయ్య ఆదరణ వెనుక స్వార్థంతో కూడిన ప్రయోజనం ఉందని తెలిశాక ఆయనమీద ఉన్న గౌరవం అంతా ఒక్కసారి నేలమట్టం అయింది.

మామయ్య మీద ఉండే కృతజ్ఞతా భావంతోనైనా మాధవిని పెళ్ళి చేసుకోవాలని అంతకుముందు తీసుకున్న నిర్ణయాన్ని ఆ నిముషంలో నే మార్చుకున్నాను. ఆస్వార్థానికి కట్టుబడి బానిసలా తలూపి మాధవిని చేసుకోవాలని నాకు అనిపించలేదు.

అదే మామయ్యతో అంటే-

"మరేంటనుకున్నావోయ్, ఇన్నీ చేసిందీసీ... నీ మీద వేలు ఖర్చుపెట్టడానికి నాదగ్గర తేరగా ఉందనుకున్నావా?" అన్నాడు పెద్దగా నవ్వి.

నా మనసు చివుక్కుమంది.

నేనేమైనా గొర్రెనా మేకనా తయారు చేసి తిండిపెట్టి కసాయివాడికి అమ్మటానికి,

'నో' అన్నాను మాధవిని చేసుకోవటంపట్ల నా నిర్ణయం తెలియజేస్తూ.

అంతే...మామయ్య నన్ను తిట్టిన తిట్లకి-పెట్టిన శాపాలకి అంతులేదు.

కృతఘ్నుడ్ని అన్నాడు. జీవితంలో పైకి రానన్నాడు.

ఇక అత్తయ్య నావైపు ఎంత ఈసడింపుగా చూసిందంటే, జీవితంలో అది నేను నా మనోఫలకంపై నుంచి తొలగించలేను. నేను పట్టించుకోలేదు. నా బాధల్లా, తలుపువారగా నిలబడి గుడ్లనీరు కుక్కుకుని విలవిల్లాడుతున్న పుత్తడిబొమ్మ-మాధవి-ఎంతగా నలిగిపోతోందో అనే.

ఆ తర్వాత మాధవికి ఒక మంచి సంబంధం చూడాలనుకున్నాను. అనుకున్నట్లుగానే రెండు నెలల్లో మాధవికి బెంగుళూరులో నాతో చదివిన చంద్రశేఖర్‌కి పెళ్ళి జరిపించాను. అన్నీ నేనే దగ్గరుండి చేయించాను. మామయ్య నిర్లిప్తంగా ఉండిపోయాడు.

పెళ్ళి అయ్యాక ఒక నెలరోజులు ఆగాక అమ్మని నా దగ్గరికి హైదరాబాద్ తీసుకెళ్ళాలని నిర్ణయించుకున్నాను.

అమ్మకి ప్రశాంతంగా ఉంటుందని గాంధీనగర్‌లో ఒక మేడమీద పోర్షను అద్దెకి తీసుకున్నాను. అదిగో...ఇదిగో అంటూ అమ్మ వచ్చేసరికి మూడు నెలలు పట్టింది.

ఆ మరుసటి సంవత్సరం రాధతో నాకు పెళ్ళి అయ్యింది. బంజారాహిల్స్‌లో ఇల్లుతీసుకుని అందులోకి మారాం

పెళ్ళయిన నాలుగు నెలలు గడిచిన తర్వాత, ఒక రోజు....

రాత్రి తొమ్మిది గంటలయింది.

బేగంపేట ఎయిర్‌పోర్టు ట్యూబ్‌లైట్ల కాంతిలో వెలిగిపోతోంది. ఎయిర్‌పోర్టు లోంచి బయటికి అడుగుపెట్టిన నాకు చల్లటిగాలి మెత్తగా శరీరాన్ని తాకింది. పార్క్‌చేసి ఉన్న కారు వైపు నడిచాను.

మూడురోజుల క్రితం బొంబాయి నుంచి వచ్చిన మా బాస్‌ని వెనక్కి పంపించటంతో ఆయన పర్యటన సంతృప్తికరంగా ముగిసిందనే చెప్పవచ్చు. సంవత్సరం పొడుగునా సరిగ్గా ఉన్న విషయాలు ఒక్కోసారి ఇలా బాస్‌లు వచ్చినపుడే మారాం చేస్తుంటాయి. అటువంటి తలనెప్పులులేకుండా ఈపర్యటన సవ్యంగానే జరిగింది.

కారు స్టార్ట్ చేసి అస్తవ్యస్తంగా ఉన్న ట్రాఫిక్‌లోంచి బయటపడేసరికి ఓ పది నిముషాలు పట్టింది. యాక్సిలేటర్ మీద కాలు బలంగా నొక్కి సీట్లో సర్దుకుని కూర్చున్నాను.

అన్ని విధాలా ఆనందంగా ఫీలవ్వవలసిన సమయమే అయినా మనసంతా అశాంతితో నిండి ఉంది. కారణం ఎయిర్‌పోర్టులో జరిగింది పదే పదే గుర్తుకి రావటమే.

బాస్, నేను రెస్టారెంట్‌లో కూర్చుని బీరు తాగుతూ మాట్లాడుకుంటున్నాం. నీకు పెళ్ళయి నాలుగు నెలలు అయింది కదా ఎలా ఉంది మారీడ్ లైఫ్?" అడిగాడు బాస్.

"బాగానేవుంది సార్ అయినా సేల్సు లైన్‌లో ఉన్నవాళ్ళకి పెళ్ళి ఒకసమస్యే



"చూడు మిస్టర్! మా చిన్నమ్మాయికి పద్దెనిమిదేళ్ళు ఆమెను చేసుకున్నవారికి పదివేలు కట్నం!"
మా రెండో అమ్మాయికి ఇరవై రెండేళ్ళు! ఆమెను చేసుకుంటే ఇరవై వేలు కట్నం!"
మా మూడో అమ్మాయికి ముప్ఫయి ఏళ్ళు అమెను చేసుకుంటే ముప్ఫయి వేలు!
"మీకు యాభయ్ ఏళ్ళ అమ్మాయిలెవరూ లేరాండీ" ఆశగా అడిగాడు యువకుడు.

కధంటు. నల్పురుల, వాళ్ళనకి ఇద్దరిత సమానంగా న్యాయం చెయ్యటం కత్తి మీద సాము లాంటిది"

అవుననుకో శ్రీ కాంత్. కాని, ఇంకో విషయం కూడా నువ్వు గమనించాలి. భార్యనిబిజినెస్‌కి ప్రతిబంధకంగా మాత్ర మేగాక ఇంకో యాంగిల్‌లోంచి కూడా చూసే అవకాశము ఉంది. మన బిజినెస్‌కి గవర్నమెంటు ఆఫీసర్లతో చాలా పని ఉంటుంది కదా! ఈపనిలో భార్యని ఒక రకంగా ఉపయోగించుకోవచ్చు. ఈఆఫీ సర్లతోస్నేహంపెంచుకునేటప్పుడు నువ్వు వాళ్ళఇళ్ళకి నీభార్యతోసహావెళ్ళావనుకో, అప్పుడామె ఆ ఆఫీసర్ల భార్యలతో పరిచ యం పెంచుకోవచ్చు. దీనివల్ల నీకూ, వాళ్ళకి ఏర్పడే ఫ్రెండ్‌షిప్ వేరేరకంగా ఉంటుంది.ఇది మన బిజినెస్‌లోఎంతైనా ఉపయోగపడుతుంది..."

నేను దేనికైతే పూర్తిగా వ్యతిరేకినో ఆ విషయమే చెప్పాడు బాస్ వ్యక్తిగత జీవితంలో ప్రతిఫలాపేక్షలేని అభిమానం కోరుకునేవాడిని అవటంచేత కపటప్రేమ లతోనూ కుతంత్రాలతోనూ ఉండే బిజి నెస్ లైఫ్ నుంచి పెర్సనల్ లైఫ్ విడిగా ఉండాలని నా నమ్మకం.

ఆలోచనల్లోంచి ఈ లోకంలోకి వచ్చేసరికి కారు బంజారాహిల్స్‌లో ఇంటిని సమీపించింది.

రాధ గుమ్మంలోనే ఎదురయ్యింది. తన చేతులు నా మెడచుట్టూవేసి"మూడు రోజుల్నుంచి పెళ్ళాం వైపు చూడటానికి కూడా తీరికలేదు దొరగారికి" అంది గోముగా.

మల్లెల వాసన గుప్పుమంది.

"ఇప్పుడింక అంతా. తీరికేగా" అన్నాను నడుంచుట్టూ చెయ్యివేస్తూ.

రాధ తెల్లచీర కట్టి, తలంటిపోసు కున్న కురులు వదులుగ జడవేసి మల్లె పూలు పెడితే చాలు నా గుండె లయ తప్పటానికి.

పెదవులమీద సున్నితంగా ముద్దు పెట్టుకున్నాను.

"అమ్మ పడుకుందా?" అడిగాను టై విప్పుకుంటూ.

"భోంచేసి ఇప్పుడే పడుకున్నారు."

స్నానంచేసి భోజనానికి కూర్చు న్నాను.

"ఇవ్వాళ అన్నీ మీ కిష్టమయినవే చేశాను. బంగాళదుంప వేపుడు, గుత్తి వంకాయకూర, పొట్లకాయ పెరుగు పచ్చడి, వంకాయ పచ్చి పులుసు..."

"ఏమిటోయ్ ఇవ్వాళ విశేషం. ఇంత ఓపిక చేసుకున్నావు."

"మీ కిష్టం గదా. అదే విశేషం" కొసరి కొసరి తినిపించింది రాధ. ఇద్ద రం భోజనం పూర్తి చేశాం.


భారంగా పక్కమీద వాలాను. ఈ మధ్య ఇంత హెవీగా తినలేదు. వంటింటి తలుపువేసి తాంబూలంతోసహా వచ్చింది రాధ. పక్కమీద కూర్చుని తమలపాకులు చుట్టి ఇస్తోంటే ఒక్కొ క్కటే నములుతున్నాను. నేను కలలో ఊహించుకున్న స్వర్గం ఇదే

"ఏమండీ" నా చేతిమీద రాధ చెయ్యి పడి ఆపింది.

"ఏమిటి చెప్పు" ఆనంద సమాధిలో నుంచి అయిష్టంగా బయటికి వచ్చాను.

"మ రే.... మ రే..." నా జుట్టు గోముగా సవరించింది.

"తొందరగా చెప్పవోయ్, టైంవేస్టు



క్యాప్షన్ లెస్ కార్టూన్ల పోటీలో కన్సోలేషన్ బహుమతి పొందిన కార్టూన్

చేస్తున్నావు సుమా" అన్నాను రాధ పెదవులు అందుకోవటానికి ప్రయత్నిస్తూ

"ఉష్...అబ్బ...ఉండండి...మరే నాకు ఒక నెక్లెస్ కొనిపెట్టరూ?" అడిగింది గారం చేస్తున్నట్లుగా.

ఒక్క నిముషంలో అంతా అర్థం అయింది. మత్తు వెంటనే వదిలింది.

స్వార్థం! ఎన్ని రంగుటద్దాలలోంచి చూపించినా దాన్ని నేను గుర్తుపట్టగలను!

రాధను చి దూరంగా జరిగాను. బలవంతంగా కోపం ఆపుకున్నాను.

"చూడు రాధా! నేను ఎక్కడయినా స్వార్థాన్ని భరించగలనేమోగాని, దాంపత్యంలో మాత్రం భరించలేను మనిద్దరి మధ్య ఉండవలసింది నిష్కల్మషమైన ప్రేమ అంతే. రోజూ లేచినదగ్గర్నుంచి బిజినెస్ కోసం నా మీద ప్రేమ కురిపించేవాళ్ళు వందలమంది ఉన్నారు. దాంపత్య జీవితంలో అలాంటి కపట ప్రేమ అంటే నాకు అసహ్యం. నువ్వు నా భార్యవి. నేను చెయ్యగలిగినంతలో, నా ఊహకందినంతలో నీ కోరికలు తీర్చటం నావిధి అవిగాక నీకు ఎప్పుడు ఏది కావాలన్నా నాతో చెప్పు దానికి ఇదంతా చెయ్యవలసిన అవసరం లేదు. ఇంకెప్పుడూ ఇలా చెయ్యకు."

నేను హఠాత్తుగా ఎందుకంత సీరియస్ అయ్యానో అర్థం కాని రాధ ఆశ్చర్యంగా నావైపు చూస్తూ ఉండిపోయింది.

నేను అటు తిరిగి పడుకున్నాను.

మర్నాడు పొద్దున్న వైజాగ్ టూర్ వెళ్ళటానికి సిద్ధం అవుతున్నాను, సూట్‌కేస్‌లో బట్టలు సర్దుతుంటే నా దగ్గరికి కాఫీ కప్పుతో వచ్చింది రాధ నేను కాఫీ సిప్ చేస్తోంటే అంది

"ఏమండీ రాత్రి పొరపాటుగా ప్రవర్తించాను-నన్ను క్షమించండి."

ఆమె కళ్ళల్లో నీళ్ళునిండివున్నాయి. ఒక్క క్షణం జాలేసింది నాకు.

"ఫరవాలేదు రాధా కొత్తగా పెళ్ళయిన మనం ఒకళ్ళనొకళ్ళు అర్థం చేసుకోటానికి టైం పడుతుంది కదా మనుషుల మనస్తత్వాలు ఇలాంటి సంఘటనలవలనే సరిగ్గా తెలుస్తాయి రాత్రి జరిగిన దానివల్ల నేను నీకు సరిగ్గా అర్థం అయితే అంతే చాలు" అన్నాను లాల

నగా ఆమెని దగ్గరికి తీసుకుంటూ.

సూట్ కేస్‌తో హాల్లోకి వచ్చిన నాకు అమ్మ పూజ అయిపోయినగుర్తుగా పూజ గదిలోంచి గంట వినపడింది.

పూజగది దగ్గరికి వెళ్ళాను. "అమ్మా నేను వైజాగ్ టూర్ వెళుతున్నాను." అన్నాను లోపలికి తొంగిచూస్తూ.

"ఉండు నాయనా...వస్తున్నాను" అంది అమ్మ పళ్ళెంలో ప్రసాదం అమరుస్తూ,

కొద్దిసేపట్లో పూజగదిలోంచి అమ్మ బయటికి వచ్చింది. చేతితో ఇత్తడిపళ్లెం. అందులో ఒక ప్రక్క దేవుడికి హారతి ఇచ్చిన కర్పూరం మండుతోంది, రెండో పక్క వడపప్పు ప్రసాదం. మధ్యలో చిన్న రాగి గ్లాసులో తీర్థం, అందులో ఉద్ధరణె ఉన్నాయి

కర్పూరం కళ్ళకద్దుకున్నాను. ఉద్ధరిణెతో నా చేతిలో అమ్మ పోసిన తీర్థం తాగాను.

ప్రసాదం చేతిలో పెడుతూ అమ్మ, "ఏం ఉద్యోగాల్లో ఏమిటో క్షణం తీరిక లేదు కదా. ఈ టూర్లల్లో సరిగ్గా తిండి తినక ఎలా చిక్కిపోయావో చూడు. ఇలాగయితే నీ ఆరోగ్యం పాడై పోదురా" అంది ఆప్యాయత, ఆదుర్దా కలిపిన కంఠంతో

ప్రసాదం తీసుకుంటున్న నాకు అమ్మ కళ్ళల్లో నేనంటే ఉన్న అవ్యాజమయిన ప్రేమ, నా క్షేమం కోసంతపన తొణికిసలాడాయి, తల్లి ప్రేమలోవుండే నిష్కల్మషమైన నిర్మలత్వం చూసి నా కళ్ళు చెమర్చాయి.

భగభగ మండే ఎడారిలో ఒంటరిగా ప్రయాణిస్తూ అలసి పోయిన నాకు ఎక్కడినుంచో ఒక కోయిల స్వరం తీయగా, హాయిగా వినిపించింది.


మోహన్‌బాబు సమర్పించు
శ్రీ బి.ఆర్.మూవీస్
గృహలక్ష్మి
స్క్రీన్‌ప్లే-దర్శకత్వం:
బి.భాస్కరరావు
నిర్మాత: బి.ఆర్.రెడ్డి
సత్యం
కెమెరా పుష్పాల గోపీకృష్ణ, మాటలు పాటలు ఆత్రేయ
సాయికృష్ణ
శ్రీసాయికృష్ణ
సీడెడ్ : శ్రీనాగార్జున ఫిలింస్
L.A.PUBS

సలీమా

వుప్పల లక్ష్మణ రావు



అది జూన్ చివరి రోజు. ముష్కరుల దండు శిబిరంలో ఒంటరిపిల్లి గండు పిల్లుల మధ్య యెలుక. రాబందుల వరిని గువ్వ పిట్ట. తోడేళ్ళ గుంపు నడుమ మేక పిల్ల. బెబ్బులి మంద యెదుట లేగ దూడ. గుండాలు చుట్టుముట్టిన పసికూన. సింహాల గుహలో లేడి కూన. రాక్షసుల చేజిక్కిన దేవకన్య.

వారం రోజులైంది. అన్నపానాదులు ముట్టలేదు, సలీమా. నిద్ర యెరగదు. విశ్రాంతి సున్న. మనసు మనసులో లేదు. ఆత్మకి శాంతి అసల్లేదు. 109వ పంజాబీ పేరాషూట్ రెజిమెంటు చేతిలో చిక్కి వారం రోజులైంది. మొదట్లో ఆ పాకిస్తాన్ సైనికులు వాళ్ళల్లో వాళ్ళు కొట్లాడుకున్నారు, కుమ్ములాడుకున్నారు, బండ బూతులు తిట్టుకున్నారు— సలీమా యెవరికి దక్కాలన్న తగవు తీరలేదు. ఇంతట్లో రెజిమెంటు ఆఫీసర్లు రంగస్థలమ్మీదికి దిగారు. ఆఫీసర్ల కళ్ళు సలీమా మీద పడ్డాయి. కిరాతకంలో ఆ ముష్కరుల తలదన్నిన వాళ్ళు ఆ ఆఫీసర్లు. సలీమాలాంటి చక్కని చుక్క. ఆఫీసర్లకి తగిన మణిపూస, కాని సామాన్య సైనికుడు కన్నెత్తి చూడగల్గిన కన్యకారత్నం కాదని నిశ్చయించారు. అప్సరసలా కానవచ్చిన ఆమె శరీర లావణ్యం చూసి వాళ్ళ కళ్ళు మిరుమిట్లు కొల్పాయి. ఆమె వొంటివొంపులు చూసి వాళ్ళనోళ్ళువ్విళ్ళూరాయి. ఆమె చేతికి బేడీలు, కాళ్ళకి యినప గొలుసులు, లెఫ్టినెంట్ రషీద్ ఆమె భుజంపై చెయ్యేసి ముఖమల్లాంటి మేనుని తడిమాడు. సలీమా వొళ్ళు జలదరించి పోయింది. సెకండ్ లెఫ్టినెంట్ హబీబ్ సింహ మధ్యంలా వున్న ఆమె నడుం చుట్టు చెయ్యి వేశాడు. సలీమా శరీరం గగుర్పొడిచింది. కెప్టెన్ రహీమ్ ఎర్రగులాబీ రేకుల ఆమె చెక్కిళ్ళను నిమిరాడు, సలీమా మొహం ముచ్చెమటలు పోసి పోయింది. ఆమె యెవరివశం కావాలన్న తగవు తీరలేదు. ఆ సమయానికి రెజిమెంటల్ కమాండర్ మేజర్ హాదీ అక్కడ ప్రత్యక్షమయాడు. క్రౌర్యంలో చిత్రహింసలో, బాంగ్లాదేశపు స్త్రీలని చెరచడంలో రాక్షసరాజు రావణుని తోసి రాజన్న పరాక్రమశాలి. మేజర్ హాదీ చూపులు సలీమా మీద పడ్డాయి. సలీమా గుండెల్లో ములుకులు గుచ్చుకున్నాయి. తను రెజిమెంటుకి కమాండర్ కనుక రెజిమెంటు చేజిక్కించుకొన్న సొత్తుపై తనదే సర్వాధికారమని తాఖీదు జారీచేశాడు. అతగి తాఖత్తుని సవాల్చేసేవాడు ఆ రెజిమెంటులో యింతవరకు బతికి బట్టకట్టలేదు. అతడి ఫర్మానాని ధిక్కరించే వాడు అల్లా ఎదుట ఖుద్దున ఫిర్యాదు చేసుకోవలసిందే.

○ ○ ○ ○

టంగైల్ బాంగ్లాదేశ్‌లో పట్నమూకాదు, కేవలం బస్తీకాదు, పెద్దవూరు. బాంగ్లాదేశ్‌లోవున్న వెయ్యి వూళ్ళలో వొహ వూరులా ప్రశాంతంగా కాలం గడుపుతోంది, డిసెంబరు ఎన్నికల్లో బాంగ్లాదేశ్‌లో అన్ని వూళ్ళలాగే టంగైల్ కూడా తమ ఏకైక నాయకుడు ముజీబుర్ రహమాన్ అని లోకానికి చాటి చెప్పింది. అవామీలీగ్ సభ్యుడే తమ ప్రతినిధి అని యెలుగెత్తి ఘోషించింది. యావత్తు బాంగ్లాదేశ్‌లాగే టంగైల్లో కూడా స్వాతంత్ర్యోత్సాహం వెల్లి విరిసింది. ప్రజలు ఆనందభరితులయారు జయధ్వానాలు మిన్నుముట్టాయి.

మార్చి 28న పాకిస్తానీ కసాయి మూకలు బాంగ్లాదేశ్‌పై విరుచుకు పడ్డాయి. మరి నాలుగువారాలకి ఆకాశాన్ని మూసేసిన మిడతలదండులా 109వ పంజాబ్ పేరాషూట్ రెజిమెంటు హెలికాప్టర్లనుంచి టంగైల్ మీద పడింది. ఇంతకీ టంగైల్ చేసుకున్న పాపం యేమిటి? ఆ వూరిలో

వున్న ప్రతి కుటుంబం నుంచి ఒక్కొక్క యువకుడు ముక్తివాహినిలో చేరి యాహ్యాఖాన్ చెరనుండి మాతృభూమి విముక్తికి కంకణం కట్టుకుని ముక్తివాహిని లో చేరడం. అందుకు శిక్షగా మేజర్ హాదీ తొలి వీరోచిత కార్యం ఆ వూరిలో వున్న స్త్రీల కళాశాలని నాశనంచేసి, అందులో చదువుకుంటున్న అమ్మాయిలని బానిసలుగా చేసుకోవడం.

ం ం ం

సలీమా హుస్సేన్ బియ్యే చదువుతూంది. పద్దెనిమిదేళ్ళు యింకా నిండలేదు. ఆమె శరీరంలో నుంచి నవయవ్వనం తొంగి చూడ్డం మొదలెట్టింది. తల్లిదండ్రులు సామాన్య వసతున్న మధ్యతరగతి వారే అయినా బంగ్లాదేశ్ మీద భక్తిచేత తమ ఇద్దరి కొడుకుల కోరికపైనా వాళ్ళని ముక్తి వాహినిలో చేరడానికి పంపించారు. తన తోడి నేస్తుల్లాగే సలీమా కూడా ముక్తిని గెరిల్లాదళంలో చేరడానికి తగిన యేర్పాట్లకోసం నిరీక్షిస్తూంది. కాని యింతలో పశ్చిమ పంజాబి కిరాతకులు బంగ్లాదేశ్‌పై దండు విడిసి తమ పైశాచిక చర్యలు ప్రారంభించారు.

ం ం ం

సలీమాని తన వశం చేసుకుందుకు మేజర్ హాదీ శతవిధాల ప్రయత్నించాడు. తను కొల్లగొట్టిన జవాహారీని సలీమాకి కానుగ్గా అర్పించాడు. లాహోర్‌నుంచి తెప్పించిన బెర్లిన్ వలువలు ఉపదలుగా సమర్పించాడు, ఢాకాలో తయారైన మిఠాయిల్ని నజరానాగా అందించాడు. సలీమాకి సంకెళ్ల నుంచి విముక్తి కల్గింది. కాని మాతృదేశాన్ని మానభంగం కావించిన రాక్షసులకి లొంగి తన ప్రాణాలు దక్కించుకుందుకు ఆమె మనసొప్పలేదు.

మేజర్ హాదీ సలీమాని వశపరచుకుని వారంరోజులింకా కాలేదు. కాని ఆమె శీలాన్ని హరించలేకపోయాడు. ఇహ అతని ఓర్పు హరించిపోయింది.

ఆనాడు జూలై 6. మేజర్ హాదీ గడువు యిచ్చిన రోజు ఆనాటితో తీరిపోతుంది. సలీమాకది అటోయిటో తేల్చుకోవలసిన రోజు. చీకటి పడింది, త్రయోదశి వెన్నెల పిండారబోసింది. మేజర్ హాదీ తన బస చేరుకున్నాడు. నిషాలో మంచి హుషారుగా వున్నాడు, సలీమా గుండె రాయిచేసుకుంది. ప్రాణంవా— మానంవా? తను కన్నతల్లిమీద భక్తా— బతుకుమీద తీపా? సరే అనుకుంది. కడుపు చెరువైపోతున్నాయీ శరీరం తనది కాదనుకుంది. మేజర్ హాదీ పడకచేరాడు. మేను వాల్చాడు. ఆకాశాన వెలుగుతూన్న చందమామని చూసింది సలీమా. తెల్లని పాన్పుమీద మల్లెలు చూసింది. తల్లిదండ్రుల్ని మనస్సులో నమస్కరించింది. వంగమాతకు జోహారు లర్పించింది. పడక చేరింది. మేను వాల్చింది;

ం ం ం

తెల్లవారి మూడుగంటలు. కుమారి సౌకుమార్యాన్ని హరించిన హాదీ సుఖనిద్రలో మునిగున్నాడు సలీమా కన్ను మూయలేదు.



ఇద్దరు చిన్న పిల్లలు మాట్లాడుకుంటున్నారు.

"నేను మా గాళ్ ఫ్రెండ్‌కోసం రెండ్రూపాయలు ఖర్చుపెట్టాను అన్నాడొకడు.

"రెండ్రుపాయలు పెద్ద గొప్పేముంది?" అడిగాడు రెండోవాడు

"కాదనుకో! కానీ అమ్మాయి దగ్గర అంతే ఉంది మరి నేనేం చేయను" అన్నాడు మొ॥వాడు.

గుండె గొంతుకలో కొట్టుమిట్టాడుతూంది. తను తీర్చిదిద్దుకున్న తీరూతెన్నూ తేటగా కనబడింది. నడుంవుకి గ్రెనేడ్ కట్టుకుని శత్రు పాకిస్తానీ టాంకుమీద కురికి టాంకుతో తనూ నాశనమైపోయిన వీరనారి రోషనారాని తల్చుకుంది. తన కత్తితో ముగ్గురు పాకిస్తానీ కిరాతకుల్ని కడతేర్చి ఆ కత్తికి తనే బలైన వీరవనిత షిరిన్ ఖానూ స్మృతికి సలాములు చెప్పుకుంది. తన కన్యాత్వాన్ని కిరాతకంగా అపహరించి గాఢనిద్రలో మునిగి తేల్తూన్న మేజర్ హాదీ తలగడకింద చేయి చొనిపింది, హాదీకి ప్రాణం ప్రియమైన చైనీయ ఆటోమాటిక్ పిస్టలు మెల్లిగా పైకి తీసింది. సేఫ్టీ కేచ్ తప్పించింది.

"ఢామ్- ఢామ్- ఢామ్!" నిశ్శబ్దం నిలువునా బద్దలైంది

లిప్తపాటు విరామం.

"ఢామ్- ఢామ్- ఢామ్!" బద్దలైన నిశ్శబ్దం నిలువునా నీరైంది.

• • •

ముక్తివాహిని స్వప్నంలో కన్న 109వ పంజాబీ పెరాషూట్ రెజిమెంటు కంగారు పడి కళ్ళు నులుపుకుంటూ లేచింది. చిందర వందరగా పలాయనం చిత్తగించింది. తమ నాయకుని బసలోనే పేలుళ్ళు జరిగాయని తెలుసుకుని రెజిమెంటంతా వొక్కపాటున భవనంలోకి చొరబడింది. లెఫ్టనెంట్ రషీద్, సెకెండ్ లెఫ్టినెంట్ హబీబ్, కెప్టెన్ రహీములు పరుగున వొచ్చారు. మేజర్ హాదీ పడకగది తలుపులు బద్దలు కొట్టారు.

రక్తంతో తడిసిన పడకమీద మేజర్ హాదీ పీనుగై పడున్నాడు. నేలపై నెత్తురు చేరులో తడిసుంది. సలీమా మృతకళేబరం- కుడిచేతిలో ఆటోమాటిక్ పిస్టలు, యెడం చేతిలో చిన్న చీటీ నాల్గే పంక్తులు. బంగాళీ భాషలో.

"నా శత్రువుని చంపి నేను చచ్చిపోయాను".

"మాతృదేశ స్వాతంత్ర్యం కోసం ఉడతా భక్తిగా నేను చేయగల్గిన త్యాగం యిదే"

"జై బంగ్లా!– సలీమా హుస్సేన్. ✱

స్పెషల్

ద్వారపు రవిశంకర్

ముందుగా-'ఏయ్ మిస్టర్. ఇలారా" చిటికెలువేసి తర్వాత చూపుడు వేలిని ముడిచి ముందుకీ వెనక్కీ ఊపుతూ పిలుపు...

"సర్"— ఎంతో వినయంగా బాయ్

"ఇది చికెన్ బిర్యానియేనా?"

"అవును సర్"-ఇంకా వినయం.

"మరి ఇలా వుందేం?"

"ఇది చైనీస్ టైపులో చేసిందిసార్. టేస్ట్ చెయ్యండి సార్... చాలా బావుంటుంది. ఒక్క ఈబార్‌లోనే ఇదిస్పెషల్ ఇదిగోండి సర్...చికెన్ బిర్యానికి స్పెషల్ సూప్... ఇది కూడా చైనీస్ పద్ధతిలోనే చేసింది"

"సర్లే.... నీ దగ్గర మాచ్ బాక్స్ ఉందా"

"ఉంది సార్... "

"ఇటివ్వు.... నువెళ్ళి రెండు ప్లేట్లు ఎగ్ ఫ్రై తీసుకురా.... ఫ్రైమీదమసాలా పౌడరు స్ప్రేచేయొద్దు ఉల్లిపాయముక్కలు చల్లుకుని తీసుకురా...పో"

"అలాగే సర్..."

చివరికి-"బిల్లు సర్"

"ఎంత?"

"ఫిఫ్టీ సిక్స్ రూపీస్ సర్..."

"ఇవిగో డబ్బులు లెక్క పెట్టు"

"సిక్స్టీ రూపీస్ సర్..."

"కరెక్టేనా... ఎక్కువిచ్చానా?"

"లేదు సర్ కావాలంటే మీరు ఇంకోసారి చూడండి"

వద్దులే... ఆ నాలుగు రూపాయలూ టిప్ కింద నువ్వే ఉంచుకో...గుడ్‌బోయ్ ఈసారి వచ్చినప్పుడు కూడా నాకు నువ్వే సర్వ్ చేయ్యాలి... తెలిసిందా?"

"తప్పకుండా సార్. నమస్తే"

అప్పుడా మనిషి హుందాగా తల పంకించాడు. నవ్వుతూ తూలుకుంటూ బయటకు వెళ్ళిపోయాడు.

ఆ పెద్దమనిషి ఇంటికి వెళ్ళేసరికి ఆయన భార్యా పిల్లలు తిండిలేక ఆకలి కడుపులతో పస్తుపడుకుని వుంటారని శ్యామ్‌కు తెలిసినా అతనికి అలాంటి మనుషులు బార్‌కు వచ్చి ప్రదర్శించే స్టైయిల్ బాగా నచ్చింది.

క్రమంగా శ్యామ్‌కు అస్టైయిల్ మీద వున్న మోజు రోజురోజుకీ పెరిగిపోయి చివరకు తనుకూడా ఓసారి ఏ బార్‌కైనా వెళ్ళి అంత స్టైయిల్‌గా షోవ్ చేయాలనే కోరిక తీవ్రంగా కలిగింది.

అలాంటి కోరిక కలిగిన తర్వాత జీతం తీసుకున్నరోజురాత్రి శ్యామ్‌సీట్‌గా

[్రెడెనచేసుకుని ఆనగరంలో మరో ప్రాంతంలో ఏక్కడోవున్న నైట్‌క్వీన్ బార్ లోకి స్టయిల్‌గావెళ్ళి మరింత స్టయిల్‌గా ఓ టేబిల్ ముందున్న కుర్చీలో కూర్చున్నాడు.

బేరర్ రాగానే స్టయిల్ గా అతన్ని చూసి స్టయిల్‌గానే అతన్ని రకరకాల ప్రశ్నలతో ఇబ్బంది పెట్టి తికమక చేశాడు.

ఇక్కడ మీరు సప్లయిచేసే మెక్‌డోవెల్ బ్రాందీ అసలుదేనా? నకిలీదా? దాని మాన్యుఫాక్చరింగ్ ఎక్కడ? మెద్రాసేనా?

"ఇక్కడి చికెన్ ఫ్రై బావుంటుందా మటన్ బిర్యానికి ఎగ్ సూప్ ఇస్తారా?"

"ఫలానా బ్రాండ్ సిగరెట్లు దొరుకుతాయా? ఒకవేళ దొరక్కపోతే ఇంకే బ్రాండ్ సిగరెట్లు తీసుకొస్తావ్?"

"నీ దగ్గర అగ్గిపెట్టె ఉందా?"

"నువ్వీ ఉద్యోగంలో చేరి ఎన్నాళ్ళయిందీ ఇక ఎప్పటికీ నువ్వు ఈ ఉద్యోగంలోనే వుండిపోదామని అనుకుంటున్నావా?"

ఇలాంటి అవసరమయిన అనవసరమయిన ప్రశ్నలన్నింటినీ స్టయిల్‌గానే అడిగాడు శ్యామ్."

ఆ బేరర్ శ్యామ్ అడిగిన అన్ని ప్రశ్నలకూ "సర్" "సార్" అంటూ ఎంతో వినయంగా—మర్యాదగా జవాబులను చెప్పాడు.

చివరివరకూ స్టయిల్‌గానే బిహేవ్ చేసిన శ్యామ్ చివరగా ఐదు రూపాయలను ఆ బేరర్‌కు టిప్‌గా ప్లేటులో వుంచి అతడి నమస్కారాన్ని అందుకుని స్టయిల్‌గానే నైట్‌క్వీన్ బార్‌లోనుంచి తృప్తిగా బయటకు వచ్చాడు.

ఆరాత్రి బార్‌లో తన ప్రవర్తన తన పట్ల ఆ బేరర్ ప్రవర్తన తల్చుకుంటే శ్యామ్‌కు ఎంతో సంతోషం-తృప్తి కలిగాయి.

సరిగా వారంరోజుల తర్వాత మూన్ లైట్ బార్‌లో తను సర్వ్‌చేసే టేబిల్ ఎదురుగా వున్న కుర్చీలో స్టయిల్‌గా కూర్చున్న వ్యక్తిని చూసి ముందు కొంచెం ఆశ్చర్యపోయాడు శ్యామ్.

అతనెవరోకాదు—నైట్‌క్వీన్ బార్‌లో వారంరోజుల క్రితం శ్యామ్‌కు సర్వ్ చేసిన బేరర్...

అతనుకూడా స్టయిల్‌కోసమే వచ్చి వుంటాడని అనుకున్నాడు శ్యామ్.

అతను శ్యామ్‌ను గుర్తుపట్టనట్టుగానే శ్యామ్ అతన్ని అడిగిన ప్రశ్నలకంటే ఎక్కువగానే రకరకాల అవసర అనవసర ప్రశ్నలను స్టయిల్‌గా అడిగాడు. శ్యామ్‌ని ఆ ప్రశ్నలతో తికమక చెయ్యాలనికూడా చూశాడు.

శ్యామ్ అతని ప్రశ్నలన్నింటికీ ఎంతో విధేయతతోనే జవాబులు చెప్పి అతను కోరుకున్న రీవితోనే అన్నింటినీ సర్వ్ చేశాడు.

చివరకు అతను వెళ్ళబోయేముందు వినయంగా నమస్కారంకూడా చేశాడు. అతను స్టయిల్‌గా తల ఆడించి హుందాగా బయటకు వెళ్ళిపోయాడు.

అప్పుడు అతను ప్లేటులోచూస్తే టిప్‌గా అతనికి ఆరురూపాయలు కనిపించాయి. వాటిని చూసి శ్యామ్‌ఇలాఅనుకున్నాడు.

"బార్‌లో బేరర్‌గా వీడికొచ్చే జీతానికి ఆరురూపాయలు టిప్‌కింద వదిలి వెళ్ళాడంటే వీడికి స్టైయిల్‌గా ఉండాలనే కోరిక నాకంటే ఎక్కువగానే ఉన్నట్టుంది

★


లలితమ్మ అనవసరంగా ఓ రూపాయి
ఎక్కువ పెట్టదు దేనికీ...

అయినా మరి ఆమె సర్ఫ్ కొంటుంది.

"అవును నిజమే! సర్ఫ్ నా డబ్బుకు గొప్ప విలువ ఇవ్వడమే అందుకు కారణం. అందుకే నే మరే ఉతికే పౌడరూ కొనాలనుకోను ముఖ్యంగా ఈ రోజుల్లో!"

అది సరే గానీ, చౌకగా దొరికే ఉతికే పౌడర్లను కొంటే డబ్బు బోలెడు ఆదా కాదా మరి?

"చాల్చాల్లే, ఊరుకో! సర్ఫ్ కొనడం లాభసాటి బేరం. దానికీ చౌకబారు వాటికి పోలికేమిటిలే."

సరే. ఒప్పుకున్నాం. సర్ఫ్ మరింత విలువ ఎలా ఇస్తుంది?

''విను మరి. ఒక కిలో చౌకబారు పౌడర్ల బ్యాగ్‌లో ఎంత పౌడర్ వుంటుందో అంత, కేవలం ½ కిలో సర్ఫ్ ప్యాక్‌లో వుంటుంది''.

అయితే మాత్రం...

"ఆగు. విను, సర్ఫ్ కున్న మరింత విలువ. ఆ చౌకబారు పౌడర్లేవీ నాకు సర్ఫ్ యిచ్చే తెల్లదనాన్ని యివ్వనూ లేవు. రంగు బట్టల తళతళలను సర్ఫ్‌లా నిలపనూ లేవు. అందుకే మరి మా ఇంట్లోవారందరి బట్టలూ కొత్తవాటిలా కనిపిస్తూనే వుంటాయి....మళ్ళీ మళ్ళీ ఉతికాక కూడా."

ఆ! ఇప్పుడు అర్థమైంది

"మరో విషయం. సర్ఫ్ నా చర్మానికి ఏమీ హాని చెయ్యదు గనక నా చేతులు సురక్షితంగా వుంటాయి."

సర్ఫ్ లాభసాటి బేరం అని నువ్వంటే ఇదన్న మాట...

"అవును, నెలకి ఎంతో కొంత కూడ బెట్టాలని ఎన్నో విశేషాలు గల సర్ఫ్‌ని నే వదులుకోలేను. తెలివిగా లెఖ్ఖ వేసుకొని ఎంచుకో వాలన్నది నా నమ్మకం."



తూచి చూస్తే తెలుస్తుంది, సర్ఫ్ కొనడంలోనే వివేకం ఉంది.

హిందుస్థాన్ లీవర్ వారి విశిష్ట ఉత్పత్తి



ఎ. శ్యామలారాణి

దీపశిఖ

కరిగిన కథ

ముకుల్‌లో చిత్రకారుడిద్వారా తన చిత్రాన్ని చూడాలనుకుంది దీప. ప్రేమనీ, సౌందర్యాన్నీ రంగులమయం చేసేడు అతగాడు—అనూభా కొంటెతనం, చందన్ నగర్ విహారం, మాషిమా ప్రేమనీ, ముకుల్ మధుర భావాల్నీ -దేన్నీ వదలాలని లేదు దీపకయితే,

మాషిమా ప్రేమ లోంచీ, ముకుల్ కవితా చిత్ర రూపం నుంచి ఒక్కసారిగా దీప కదిలిపోవలసి వచ్చింది - తండ్రి ఆరోగ్యం గురించిన వైర్‌తో - తీరా వస్తే తండ్రి కోలు కుంటున్నారు - కానీ చెల్లెలు ఇందు మాత్రం డా॥ కేదార్‌ని పొగడడంలో నిండిపోయి వుంది... పైగా తలిదండ్రుల పద్ధతు—

ధైర్యం తెచ్చుకుని నాన్నగారితో ముకుల్‌దా గురించి చెప్పేసింది. ఆలోచించు కోమని నాలుగు రోజులు సమయమిచ్చినారు.

చివరకు ఇద్దరూ తమతమ నిర్ణయాలు మారలేదని తెలుసుకున్నారు. అకస్మాత్తుగా దీప తల్లి చనిపోయింది. ఆ షాక్‌లో ఉండగానే...

దీప జారిపడటంలో కేదార్ ఆమెపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొంటున్నాడు.

కేదార్‌తో దీపశిఖ పెళ్ళి జరిగిపోయింది. ముకుల్‌దా గురించి అనూభా వద్దనుండి టెలిగ్రాం వస్తుంది. దీపశిఖ ట్రెయిన్లో బయలుదేరుతుంది.

..—ఇక చదవండి.

కలకత్తాలో దిగి మరో బండి ఎక్కి చందన్‌నగర్ చేరుకునే వరకూ వంటరిగా చేసిన ప్రయాణంలో నేననుభవించిన చిత్త క్షోభ మాటలలో చెప్పలేను.

'రెక్కలు కట్టుకుని వచ్చాసంటూ ఏ దిక్కునుండో ముకుల్ బాబు రావాలని దురాశ.

అనూఖా వాళ్ళ కారు డ్రైవరు మాత్రం వచ్చి కారులో తీసుకెళ్ళేడు. అతను మూగవాడు-నేనర నిముషంలో వేసిన వంద ప్రశ్నలకు తను ఒకే తీరు అభినయం ప్రదర్శించాడు.

కొద్దిసేపట్లో ముకుల్ బాబు ఇంట్లో ఉన్నాను. ముందు గదిలో అనూ తల్లీ తండ్రీ ఇంకెవరో కూర్చుని ఉన్నారు. అనూ తల్లి నన్ను జాలిగాచూస్తూ ముకుల్ బాబు గదిలోకి తోడ్కొని వెళ్ళింది.

నా కెదురుగా కనిపించిన దృశ్యం తొలిరోజు ఉదయం నుంచి నా మనో నేత్రం చూస్తున్న దే!

మంచంలో చిక్కిశల్యమై ఉన్న ముకుల్ బాబు! అతనికి సమీపంలో అనూ, మాషీమాం! నన్ను చూస్తూనే పసిపిల్లలా బావురుమని ఏడుస్తూ చుట్టేసింది అనూ, మాషీమాం కన్నీటి ధారలకి ఎడతెరిపిలేదు. అంతా పిచ్చిదానిలా చూస్తున్నాను నేను.

"అయిపోయింది దీపా! ఆశపూర్తిగా అణగారిపోయింది. ముకుల్‌దాది సామాన్యమైన అనారోగ్యం కాదని తెలిసే వేళకి అంతాచేయి జారిపోయింది!" అనూ వెక్కి వెక్కి ఏడుస్తూంది.

"కలకత్తా నుండి వచ్చి అప్పుడే వారం రోజులయింది. ఇక లాభం లేదని డాక్టర్లు చెప్పేక ముకుల్‌దా హాస్పిటల్లో ఉండనన్నాడు. ఏదో తపన ఏదో వెతుకులాట కన్పిస్తుంచా కళ్ళల్లో. 'ఏం కావాలి ముకుల్‌దా?' అంటే 'ఆనందం-ప్రశాంతత అవి లభించేవరకూ ప్రాణాలు పోవేమో అనూ! అంటాడు. నువ్వు వచ్చి తీరాలని నాకనిపించింది."

అంపశయ్యపై నున్న భీష్ముడిలా కనిపిస్తున్నాడు ముకుల్ బాబు.

చిన్నగా మూలుగుతూ, కొద్దిగా కదిలాడు. కళ్ళు తుడుచుకుని నా చేయి పట్టుకుని అతని మంచం వద్దకు పరుగున వచ్చింది అనూ. "ముకుల్‌దా! ముకుల్‌దా! చూడు. నీ కోసం ఎవరొచ్చారో బాగా చూడు!"

నీరసంగా కళ్ళు తెరిచాడు. నేనే ఊహించని విధంగా అతి చిత్రంగా మారిపోయానా క్షణంలో. ఇంత దుఃఖాన్ని కన్నీటిని ఎక్కడ దాచుకోగలిగానో నాకే ఆశ్చర్యం.

"ముకుల్ బాబూ! నేను...నేను వచ్చేను" అన్నాను అతని దగ్గరగా కూర్చుంటూ. నన్ను పరిశీలనగా చూస్తున్నాడతను. ఆ చూపుకి అర్థం నాకు బాగా తెలుసు. నేనతి ఆనందకరమైన జీవితం గడుపుతున్నా"నని అతనికి తెలిస్తే చాలు. ముఖంలో, గొంతులో, కళ్ళల్లో వీలయినంతగానూ అందుకే తెచ్చిపెట్టుకున్నా నొకరకమయిన ఉద్వేగాన్ని.

అతని కళ్ళల్లో సంతృప్తి మెరిసింది.

"దీ...పా" అన్నాడు బరువుగా. పది నిలువుల లోతునుండి వచ్చినట్లుందా పిలుపు. ఆ కళ్ళలో నింత వెలుగు. తన తపస్సుకి మెచ్చి సాక్షాత్తు దేవి ప్రత్యక్షమైనంత అతనికానందానుభూతి! అతని పెదవులేదో అస్పష్టంగా గొణిగాయి.

"అదృష్టవంతుడిని." అన్నాడనిపించింది. అతనికింకేమీ ఫరవాలేదని ఆశ పడుతుంది నా మనసు. ఎలాగైనా అతన్ని దక్కించుకోవాలని నా అణువణువూ ఆరాటపడుతోంది.

"నువ్వు...వచ్చావు...దీపా! ఆనందంగా ఉంది...మత్తుగా...నిద్ర....ముంచుకొస్తూ...న్నట్టుంది...నువ్వు...ఇక్కడే కూచో..." ఆయాసంగా అతి కష్టంమీద ఒక్కొక్కమాట అంటూ దీనంగా చూస్తున్న మాషీమాని చూసేడు. "ఆ...పాట...ఆ లాలి....పాట...ఒక్కసారి!" బ్రతిమాలుతున్నట్లుందా చూపు. ఏడుపు దిగమింగుకుంటూ వణుకుతున్న కంఠంతో మాషీమా(పాడుతోంది.

"ఘూమ్ పాడానీ మాషీ పీషీ మో జేర్ బాడీ ఏశో
ఖాట్ నేయియూ, చౌకినేయియూ పీఢీపెతే బోశో
బాటా భరా పాన్ దేబో గాల్ భోరే ఖేయో
అమార్ సోనార్ ముకులేర్ ఛోకే ఘూమ్ దియే జేయో"

మా బంగారు తండ్రి ముకుల్ని నిద్రపుచ్చిపోండి అంటూ ఆత్మీయుల్ని పిలుస్తూ పాడే లాలిపాట అది.

పాట వింటూ హాయిగా కళ్ళు మూసుకున్నాడు.

కొద్ది క్షణాల్లో నా రెండు చేతుల మధ్య నున్న ముకుల్ బాబు చేయి కొద్దిగాజారింది. అతను ఆనందంగా, సంతృప్తిగా నిద్రపోతున్నాడు!

సుదీర్ఘ నిద!!

ఎప్పటినుండో ఆపుకున్నా నా దుఃఖం, వెల్లువలై పొంగింది, నన్నోదార్చగల శక్తి ఎవరికుంది?

హరివిల్లులా మెరిసి అంతర్థానమైపోయాడు. ముకుల్ బాబు.

నేను నిద్రపోతున్నానా? మెలకువగా ఉన్నానా? జరిగినదంతా నిజమా? నా భ్రమా?




టీచర్ : ఇదిగో చూడమ్మా లల్లూ-నీ కిష్టమొచ్చిన సంఖ్యలు కొన్ని చెప్పు ?

లల్లూ : 268, 314, 624.

టీచర్ : వెరీగుడ్! ఇప్పుడు నీకిష్టమయిన ఆ మూడు సంఖ్యలూ కలిపి ఎంత ఆన్సర్ వస్తుందో చెప్పు?

లల్లూ : అరెరె-టీచర్-నిజంగా నా కిష్టమయిన అంకెలు **2, 4, 1** టీచర్!


శ్రీమతి రోహిణి చక్రవర్తి
సమర్పించు
సాయిచక్ర ప్రొడక్షన్స్
తాతినేని ప్రసాద్ B.A.
గోగినేని ప్రసాద్ B.Com.
చక్రవర్తి • పరుచూరి బ్రదర్స్
VAMSEE KRISHNA PUBS.

ఆ పరిసరాల్ని, మనుషుల్ని వదిలి-జ్ఞాపకాల్ని మాత్రం మూటకట్టి గుండెలో దాచుకుని మళ్ళీ రైలెక్కేను. ఇంట్లో వచ్చిపడ్డాను. అంతా భ్రమే అనుకోవాలనుంది. కాని గుండెలో మండుతూన్న కార్చిచ్చుమాత్రం అది నిజమేనని అనుక్షణం సాక్ష్యమిస్తూంది.

ం ం ం ం

ఇంట్లో ఉన్న ముసలమ్మ నేను ఊరినుండి వచ్చిన దగ్గర్నుంచీ నన్ను గమనిస్తూనే ఉంది. నా రూపం మాటతీరు ఎలాఉందోకాని నన్నేన్నో ప్రశ్నలడగాలనుకుని నాకు జడిసి ఆగిపోతూన్నట్లే కనిపించింది.

చల్లని నీళ్ళతో తలమీదనుండి స్నానంచేసి పడుకున్నాను. నిద్రరాదు. ఆకలనిపించదు. కరువుతీరా ఏడుద్దామంటే గుండెమంటకు కన్నీళ్ళుకూడా ఆవిరైపోతున్నాయి. ఏం చెయ్యాలో తోచదు. అంతా శూన్యం.

నాన్నగారు, ఇందు కలిసి వచ్చేరు సాయంకాలం. నాన్నగారి ముఖంలో ఆందోళన- ఇందు పరిశీలన-నాకేదో చూచాయగా అర్థం అయింది. "ఇది నీ పనేనా!" అన్నట్టు ముసలమ్మకేసి చూసేను. ఫోన్‌చేసి నాన్నగారిని రప్పించింది ఆమె. సందేహంలేదు. తప్పుచేసినట్టుగా, తప్పనిసరి అయి చేసానన్నట్లుగా తల దించుకుంది.

"ఊరికి వెళ్ళి వచ్చేవుట!" నాన్నగారు త్రుంచినట్లడిగేరు.

"ఆఁ..."

"ఏ ఊరు?"

"కలకత్తా!"

"దీపూ! నువ్వు...నువ్వెలా ఉన్నావో తెలుసా? ఒక్కమారు అద్దం చూసుకో!" ఆయన ఆరాటం అర్థమవుతోంది నాకు.

"ఇంతకీ, ఇప్పుడెందుకు వెళ్ళవలసి వచ్చింది?"

నా కళ్ళముందు ఘోర దృశ్యం కదులాడుతోంది.

నా మౌనం నాన్నగారికెలా ఉందో కాని ఇందు సహించలేకపోయింది.

"పెద్దగా అడగడానికేముంది నాన్నగారూ? అక్కడుండేదెవరో మనకు తెలియదా?" దాని మాటల్లో చిన్న వ్యంగ్యం


నాన్నగారేమి అనలేదు. మళ్ళీ అదే అంది.



"మా ఆయనకు నేనంటే ఎంత ప్రేమ!" అంది సుజాత పక్కింటి జానకితో.

"అలాగా! ఎలా తెలిసిందా విషయం?" అడిగింది జానకి.

"వాళ్ళాఫీసులో సెక్రటరీ ఉద్యోగానికని ఓ అ ం ద మ యి న అమ్మాయి వచ్చింది! ఆయనేమో ఆ అమ్మాయికి టైప్ చేయడం రాదని ఉద్యోగం ఇవ్వకుండా పంపించివేశారు!"



కాప్షన్ లెస్ కార్టూన్ల పోటీలో కన్సోలేషన్ బహుమతి పొందిన కార్టూన్

"చూడూ? నీ కంటే చిన్నదాన్నని నీకు నేను చెప్తే రోషం రావచ్చు. అయినా చెప్తాను విను. నీకు దొరికినవాడు నిజంగా దేవుడు. ఇంకా ఆ బెంగాలీ బాబు జపం, ప్రదక్షిణలు మానినట్టు లేదు నువ్వు. ఎంత మంచివాడికయినా మనసు విరిగిందంటే అతుక్కోవటం కష్టం. ఈ కథంతా ఆయనకు తెలిస్తే పరిణామం ఘోరంగా ఉంటుంది. అప్పుడిక ఎంత ఏడ్చినా ఒకటే?"

నేను కూర్చున్న చోటునుండి చట్టున లేచాను.

"నాన్నగారూ! దయచేసి మీరిద్దరూ వెళ్ళండి!" అన్నాను. ఇందుతో మాట్లాడే ఓపిక నాకు లేదు.

"దీపూ!" కలవరపాటుగా చూసారాయన.

"మీకు దండం పెడతాను. దయచేసి వెళ్ళండి" అంటూ రెండు చేతులూ జోడించి వాళ్ళనక్కడ వదలి నేనే లోపలికిపోయి తలుపులు మూసుకున్నాను.

o o o o

ఆ రాత్రి ఫ్లైట్‌లో కేదార్ రావలసి వుంది. కేదార్ మంచితనం అతను కాన్ఫరెన్స్‌కి వెళుతూ అన్న మాటలు నన్నెంతో ప్రభావితం చెయ్యగా అతనికి చేరువ కావాలని ప్రయత్నించబోయాను. ఇప్పుడెన్నో యోజనాల దూరమైపోయినట్లుంది. ఈ లోకంలో నేనిక ఎవ్వరికీ ఏమీ కాలేననిపిస్తూంది.

కేదార్ రావటానికింకా రెండుగంటల వ్యవధి వుంది.

ఇందు మాటలు సమ్మెటపోట్లలా ఉండుండి తగుల్తున్నాయి.

ఈ కథంతా కేదార్‌కు తెలిస్తే పరిణామం ఘోరంగా ఉంటుందట!"

"ఉండనీ!" అన్పించింది. అతని దగ్గర ఏమీ దాచదలుచుకోలేదు. కలం చేతిలోకి తీసుకున్నాను. కేదార్ కాన్ఫరెన్స్‌కి వెళ్ళేవరకూ రాసి ఉన్న నా కథకి తరువాత జరిగినదంతా రాసుకుంటూ పోయాను. చివరన ఒక ఉత్తరం రాసేసు.

"దీపూ! అంటూ వచ్చినమీకు నాకు బదులు ఈకాగితాలు ఉత్తరం ఎదురొస్తే

నిరుత్సాహంగానే ఉంటుందని నాకు తెలుసు. నన్ను చూడబోయేముందు దయచేసి ఈ గాథ చదవండి. మీరెన్నాళ్ళుగానో తెలుసుకోవాలనుకుంటున్న నేనేమిటో, నా మనసేమిటో ఇంతకన్నా విప్పి చెప్పలేను.'

రాత్రి పదిగంటలయింది.

కేదార్ ఇంటికి వచ్చేసాడు. లోకమంతా శోకమయంగా కనిపిస్తున్న నాలో ఎటువంటి ఆరాటమూ మిగిలిలేదు.

నేను చెప్పిన ప్రకారం ఆ కాగితాలు, ఉత్తరం కేదార్‌కి అందించింది ముసలమ్మ. నాగది కిటికీలోనుండి నాకంతా కనిపిస్తూంది. ఆశ్చర్యంగా చూస్తూ అవి అందుకుని తన గదిలోకి వెళ్ళేడు కేదార్.

అర్ధరాత్రి అయింది.

కేదార్ గదిలో లైటు ఆరిపోయింది.

అతని అడుగుల సవ్వడి వినిపిస్తుందనుకున్నాను. లేదు!

అసలతను బయటకే రాలేదు.

నాకు కొద్దిగా ఏదో అర్థమవుతూంది. ఇప్పుడు నా స్థానమేమిటో నేనూహించుకుంటున్నాను. విరిగిన మనసుతో నా ముందుకి రావటానికతను సందేహిస్తూ ఉండవచ్చు. నేనే వెళ్ళదలచుకున్నాను,

నెమ్మదిగా అతని గది వద్దకు వెళ్ళేను.

చీకటి... అంతా చీకటి... ఆ చీకట్లో లీలగా అతను!

ఏదో మొండి ధైర్యం తెచ్చుకుని నోరు పెకల్చుకున్నాను.

"లైటు వెయ్యనా? చీకటిగా ఉంది!"

ఒక్క క్షణం నిశ్శబ్దం

"దీపశిఖ వచ్చాక అంధకారం ఎక్కడుంటుంది?"

అవి....అవి... ముకుల్ బాబు మాటలు!

వచ్చినది కేదార్ నోటివెంట!"

ఆకాశం ఎత్తున లేచిన సాగర కెరటంతో నక్షత్రమండలాన్ని అందుకున్న అనుభూతి.

నేను గజగజ వణికిపోతున్నాను. దుర్బలమయిన నా మనసూ శరీరమూ దేనికీ తట్టుకోలేకపోతున్నాయి.

లైటు వెలిగింది.

నాకూ కేదార్‌కూ మధ్యదూరం రెండడుగులు మాత్రమే!



"ప్రతిమ నన్ను ప్రేమిస్తుందంటావా?" అడిగాడు రాకేష్ ఖన్నా తన ఫ్రెండ్‌ని

"తప్పకుండా ప్రేమిస్తుంది! నిన్నొక్కడినీ ఎందుకు వదుల్తుంది?"

"దీపూ!" చల్లగా, మెత్తగా, తీయని ఆ పిలుపు కేదార్‌వే!

"దీపూ! ఎంత కుమిలిపోయావో, ఎంత చిత్రహింసననుభవించావో, వంటరిగా ఈ యమయాతననంతా ఎలా భరించావో! ముకుల్‌బాబుని పోగొట్టుకున్న నీకు అతనికి బదులుగా ఏమి చూపించి సంతోషపెట్టగలను? ఎంత దురదృష్టవంతురాలివి దీపూ! నిన్నేమని ఓదార్చను? ఏమని ఓదార్చను?" కేదార్ కళ్ళంట రెండు కన్నీటి బొట్లు!

అనంతమైన శోకాగ్నిని అంతవరకూ నాలోనే దిగమింగుకుంటున్నాను. ఇప్పుడొక్కసారి ఉన్నపాటున గట్లు తెంచుకుని ముందుకురికింది ప్రవాహం. ప్రళయకాల ఝంఝూ మారుతంలా విరుచుకుపడిందొక్కసారి.

ఎటు కొట్టుకుపోతానో తెలియని అయోమయంలో నా ఎదురుగా కేదార్ ఒక మహావృక్షంలా గోచరించాడు ఎలాంటి సంకోచమూ లేకుండా అతన్ని పెనవేసుకుపోయాను. బలమయిన అతని చేతులు నన్నతి లాలనగా దరిజేర్చుకున్నాయి.

నా వేదనను పంచుకోగలశక్తి ఆ ఒక్కగుండెకే ఉంది.

నా కన్నీటిని తుడువగలిగేశక్తి ఆ చేతులకే ఉంది.

లాలనగా నన్నోదార్చి నాకు ప్రశాంతతనిచ్చి నన్ను నన్నుగా చేయగలశక్తి ఆ ఒక్కవ్యక్తికే ఉంది.

కేదార్! కేదార్! కేదార్!

ఇంకా ఇంకా ఒదిగిపోవాలని, అతనిలో లీనమైపోవాలని ఉంది. అంత దుఃఖంలోనూ ప్రపంచాన్ని జయించినంత సంతోషంగా ఉంది నాకు.

ఆ కన్నీటి మధ్య, పిచ్చెక్కించే ఆ ప్రశాంతత మధ్య ఏదేదో అనాలనిపించింది. అన్నాను.

"ఐ లవ్‌యూ! ఐ లవ్‌యూ!"

అదొక ఆనంద లోకం. అక్కడ ఉన్నది కేదార్‌కాదు—నేనూకాదు—పరిపూర్ణమైన తేజస్సు!

"ముకుల్ చనిపోయాడని ఇంకెప్పుడూ నువ్వు కన్నీరు కార్చకూడదుదీపూ! అతను బ్రతికే ఉన్నాడు. పాంచభౌతికమయిన శరీరాన్ని విడిచిపెట్టి మనిద్దరి మధ్య ప్రేమరూపం ధరించాడంతే. ప్రేమకు శరీరం లేదు...ముకుల్ ఈజ్ లౌ! లౌ ఈజ్ ముకుల్! హి ఈజ్ ఎలైవ్!"

కేదార్ కంఠంలో కోటి వీణలు మ్రోగుతున్నాయి.


నేనిప్పుడు శోకమూర్తిని కాను!

ఆనంద జ్యోతిని!

దీపశిఖని! —————— సమాప్తం.

(మిత్రురాలు-అనూభాదత్తా, బావా శశాంక మోహన్‌దత్తాలకు కృతజ్ఞతలు)

వివాహ బంధం



ఉదయం పూట ఆఫీసుకు వెళ్లే హడావిడిలో కూడా నాముఖం ఎందుకలా పరిశీలనగా చూస్తాడు? అని వందలసార్లు అనుకుందే గాని సుగుణ అడగ లేదు రామ్మూర్తిని. రామ్మూర్తి చేవెత్తు మనిషి. చక్కని రంగు సఫారీ సూట్ వేసుకుని బ్రీఫ్ కేసులో అన్నీ సరిగ్గ చూసుకుని గాని టిఫిన్ చేయడానికి రాడు. ఆ తినేది కాస్తా తినేస్తూ "ఏమిటోయ్ ఏమిటీరోజు నీ ప్రోగ్రాం?" అంటాడు. అదా రొటీను అయిపోయింది!

'ఎక్కడికీ వెళ్ళను' అనో, 'బజారుకి వెడితే వెడతా తువ్వాళ్ళు కొనాలి' అంటుంది. సుగుణ.

'దజన్లు వున్నాయి... మరిచిపోయావా' అంటాడు రామ్మూర్తి—అది అలవాటై పోయింది. అవును పదేళ్ళ సాంసారిక జీవితం తరవాత ప్రతిఎత్తు తెలిసిపోతుంది. తప్పదు....

'ఆఫీసులో కాస్త పని ఎక్కువ మధ్యాహ్నం రాను అంటూ కాఫీ తాగుతునే బ్రీఫ్ కేసు అందుకుని హాల్లో 'టేబిలు మీద కాఫీ కప్పుపెట్టి' వెళ్ళిరానా? అంటూ చిన్ననవ్వు నవ్వి బయిటికి నడిచాడు రామ్మూర్తి.... అతని నడకలో హుందా వుంది. నలభయ్యో పడిలో పడినా అతగాడు చాలా బాగుంటాడు. చెంపల దగ్గిర యిప్పుడే నెరుస్తున్న జుట్టు బాగా అతని అందానికి వన్నె తెస్తూంది. ఇదంతా సినిమా రీల్లాగా కాదు సుగుణ కళ్ళముందు కట్ చేసిన టావుల్లాగా పదేపదే తిరుగుతూనే వుంది. అలవాటు....అలవాటు తెచ్చిన ప్రమాదం యిది.

సాయింత్రం ఏడిదో అవుతూందగా ఫోను మ్రోగడం, సుగుణ, 'సారీ నేను రావడానికి కాస్త ఆలస్యం అవుతుందోయ్' అని ఎంతో బాధ్యతగా చెప్పడము, సుగుణకి ఆశ్చర్యమైంది.


ఇల్లు సర్ది స్నానం చేయిడానికి సిద్ధమవుతూంటే ఎవరో పిలిచారు. వసంత రామ్మూర్తికి స్వయానా చెల్లెలు. ఏం వదినా? తెరిపిగా వున్నావే అన్నయ్య వెళ్ళి పోయడా? అంటూ కుర్చీలో కూలబడింది. అసలీ వసంతే చెప్పక పోతే సుగుణకి అనుమానమే వచ్చేది కాదు.

'వదినా, నువ్విలా మెతగ్గా వుంటే లాభం లేదు. నిలదీసి అడుగు.... మేం అంతా నీ పక్కలేమా?' అంటూ కోప్పడింది వసంత.

"ఏమని అడగాలి?" ఎన్నో నెలలుగా తెలుసుసుగుణకి కొద్దిమాసాలుగా రామ్మూర్తి ఏదో ఆలోచనలతో సతమతమవుతున్నట్టు కన్పిస్తున్నాడు... అంతేకాదు ఏదో తెలియ కుండానే కాస్త శ్రద్ధగా డ్రస్‌చేసుకోవడం, ఒకటికి రెండుసార్లు అద్దంలో చూసుకునీ బయిటికి నడవడం – కారులో కాసెట్ ప్లేయిరు పెట్టించాడు. గజల్స్ కాసెట్ కొన్నాడు. సుగుణకి తెలుసు–ఆమె చాలా అందంగా వుండి వుండాలి. తన కంటే బాగా చిన్నది కూడ అయివుంటుంది' అనుకునేది.

వసంత ఎన్నోసార్లు చెప్పింది – వెళ్ళి చూసిరా అంతా అలా సతమతమై పోతుంటే నిమ్మకు నీరెత్తినట్టు ఎలా వూరుకో 'కల్గుతున్నారు వదినా అంటూ కోప్పడింది' వసంత వచ్చినప్పుడల్లా కొత్త దడ ప్రారంభం అవుతుంది సుగుణకి– ఈమాటు అంతే జరిగింది. కాస్సేపు కబుర్లాడి 'వెళ్ళు వదినా తేల్చుకో' అంటూ చక్కా పోయింది– వసంత.

సుగుణ స్నానం చేసి మంచిచీర వేసింది ముప్పయి ఐదు దాటినా ఎంతో చిన్నదానిలా కన్పించే సుగుణకి ఏ రంగులైనా బాగుంటాయి. నిరుత్సాహం ముంచుకొచ్చి 'ఏదికట్టు కుంటే ఏంలే' అన్నట్టు తయా



కె. రామలక్ష్మి

ర్తుంది.... ఎన్నోసార్లు అనుకుంది. పిల్లలుంటే పరిస్థితి యింకోలా వుండేదేమోనని ..."వివాహం పగుళ్లువేస్తే వాటికి సిమెంటులాగా పనిచేస్తారేమో పిల్లలు" అనుకుంది ఎన్నోసార్లు. కాని తనే డాక్టర్ల చుట్టూ తిరిగింది గాని రామ్మూర్తికిదే హాయిగా వుందనిపించిందో ఏమో "ఇప్పుడు మనకేం లోటు సుగుణా" అనేసే వాడు.

అతి ప్రేమప్రదర్శించడం చూసి 'చేసిన తప్పుని కప్పుకోవడానికి కాబోలు' అనుకొంది. ఎలావుంది? అలా ఉన్నావేం! లాంటి పరామర్శలు ఆమెని మరింత వింత పడేలా చేసేవి.

చాలా శ్రద్ధగా అలంకరించుకుని పర్సు చేతిలోకి తీసికుని బయిలు దేరింది—సుగుణ....

తాజ్ హోటల్‌లో బొటిక్ వుంది. ఆమె అక్కడే పని చేస్తూందని వసంత తెచ్చిన వార్త. 'చూస్తే ఆడాళ్లే పడిపోయేటంత మాట నేర్పరి' అని వెక్కిరించింది కూడా. చూస్తాను....ఏమో....అంతగా వస్తే ఏదో తెగించక తప్పుతుందా? ఎన్నాళ్లీ నటన? అనుకుంది.

"విడిపోదాం" అనకుండా ఎన్నాళ్ళుంటాడు? శరీరం యిక్కడా మనసెక్కడోగా ఎన్నాళ్ళుండ కలడు? ఆ రోజూ వస్తుంది.... "పాపం సుందరి! పాపం పార్వతి" అని ఎవరెవరి గురించో అనుకున్నట్టు ''పాపం సుగుణ' అని తనని గురించి చెప్పుకుంటారేమో వివాహాలు కాంక్రీటు యిళ్ళలాగా పదిలంగా వుంటాయని అనుకోవడమే గాని - ఎదురు చూడని సంభవాలు వాటిని గాలి మేడలుగా పేకమేడలు కూల్చి వేసి.. ఏ బంధం శాశ్వతం కాదని చూపిస్తున్నా తెలుసుకో బుద్ధికాదు!.... నిట్టూరుస్తూ తలుపు మూసి తాళం వేసింది





సుగుణ.

కాస్త దూ ం ం నడవాలనిపించిందీ, చిక్కు పడిపోయిన వూహాలు సర్దుకుందుకు "ఏకాంత జీవితం ముందుంది. దానికి అలవాటు పడాలేమో....ఇక రామ్మూర్తి పూర్తిగా రావడం మానేయిడానికింకెన్నాళ్లో పట్టదు...కొత్త ప్రేమ అలాగే వుంటుంది. తొలిరోజుల్లో చూపులు చాలు, చేయితాకితే చాలు అనిపిస్తుంది కాని అదింక బలపడి లోబరచుకుంటే. ఒక్క క్షణం కూడా విడిగా వుండడం సహించలేకుండా తయారు చేస్తుంది. ఏముందీ....ఏదోరోజు 'సుగుణా పై వూళ్ళో కాస్త అర్జెంటు పనివుంది' అంటాడు.. పాచిక వేసినట్టే అది' అనుకుంటూ ఎటు సాగుతాన్నానో అన్నట్టు క్షణం పాటు పేవ్‌మెంటు మీద నిలబడి కలయ చూసింది సుగుణ. చుట్టూ బస్సుల రొదకార్ల హారన్‌ల రొద ....జనం. .జనం. ఎటుచూసిన హడావిడి.... పగటిపూట పదకొండు గంటలవేళ ఏమిటీ రద్దీ? అనుకుని నిట్టూర్చి-నడవడం ప్రారంభించింది సుగుణ.

"వెడుతూ వెడుతూ నా కింత దబ్బిచ్చి వెళ్ళిపోతాడేమో రామ్మూర్తి ! నేను పేచీ పడను. యిష్టం పోయాక కలిసి వుండడం కోసం తపించడంలో అర్థం వుండదు ! అనుకుని .... నుదుట పట్టున్న చెమటలు కొంగుతో ఒత్తుకుంటూ, లాభం లేదు. ఈ ఊహల భారంతో నడవలేను' అంటూ నిలబడి కాళీ ఆటో కోసం చూసింది. ఒకడు ఆగాడు. 'మీటరు మీద రూపాయి' అడిగాడు మాట్లాడక ఎక్కి కూర్చుని 'తాజ్‌కి' అండి.

ఐదు నిమిషాలు కూడ పట్టలేదు, తాజ్ చేరడానికి. డబ్బిచ్చి దిగేసింది సుగుణ. తాజ్ షాపింగు ఆర్కేడ్‌తో నడవడం ప్రారంభించింది. "స్వీటీ" బోటిక్ ముందు బ్రేకు వేసినట్లు కాళ్ళు ఆగిపోయాయి సుగుణకి, వెళ్ళనా : వద్దా ? వెళ్ళి చూడనా ?

వద్దా ? తెలిసిన దాన్ని నిజమా కాదా అని నిర్ధారించు కోవడం దేనికి అను కుంటూనే తలుపు తోసి లోపలికి నడిచింది సుగుణ. ఏ.సి, ఏమో చల్లగా ప్రాణం లేచి వచ్చి నట్టయింది సుగుణకి. నడకతో, ఆలోచనల ఒత్తిడిలో అలసి పోయిన ఆమెకీచల్లదనం హాయిగా అనిపించింది.

ఐదారుగురు బట్టలుచూస్తున్నారు. వారిలో కొందరు వేసి అద్దం ముందు నిలబడి చూసు కుంటున్నారు. అన్నీ చూపిస్తున్న అమ్మా యినే చూస్తూ నిలబడింది సుగుణ. తెల్లగా ఎత్తరిగా వుందామె. కాస్త బొద్దుగా కూడ వుంది. చాలా నాగరికంగా బట్టలు వేసు కుంది. మిడీ కింద కాళ్ళ పిక్కలు దంతం ముక్కల లాగా వున్నాయి. పైన టీ షర్టు మీద వెల్‌వెట్ కోటు వేసుకుంది. మాటి మాటికీ ఓ చేయి జేబులో పెట్టుకుంటూ ధరలు అన్నీ వివరిస్తూంది.

"అందంగా వుంది... చూడటానికే మనిషి చాలా ప్రశాంతంగా కన్పిస్తోంది. అందుకే రామ్మూర్తికి నచ్చి వుంటుంది"... అదే క్షణంలో ఆమె సుగుణ వైపుగ నడచి వస్తూ "ఏం చూపెట్టమన్నారు ?" అని అడిగింది. "నాకేం ప్రత్యేకించి అక్కర లేదు. ఉట్టినే చూద్దా మని వచ్చాను." అంది సుగుణ. 'తప్పకుండా చూడండి. యు ఆర్ వెల్‌కమ్' అంటూ నవ్విందామె.

సుగుణ కాసేపు అవిఇవితిరగేసింది. కాని ఆమె చూపులు అమ్మాయిని వదలడం లేదు. ఆ అమ్మాయి కూడా ఈ సంగతి గ్రహించి నట్టుంది. కాస్తయిబ్బందిగా కూర్చుం మొదలు పెట్టింది. "ఇద్దరికీ ఈడూ, జోడూ బాగుం టుంది. ఈ రోజుల్లో విడాకులేం తప్పుపని కాదు. సిగ్గు పడవలసిన విషయం కాదు. మనసు లేని మనువు సాగించడమే తప్పు. రామ్మూర్తికి స్వేచ్ఛ కావాలి." తనే ప్రతి బంధకం అన్న ఊహ ఆమె గుండెలో కత్తి లాగా గుచ్చుకుంది. గబగబ బయటికి వచ్చే సింది సుగుణ. ఏమిటో బాధ.

అందరికీ అందమైన బట్టలు చూపిస్తున్న ఆమెకి మటుకు తల బద్దలై పోతోంది. కణతలు పగిలేలావున్నాయి. 'అబ్బ త్వరగా మూసివేసి యింటికి వెళ్ళ గలిగితే బాగుం డును'. అనుకుంటూంది, ఆమె జేబులో మాటిమాటికీ ఓ కాగితం చేతికి తగిలి కాలు స్తూంది. "నిన్న నీతో చెప్పినది నిజం సత్యా నన్ను క్షమించు. నువ్వంటే నా కిష్టమే గాని నేను సుగుణ లేకుండా వుండలేను. నేలేకుండా ఆమెకి జీవితం లేదు... నన్ను మరచిపోడానికి ప్రయత్నించు-సిరామ్మూర్తి, జేబులో నుంచి చేయితీసేసి కణత నొక్కు కుంటూ నిలబడిపోయిందామె. అందమైన



చర్చిలో ఆదివారం స్కూల్లో పిల్లలను [illegible]
ఎలిజబెత్‌ని నియమించారు చర్చివాళ్ళు.
ఎలిజబెత్ అప్పటికప్పుడే ఊళ్ళో [illegible] చేయటానికి
బయల్దేరింది. ఓ [illegible]
[illegible] "[illegible] పిల్లలను [illegible]
పంపిస్తారా?" అడిగిందామె.
"[illegible]! మాకింకా పెళ్ళి కాలేదండీ!" అందా స్త్రీ [illegible]
పోతూ. ఎలిజబెత్‌కేం [illegible]లో [illegible].
"[illegible] కాలేదా! [illegible]! పోనీ పెళ్ళయిన [illegible] పంపి
స్తారా!" అనడిగింది [illegible]గా.

ఇట్టలామె ముఖంలోని విషాదచ్ఛాయని రూపు మాపలేకుండా వున్నాయి

ఇంటి ముందు ఆటోదిగిన సుగుణ కారు వుండడం చూచి ఆశ్చర్య పడింది. 'ఇప్పుడే తీల్చేస్తాగా ? అది చెప్పాలనే త్వరగా యింటికి వచ్చాడా?' గుండెలు దడదడ కొట్టుకొంటున్నాయి.


సుగుణ గుమ్మంలో అడుగెట్టగానె 'ఎక్కడికి వెళ్ళావు సుగుణా? నే నెంతో సేపటి నుంచి నీ కోసం చూస్తున్నాను.' అంటూ ఆమె చేయి అందు కొన్నాడు రామ్మూర్తి

చదువు, సంస్కారం, సంప్రదాయం అడ్డు పడకపోతే సుగుణ రామ్మూర్తి ముఖం రక్కేదే. కాని ఏం లాభం ? వూరుకుంది.

"నేను ఢిల్లీకి ట్రాన్స్ఫరడిగాను సుగుణ ఒక పది రోజుల్లో మనం వెళ్ళి పోదాం." అంటూ భార్యని దగ్గరికి తీసుకున్నాడు రామ్మూర్తి. 'నా కేమైంది? ఇప్పుడెందు కింత దుఃఖం వస్తోంది? అతని గుండెల్లో ముఖం దాచుకుని వెక్కి వెక్కి ఏడవడం ప్రారంభించింది సుగుణ.

"సుగుణా ఏడవకు... నేను నీకు ద్రోహం చెయ్యలేను. అది నాకు చేసుకు న్నట్టే అవుతుందని గ్రహించాను. నీ మీద జాలి లేదు నాకు. ప్రేమ వుంది. అందుకే నీకు దూరం కాలేను... సిల్లీగా ప్రవర్తించాను. మరిచిపో" అంటున్న అతడి మాటలుకి ఆశ్చర్యపడుతున్న సుగుణకి ఆ క్షణంలో 'స్వీటీ' బొటిక్‌లో అమ్మాయి ముఖంలో విషాదచ్ఛాయలు- కన్పించాయా అనిపించింది.

"మగాడికి 'సీతి నీతి' అన్నట్టు ఇది కాదు ఇది కాదు అని తెలుసుకుందుకే ప్రేమ పుడుతుంది సుగుణ తెలుసుకున్నాక- దారి తప్ప లేదు. నాకేం కావాలో నాకు తెలిసింది...." భార్యని గట్టిగా కౌగలించి మౌనంగా ఉండిపోయాడు రామ్మూర్తి. ●



ఫోటో:- కిరణ్ ప్రభ

పువ్వు తామరని అడిగాను
ఇంత అందమైన కళ్లనెక్కడైనా చూసావా— అని
సూర్యుడి మీద ఒట్టు లేదన్నది:

నిండు చంద్రుణ్ణి అడిగాను
ఇంత అందమైన వదనాన్నెక్కడైనా చూసావాఅని
వెన్నెల మీద ఒట్టు— లే లేదన్నది.

హృదయాన్ని అడిగాను
ఇంత కర్కోటకురాలినెక్కడైనా చూసావా అని
ప్రేమ మీద ఒట్టు— లేదు లేదన్నది.

—వీరేన్



మూడు వరాలు

పాలకూర సీతాలత

సతీసావిత్రి మహా పతివ్రత ఆమె భర్త సత్యవంతుడు. ఒకనాడు అడవిలో కట్టెలు కొట్టడానికి వెళ్ళినప్పుడు పాము కరవడంవల్ల అతను మరణిస్తాడు. సావిత్రి తన భర్త శవం మీద పడి ఏడుస్తూ వుంటుంది. సత్యవంతుడిమీద "పాశం" విసిరి తీసుకుపోవడానికి యముడు "రెడీ" అవుతాడు యమధర్మరాజు ఎవ్వరికీ కనిపించడు కానీ సావిత్రి మహాపతివ్రత కనుక ఆమెకు కనిపిస్తాడు. తన భర్త ప్రాణాలు ఇయ్యమని కోరుతుంది సావిత్రి అది సాధ్యం కాదంటాడు యముడు. సత్యవంతుడిని యముడు తీసుకుపోతుంటే యముడి వెనకాల నడుస్తుంది సావిత్రి. అతి క్లిష్టమైన దారిలో ఆమె ప్రయాణం చేస్తుంది. ఆమె ఎంతకూ విడిచిపెట్టకుండా వుండటంతో ఆశ్చర్యపోయిన యముడు-

"సావిత్రీ! నీ భర్త ప్రాణాలు తప్ప ఏదైనా వరం కోరుకో..." అంటాడు.

"రాజ్యభ్రష్టులై, కారడవిలో పడి వున్న మా అత్తమామలకు రాజ్యప్రాప్తితోపాటు, అంధులయిన వారికి నేత్ర దృష్టి ప్రసాదించు..." అంటుంది.

"అలాగే..." అంటూ ఆ వరం ఇస్తాడు యముడు.

అయినా ఆమె తిరిగి వెళ్ళకుండా ఆ యముడిని అనుసరిస్తుంది. ఆమె ఓపిక మెచ్చుకుని-

"మరొక్క వరం కోరుకో...నీ భర్త ప్రాణం తప్ప..." అంటాడు యముడు.

"పుత్రులు లేరని బాధపడుతున్న

నా తల్లిదండ్రులకు మగసంతానం ప్రసాదించు" అంటుంది.

"సరే!" అంటూ ఆ వరంకూడా ఇస్తాడు

అయినా పట్టువదలక యముడివెంట వెళుతూవుంటుంది.

"ముచ్చటగా మూడో వరం ఇయ్యవా!" అని అడుగుతుంది.

"పోన్లే! ఆఖరివరం కదా! నీ భర్త ప్రాణాలు తప్ప ఏమయినా కోరుకో" అన్నాడు యముడు. ఈ దెబ్బతో సావిత్రి గొడవ వదిలిపోతుందని అనందిస్తూ.

"సంతానం చూసి సంతోషించే వరం ఇయ్యి" అంటుంది.

"అలాగే ఇచ్చాను" అంటాడు.

"మానవ లోకంలో పతివ్రతలు భర్త లేకుండా సంతానం పొందలేరు కనుక, నా భర్తను బ్రతికించి ఇయ్యి. అప్పుడే ఈ వరం తీరినట్లు" అంటుంది సావిత్రి 'లా' పాయింటు లాగుతూ.

యమధర్మరాజు ఇక చెయ్యగలిగేది ఏమీ లేక, తన ఓటమి అంగీకరించి, సత్యవంతుడిని బ్రతికించి సావిత్రికి అప్పగించి యమలోకం వెళ్ళిపోతాడు. సావిత్రి తన భర్తతో ఇంటికి వెళుతుంది.

ం ం ం ం

"ఈ కథ మాకు తెలుసు. ఇదేనా నువ్వు చెప్పదలుచుకున్నది?" కోపంగా అడిగేడు మారుతీరావు గోవర్ధనంని.

"అలా ఆవేశపడకు. నేను చెప్పదల్చుకున్న మా మామయ్యకథకీ, ఈసతీ సావిత్రి కథకీ చాలా పోలికలున్నాయి. కనుక ఉపోద్ఘాతంగా ఆకథ చెప్పాను. అసలు కథ ఇప్పుడు చెప్తాను......" అన్నాడు గోవర్ధనం.

"అయితే ఈకథలో మీ మామయ్య యముడా? యముడిని బోల్తా కొట్టించిన సతీ సావిత్రా?"

మామయ్య సతీ సావిత్రి. యముడు మానాన్న..."

"అయితే చెప్పు..."

"విను మరి..."

ం ం ం

సంగమేశ్వరరావుగారు ఒక ప్రభుత్వ సంస్థలో పెద్ద ఆఫీసరు. ఆ సంస్థ గంగిగోవులాంటిది. జీతంకన్నా గీతం ఎక్కువ దొరికే చోటు అది. కనుక సంగమేశ్వరరావుకూడా మడికట్టుకుని కూర్చోకుండా రెండో చేత్తోకూడా ఆర్జించటం మొదలు పెట్టాడు. ఆర్జిస్తున్నాడు కానీ వెనక వేసుకోవటంలేదు. అందుకు కారణం హోదాకు మించి అతి దర్జాగా బ్రతికెయ్యడం, కొన్ని దురలవాట్లకు లోనుకావడం. ఆయనకు ఒక కొడుకు, ఒక కూతురు. ఇద్దరూ కూడా కాలేజీ చదువు వెలగబెడుతున్న వాళ్ళే.

ఆయన చెల్లెలు భర్త పరమహంస ఎం. ఎల్. ఏ. కనుక కొద్దో, గొప్పో, పలుకుబడి ఉంది. తన లంచగొండితనం ఎంతగా ముదిరినా ఫరవాలేదనీ, పరమహంస తన ఉద్యోగానికి అడ్డువేసి రక్షించగలరనీ గొప్పనమ్మకం సంగమేశ్వరరావుకి. కనుకనే ముందూ వెనుకా చూడకుండా ఇష్టం వచ్చిన రీతిలో లంచాలు మెయ్యడం మొదలు పెట్టాడు.

"మీ అన్నయ్యను కొంచెం అదుపులో వుండమని చెప్పు. ఆయన మీద చాలా కంప్లయింట్స్ వస్తున్నాయి. ఆయన గురించి కాకపోయినా నా పలుకుబడి

సర్దుకుని వస్తున్నాను" అన్నాడు పరమహంస భార్యతో.

"వాడు వినేట్లులేడు. గడ్డితినడం అలవాటైపోయాకా అది మానుకోవడం చాలా కష్టంగా ఉంటోందట.అయినాఇంకొకసారి చెప్తాను..." అంది ఇల్లాలు భర్తతో.

సంగమేశ్వరరావు ఎవర్నీ లెక్క చెయ్యటంలేదు. ఏపనిమీద ఎవరువచ్చినా కూర్చోమనిఅనకుండాకూడా బేరాలు ఆడేస్తున్నాడు. ఆయన కొడుకు పరమశివం.

"నాన్నా! ప్రమాదం..."అన్నాడు.

ఆయన కూతురు మంజుల

"నాన్నా! డేంజర్..." అంది.

ఆయన భార్య

"జాగ్రత్తండీ..." అంది.

నిర్లక్ష్యంగా తల ఎగరేశాడు. ఏమీ కాదన్నట్లు చూశాడు.

"దీపం వుండగానే ఇల్లు చక్కదిద్దుకోవాలి..." అన్నాడు.

"కానీ మీరు ఇల్లు చక్క పెట్టడం లేదు..." అంది భార్య.

"అని ఎలా అనుకున్నావు? పిల్లలిద్దరూకూడా ఇంకాచదువుకుంటున్నారు. లేకపోతే అబ్బాయిని మంచి ఉద్యోగంలో ప్రవేశపెట్టేవాడిని. అమ్మాయికి రాజాలాంటి సంబంధం చూసేవాడిని...."

మాట్లాడలేదు భార్య.

"ఆ రెండు పనులు చేస్తాను చూడు. నువ్వు బెంగపడకు...అంటూ లేచి వెళ్ళిపోయాడు అక్కన్నుంచి.

నిట్టూర్చింది భార్య.

సిగరెట్ అంటించేడు సంగమేశ్వరరావు.

శవాల్ని పీక్కుతినే గద్దకు కూడా

... ...

సంగమేశ్వరరావు పై ఆఫీసరు కొత్తగా వచ్చినవాడు. ఇతని అవినీతిని గురించి విని, ప్రత్యక్షంగా చూసి, కత్తి కట్టి, సాక్ష్యంతోసహా రిపోర్టు చేసి సస్పెండ్ చేయించాడు. ఆ ఆఫీసర్కి మినిష్టర్ లెవెల్లో హోల్డ్ ఉండటంవల్ల పరమహంస కూడా ఏమీ చెయ్యలేకపోయాడు. మరొక నెలరోజులు అయ్యేసరికి డిస్మిస్అయి ఇంట్లో కూర్చున్నాడు సంగమేశ్వరరావు.

మళ్ళీ జరిగిన ఎన్నికలలో పరమహంస ఎం. ఎల్. ఏ.గా గెలిచాడు. అంతేకాదు, ఒక శాఖకు మంత్రి కూడా అయ్యాడు. అలా మంత్రి పదవి తనను వరిస్తుందని పరమహంసకు కూడా తెలీదు. కొత్తవారికి మంత్రి పదవి ఇయ్యాలన్న ప్రతిపాదనలో అతనిపేరు కూడా ఆ లిస్టులో చేరింది.

పరమహంస మంత్రి అయ్యాకా సంగమేశ్వర్రావు హైద్రాబాదు ప్రయాణం కట్టాడు. పరమహంసను కలుసుకున్నాడు.

ం ం ం

"ఏమిటిబావా, విశేషాలు?"అన్నాడు పరమహంస.

"ఏముంది? విధి వక్రించడంతో రారాజుగా బ్రతికిన నేను అజ్ఞాతవాసం చేస్తున్నాను." నిరాశగా అన్నాడు సంగమేశ్వరరావు.

"నీకు ముందే హెచ్చరించాను. కాని నువ్వు వింటేగా?"

"గతం గతః...ఇప్పటి సంగతి చెప్పు..."

"ఏం చెప్పను."

రూ॥ 1,00,000 విలువగల బహుమతులు గెలవండి

(ప్రవేశ రుసుము లేదు)

(మాదిరిమొత్తం :36)

11	16	9
10	12	14
15	8	13

మొదటి బహుమతి : వెస్పా స్కూటర్, కలర్ టి.వి. టు ఇన్ వన్.

కన్సొలేషన్ బహుమతులు :– లేటెస్ట్ ఇంపోర్టెడ్ జపాన్ మోడల్ సోనీ టేప్‌రికార్డర్ 175/- లకే (బైన్‌స్కీమ్)

తొమ్మిది ఖాళీ గళ్ళలో 9 నుండి 17 అంకెలను ఒకసారే ఉపయోగిస్తూ ఎటుకూడినా మొత్తం 39 రావాలి.

ఎంట్రీలు 15 రోజుల్లోగా చేరాలి. మొదట చేరిన ఎంట్రీకి రిస్ట్ వాచ్ ఉచితం.

SAJUKI ENTERPRISES (JH)
P. B. No. 9417 Delhi-110 051.

1,00,000 రూ॥ల బహుమతులు గెలవండి

ఎంట్రీ ఫీజు లేదు!

19	24	17
18	20	22
23	16	21

(మాదిరిమొత్తం ౬0)

మొదటి బహుమతులు : V.C.R, వెస్పాస్కూటర్, కలర్ టి. వి. టు–ఇన్–వన్

కన్సొలేషన్ బహుమతులు ; లేటెస్ట్ ఇంపోర్టెడ్ జపాన్ మోడల్ సోనీ–టు–ఇన్–వన్ 525 రూ॥ విలువగలది 175 రూ॥లకే (బైన్‌స్కీమ్)

20		
		23
	17	

కార్డుమీద 9 ఖాళీ గళ్ళుగీసి 17 నుంచీ 25 వరకు అంకెలని ఒకేసారి ఉపయోగిస్తూ ఎటుకూడినా మొత్తం 63 రావాలి. ఎంట్రీలు 15 రోజుల్లోగా పంపండి.

SHALIMAR TRADERS INDIA (J.H)
Post Box No. 9431, Delhi-51.

"నువ్వు మంత్రివి. నా ఉద్యోగం నాకు ఇప్పించాలి మరి..."

"అదెలా కుదురుతుంది? చాలా కష్టం. కష్టం ఏమిటి అసాధ్యం"

'నువ్వుతలుచుకుంటేకానిదేముంటుంది'

ఆ సంగతి వదిలెయ్యి. బంధుప్రీతితో నేను రూల్స్‌కి వ్యతిరేకంగా వెళ్ళితే, రేపు నా గతి ఏమిటి?"

"అందే నా గురించి నీకు ఏమీ పట్టదన్నమాట"

"అలా అనికాదు, నువ్వు ఏం అడిగినా చేస్తాను, నీ ఉద్యోగం గురించి తప్ప"

"అయితే నాకొక వరం ఇస్తావన్నమాట"

"అవును, నీ ఉద్యోగం తప్ప"

" మా మంజుల చదువులో వుంది కదా అని చెప్పి ఇన్నాళ్ళూ దాని పెళ్ళి విషయం వాయిదా వేస్తూ వచ్చాను. దాని చదువు పూర్తి కావడం, నా ఉద్యోగం పోవడం ఒకేసారి జరిగాయి. ఇప్పుడు పెద్ద కట్నంపోసి దాని పెళ్ళి చెయ్యడం నాకు సాధ్యమా? దాని పెళ్ళి సమస్య."

"అర్థం అయ్యింది. దాని పెళ్ళి నీకు సమస్య కాకుండా చూస్తాను. సరేనా?"

"ఎలా?"

"ఏముంది? నా కొడుకు గోవర్ధనంకి దాన్నిఇచ్చి పెళ్ళి చేస్తాను. కానీ కట్నం అక్కర్లేదునాకు. నా మాట మా వాడు కాదని కూడా అనడు. మీ అమ్మాయి ఏమంటుందో చూడు..."

"ధన్యోస్మి. దానికి అభ్యంతరం ఏంవుంటుంది? గోవర్ధనం అంటే దానికి ఇష్టమే అన్న విషయం నేను గ్రహించాను. నా సమస్య తీర్చావు చాలా సంతోషం"

పరమహంస తృప్తిగా తల ఆడించాడు

"కూతురు సమస్య తీరిందని సంతోషంగా వుంది కానీ ఇంతమాత్రాన్న నాకున్న సమస్యలన్నీ తొలగిపోయినట్లా యేం? అసలే ఉద్యోగం పోయిందన్న బాధతో వాడి సమస్య కూడా వచ్చి మరింత కృంగిపోతున్నాను" అన్నాడు సంగమేశ్వరరావు.

"ఇంకేం సమస్య?"

" నా కొడుకు పరమశివం"

"ఏమైందివాడికి?"


"ఏం కాలేదని అడుగు. నేను ఉద్యోగంలో వుండివుంటే వాడిని ఏదో ఒక మంచి ఆఫీసరుగా జాయిన్‌చేసివుందును. అప్పట్లో చదువు పూర్తి కాలేదనిఆగాను. ఆఫీసరు తన కొడుకుకూడా ఆఫీసరే కావాలని ఆశిస్తాడు. నా ఆశ తీరకపోతే ఇకనేను బ్రతికి ఏం లాభం? రేపట్నుంచి ఇల్లు గడిచేది ఎలా? వాడిక్కూడా ఒక మంచి ఉద్యోగం వచ్చివుంటే నేను ఏ మాత్రం బాధపడేవాడిని కాను ఈరోజు నీ దగ్గరకు ఇలా జోలెపట్టి వచ్చేవాడిని కాను..."

"అర్థం అయ్యింది. నీకు ఆసమస్య కూడా తీరుస్తాను..."



"పెళ్ళిలో పెళ్ళికూతురు చేయి ఎందుకు పట్టుకుంటాడు పెళ్ళికొడుకు?"

"ఆత్మరక్షణకోసం!"



"అం.టే, రెండో వరం ఇస్తావన్న మాట..."

"అవును....అదికూడా నీ ఉద్యోగం విషయం తప్ప..."

"ఏం చేస్తావు?"

"ఏముంది? వాడికొక మంచి ఉద్యోగం ఇప్పిస్తాను. ఆఫీసరుగా వాడికి పోస్టింగ్ ఆర్డర్స్ ఇప్పిస్తాను..."

"చాలు బావా చాలు...నాకు చాలా పెద్ద ఉపకారం చేశావు..."

"ఇంకేమీ సమస్యలు లేవు నీకు వెళ్ళిరా..." అన్నాడు పరమహంస.

"రెండు వరాలు ఇచ్చావు. ముచ్చటగా మూడోవరంకూడా ఇయ్యి...." బ్రతిమాలేడు సంగమేశ్వర్రావు.

"పోనీలే...ఆఖరివరం అని అడుగుతున్నాడు. ఇచ్చేస్తేసరి..." అనుకున్నారు పరమహంస.

"సరే బావా!...ఆఖరి వరంకోరుకో అదికూడా నీ ఉద్యోగం గురించి తప్ప"

"అలాగే...నా పాత పార్టీలంతా గతంలోలాగే నన్ను గౌరవిస్తూ, గతంలో జరుపుతున్న లావాదేవీలు మళ్ళీ జరిపేలా అనుగ్రహించు..." అన్నాడు సంగమేశ్వరరావు.

"సరే...అలాగే కానీ..." అన్నాడు పరమహంస వెంటనే.

"అయితే నాకు మళ్ళీ ఉద్యోగం ఇప్పిస్తున్నట్టే మరి..." అన్నాడు ఆనందంగా సంగమేశ్వరరావు.

"ఎలా?" ఆశ్చర్యంగా అన్నాడు పరమహంస.

"వాళ్ళంతా నన్ను గతంలోలాగ ఎప్పుడు గౌరవిస్తారు? నేను ఆ పదవిలో ఉన్నప్పుడు. గతంలోలాగ లంచాలు ఎప్పుడు ఇస్తారు? నేను ఆ పదవిలో ఉన్నప్పుడు, కనుక నీ ఆఖరి వరం నెరవేరాలంటే నాకు ఆ ఉద్యోగం తిరిగి ఇప్పించాలి...అంతేకదా!..."అన్నాడు సంగమేశ్వరరావు లా పాయింట్ లాగుతూ.

"నీ వాక్చాతుర్యానికి సంతోషిస్తున్నాను. ఆడినమాట తప్పను. రూల్సుకి వ్యతిరేకం అయినా, నీ మీద అవినీతి

నిరూపణాలన్నీ, అసత్యాలని రుజువుచేసి నీకు మళ్ళీ ఆ ఉద్యోగం ఇప్పిస్తాను. తప్పుతుందా?'' అన్నాడు పరమహంస.

"సంతోషం..." అన్నాడు సంగమేశ్వరరావు ఆనందంతో పొంగిపోతూ.

"నీ మొదటి రెండు వరాలు కూడా" సణిగాడు సంగమేశ్వరరావు.

"అలాగే తప్పకుండా. దాని గురించి నువ్వు బెంగ పెట్టుకోకు..." అన్నాడు అభయహస్తం ఇస్తూ పరమహంస.

"నా బెంగ తీరిపోయింది. నిజంగా నువ్వు గొప్పవాడివి. నమ్మిన వాళ్ళను కాపాడే మంచి గుణం ఉన్నవాడివి. నువ్వు నా బంధువర్గంలో కావడం నేను ఏ జన్మలోనో చేసుకున్న అదృష్టం..."

సన్నగా నవ్వాడు పరమహంస.

ఆనందంగా సిగరెట్ వెలిగించాడు సంగమేశ్వరరావు.

అతనిలో ఆనందం వర్ణించనలవిగాకుంది. గత వైభవం తిరిగి వరించబోతోందన్న తలపు అతన్ని నిలవనియ్యటం లేదు.

○ ○ ○

"అదిరా మామయ్య కథ..." పూర్తి చేశాడు గోవర్ధనం.

"తర్వాత ఏమైంది?" అడిగేడు మారుతీరావు, కథంతా ఆసక్తిగా విని.

"అవ్వడానికి ఏముంది? మంజుల నా భార్య అయ్యింది. పరమశివం ఆఫీసరయ్యాడు. మామయ్యకు మళ్ళీ ఉద్యోగం వచ్చింది. ఉద్యోగంపోయిందన్న కసి బాగా పెంచుకుని ఉన్నాడేమో, ఇదివరకు కంటె ఎక్కువగా లంచాలు మేస్తున్నాడు అంతే..."

"ఆహా! అయితే మీ మామయ్య దేవాంతకుడన్నమాట..." అన్నాడు మారుతీరావు.

ఇంతలో లోపల్నుంచి మంజులవచ్చి రెండు కప్పులతో కాఫీలు తెచ్చింది. భార్యను పరిచయం చేసాడు గోవర్ధనం మిత్రుడికి.

"మీ అన్నయ్య పరమశివంకి వీళ్ళ చెల్లెల్ని ఇయ్యాలన్న ఉద్దేశంతోవచ్చాడు. మీ కుటుంబం గురించి వివరాలు అడిగేడు మీనాన్న గురించి ఒక కథ చెప్పాను. అటువంటి తెలివైన కుటుంబంలో పిల్లనిస్తే బాగుంటుందన్న ఉద్దేశం వ్యక్తం చేయడానికే ఈ కథ చెప్పాను అంతే" అన్నాడు మంజులతో కొంచెం ఎపాలజీగా.

"అవునండీ...కొంచెం ఉత్తరంరాసి మీ వాళ్ళకు ఎప్పుడు వీలుంటుందో కనుక్కోండి పిల్లనుచూసుకునేందుకురమ్మని రాస్తాను..." అన్నాడు మారుతీరావు మంజులతో!

"అలాగే..." అంటూ లోపలకు వెళ్ళిపోయింది మంజుల!

ఆరాత్రి భర్తతో పోట్లాటేసుకుంది మంజుల!


"ఇలా అందరికీ మా కుటుంబం గురించి కథచెప్పడానికి వీల్లేదు! అంతే" అంది!

"అలాగే!..." అంటూ చెంపలు వేసుకుని దగ్గరకు తీసుకున్నాడు మంజులను గోవర్ధనం!

●



రూ॥ 1,00,000 ల విలువగల బహుమతులు గెలవండి



(మాదిరి మొత్తం 15)

(B)

4	9	2
3	5	7
8	1	6

మొదటి బహుమతి :- నేపాల్‌కు విమాన ఉచితయాత్ర (ఫైవ్ స్టార్ హోటల్‌లో బసకు ఉచిత ఏర్పాట్లు) లేదా నగదు 10,000/-.

కన్సోలేషన్ బహుమతులు : జపాన్ మోడల్ సోనీ టు ఇన్-వన్. (చైన్ స్కీమ్)

కాగితంపై 9 ఖాళీ గళ్ళను గీసి 2 నుండి 10 వరకు అంకెలను ఒకేసారి ఉపయోగిస్తూ ఎటుకూడినా మొత్తం 18 **రావాలి.** ఎంట్రీలు 15 రోజుల్లో చేరాలి.

SHIVA SALES (JH)

P. B. No. 7026, New Delhi-110 002.

రూ॥ 1,00,000 ల బహుమతులు గెలవండి

(మాదిరిమొత్తం: 78)

25	30	23
24	26	28
29	22	27

మొదటి బహుమతి : రాజ్‌దూత్ మోటార్ సైకిల్ లేదా కలర్ టి. వి.


కన్సొలేషన్ బహుమతులు : లేటెస్ట్ జపాన్ మోడల్ సోనీ టు ఇన్-వన్ రు. 525/- ల విలువగలది కేవలం 175/- లకే లభిస్తుంది. (చైన్‌స్కీమ్)

9 ఖాళీ గళ్ళను గీసి 21 నుండి 29 వరకు అంకెలను ఒకసారే ఉపయోగిస్తూ మొత్తం 75 రావాలి.


ఎంట్రీలు 20 రోజుల్లోగా చేరాలి.

GRANDLAY TRADERS (JH)

995, Janta Flat, Nandnagari, Delhi-110 093.



సాహిత్య గళ్ళనుడికట్టు-8



చిరునామా:

ఆ ధా రా లు

అడ్డము :

1. జిందాబాద్, ముర్దాబాద్.... ఏదైనా.... అదే! 3. నాటి భారతంలో ప్రయత్నం నేటి భారతంలో నౌకరీ. 5. ఇంచుమించుగా మంచి మన్మథుడు. 6. వియ్యానికి, కయ్యానికి.... సమానమైన వారు. 8. ....యను నామంబు నారుకాకికి లేదే. 11. కళ్ళాల లాంటివే నారతో చేస్తారు. 12. లక్ష్మి లాంటి స్త్రీరత్నం. 13. ఏ వయసులోనూ మనసు... 15. లేదు... పర భాషలో. 17. పెత్తనం చివర ఒక రుచి. 18. కరతాళం 19. యముని మహిషంలో చివర గుర్రపుసాం. 20. క కచ్చితం.... జాలి.

నిలువు :

1 వెదురుతో ఇల్లు తయారు చేయొచ్చు. 2. క్రమ్ముకున్న జడివాన. 3. పరుగెత్త గెంతు వేయగా.... 4. ముద్దు తరవాత ఈ క్షీరం. 7. వర్షంతో మొదలైన దండు సుగ్రీవాజ్ఞను పాలిస్తాయి. 9. అక్కడ విపరీతంగా వ్యాపారం

జరుగుతుంది కాబట్టి. 10 [illegible]
13. "పలుకర మనిషి" అంటే బాగులు అంటాడేమిటి. 14. ఎప్పుడూ ఉండే తరం. 16. స్నేహితములో మంచి కోరిక ఉంటుంది కదా! 17. అకటకటా! సామానెక్కడ పెట్టుకోవాలి?

1గో	డ	2మీ	3ది	పి	ల్లి	4వా	ట	5ము
తి	■	6స	ష్ట	■	■	త	■	సు
7కా	న	మే	■	8అ	కు	■	9లా	గు
డ	■	ష	■	ని	■	10శ	■	[illegible]
న	■	11ము	ది	మ	చే	త	■	గు
కు	■	ట	■	ఘ	■	ది	■	డ్డు
12లా	భం	■	13వో	ట	■	14స్తో	మ	లా
గు	■	15బా	■	■	16ప	త్స	■	ట
17స	వ	కా	యు	పిం	డ	వం	ట	ట

ఆరుద్ర గళ్ళనుడికట్టు—7 విజేతలు :

1. డా॥ కె వి. నరసింహారావు, భోపాల్. 2. ఐ. భార్గవి. ఖమ్మం. 3. ఎన్. ఆంజనేయులు, కామేపల్లి. 4. విజయలక్ష్మి, గుంటూరు. 5. కె. యన్. మాలి, శ్రీకాకుళం. 6 వి. డి. నరసింహాచార్యులు. చర్ల. 7. ఎ. మణిమాల, శ్రీకాకుళం. 8. తనికెళ్ళ కళ్యాణి, విజయనగరం. 9. చెన్నావఝల సీతారామయ్య, తిరుపతి. 10. ఆర్. యస్. యస్. సీతారామస్వామి, జిన్నూరు. 11. ఇ. సీత, హైద్రాబాదు-29. 12. జనపరెడ్డి సత్యవీరమణి, కొత్తపల్లి. 13. టి. పి. రామానుజ, రామతీర్థం. 14. డా॥ కె. జి. జయరామిరెడ్డి, కర్నూలు. 15. సి వి.యన్. శోభన్‌బాబు, బెంగుళూరు-12 16. పి. ఎ. లక్ష్మి, తాడేపల్లిగూడెం. 17. పెమ్మరాజు గోపాలకృష్ణమూర్తి. పెదబొడ్డేపల్లి. 18. డా॥ యస్. ప్రభాకరరావు, విజయనగరం. 19. మాదిరాజు విజయానందకృష్ణ, ఖమ్మం. 20. శ్రీమతి కొల్లూరు లక్ష్మి, హైద్రాబాద్-28. 21. ఇ. టి. రామారావు, శ్రీహరికోట. 22. టి. బాల మురళీకృష్ణ, వాత్తేరు. 23. వి. నరసింహులు, ఏటిగడ కిష్టాపూరు.

నిబంధనలు

1 ప్రతి నెలా పూరించిన గళ్ళ నుడికట్టు మా కార్యాలయానికి 20 వ తేదికి చేరాలి.

2 సంచికలో గడినే వాడాలి. విడికాయితాల పై గళ్ళుగీసి నింపరాదు.

3 గళ్ళ నుడిపై మీ చిరునామా రాయడం మరవకండి.

4 నుడికట్టు పంపే కవరుపై "ఆరుద్ర గళ్ళ నుడి కట్టు" అని విధిగా రాయాలి.

ట్రేడ్ యూనియన్

కామ్రేడ్స్,

మనందరం గత పద్దినాలబట్టి సమ్మె సేత్తున్న సంగతి మీకు సెప్పక్కర్లే మన కనీసకోరికలగేం. పదిరూపాయలు జీతాలు పెంచమన్నాం సైకిలెట్టుకోవడానికి లోండ్ అడిగాం... తిన్నతిండానికి ఓ డైనింగ్ శాలడిగాం...మనం కష్టపడి సెవటోడ్చిపనిసేత్తున్నాం. కార్మికసోదరులంతా నిబ్బరంగా వుండాల. ఇయాల సాగించాల. ఈ రిలే నిరాహార దీచ్చలు సాగించాలా. మరి ఢిల్లీకి హయిదరాబాద్ కి అరిజెంటుగా ఎల్లాలా.... కరుసుల కోసం మీకు తోచినవి పది పైసల నుంచి ఎంతయినాసరే అక్కడెట్టిన సమ్మె నిధి డబ్బాలోవేయాల్సిందిగా మనవి సేత్తున్నా మనందరం ఐకమత్తంగా వుండాల. సెలవ్. అని కుర్చీలో కూర్చున్నాడు ఆ పేక్టరీ వర్కర్స్ యూనియన్ హానరరీ



నేనుఇమానంలో హైదరాబాదెల్లిమనముఖ్యమంత్రిగోరితోను,కార్మికమంత్రిగోరితోను మాటాడుతా. ఆల్లు ఇనకపోతే ఢిల్లీ ఎల్లి ప్రధాన మంతిరితో మాటాడుతా. మన కార్మికుల కష్టాలు వారికి మనవిసేసి వారు మన ఫేక్టరీ మేనేజిమెంటు వారికి బుద్ధి సెప్పి మనకి రావలసినవన్నీ ఇప్పించేలా సేత్తా...నాతోపాటు మన యూనియన్ కార్యదర్శి పానకాలరాజుగారు కూడా వస్తారు. కామ్రేడ్స్ మేం ఆదోరానికల్లా ఇక్కడుంటాం. ఎన్ని కష్టాలొచ్చినా, ఎవరు బలవంతపెట్టినా మీరు సమ్మె కొన ప్రెసిడెంట్, మాజీ కౌన్సిలర్ నిశాని రాజు.

యూనియన్ జిందాబాద్!

కార్మికుల ఐక్యతా వర్థిల్లాలి!

× × ×

ఆరాత్రి ఆ వూళ్ళో ఓ ఫైవ్‌స్టార్ హోటల్‌లో అందమైన అతివలు అందచేస్తున్న పార్శన్ విస్కీ తాగుతూ కార్మికుల సమస్యలు చర్చిస్తున్నారు ఆఫ్యాక్టరీ మేనేజిమెంటువారు, యూనియన్ సెక్రటరీ పానకాలరాజు, యూనియన్ గౌరవ అధ్యక్షుడు నిశానీ రాజు.

"మరీ మనిషికి పదేసి పెంచమనడం బాలేదు. స్ట్రైయిక్‌పిరియడ్ పనిచేయందే ఎలా జీతం ఇమ్మంటారు" అన్నాడు ఫ్యాక్టరీ మేనేజింగ్ డైరెక్టర్ పాల్.

"దేవుడొచ్చి సెప్పినా వినరువాళ్ళు" అన్నాడు నిశాని రాజు.

"ఆరు రూపాయలు కార్మికుడికి, ఒక రూపాయి మీకు స్ట్రైయిక్‌పిరియడ్ జీతం కోతని వాయిదాల పద్ధతిమీద నెల నెలా కోసుకోడానికి, సైకిల్ స్టాండు వెంటనే కట్టడానికి, కొద్దినెలల్లో డైనింగ్ హాలు కట్టించడానికి మీరు వాళ్ళని ఎలాగైనా



ఒప్పించాలి" అన్నాడు మేనేజింగ్ డైరక్టర్.

"ఐదురూపాయలు కార్మికుడికి, రెండ్రూపాయలు నాకు వేసుకోండి. మీరన్నట్టు మిగిలిన వాటికి, ఐదురూపాయిలకి వాళ్ళని ఒప్పించి మూడ్రోజుల్లో వారు పనిలోకి వచ్చేలా సేత్తా!

"థాంక్స్! హోటల్ ఎలా వుంది... ఎడ్వాన్సుగా ఖర్చులకి ఈ రెండువేలు ఉంచండి. మద్రాసునించి "ఊర్వశి"ని తెప్పించాం మీ కోసం...రెస్ట్ తీసుకోండి...వస్తాం...గుడ్‌నైట్ అంటూ శెలవు పుచ్చుకున్నారు ఫ్యాక్టరీ మేనేజ్‌మెంట్‌వారు.

"కార్మికుల దగ్గిర సమ్మె నిధికోసం వసూలుచేసిన పదివేలలో నా పావలా వాటా తీసుకున్నాను. మిగిలినది మీ దగ్గిరుంచండి' అని చిన్న కాష్‌బాగ్ ఇచ్చాడు యూనియన్ సెక్రటరీ.

"ఆ డ్రైవర్ నంజుకొడుక్కి చెప్పావా ఎల్లుండి రాత్రి నువ్వన్ని కార్లో అనకాపల్లి స్టేషన్‌లో వగ్గేయాలని. గోదావరి ఎక్స్‌ప్రెస్‌లో ఆదివారం ఉదయం రావాలి ఇక్కడికి మళ్ళీ. వాల్‌తేరు స్టేషన్‌లో మనగురించి దండలతో ఎదురుచూస్తారు జనం మనమీద కొండంత ఆశతో.

"అన్నీ సవ్యంగా ఏర్పాటుచేసా మీరు ఎల్లుండివరకూ "ఊర్వశి"తో అరస్టు అవండి, రూంనెంబరు సెవెన్‌లో శోభ నాకోసం ఎదురుచూస్తోంది. గుడ్‌నైట్ అన్నాడు సెక్రటరీ.

గుడ్‌నైట్! ●

భమిడిపాటి అనంత నారాయణ

ఈ ముల్లుతో


ఈ ముల్లుతో
చెవుల్లో గుండా కళ్ళలో గుండా శరీర ప్రవాహాల గుండా
గుండెల్లో కొన గుచ్చితే- నీ కనుకొలకుల్లో
ఒక కన్నీటి పల్లేరికాయ ఒలికితే నాకు తృప్తి—
ఆ పల్లేరుకాయ నా రక్తంలో దొర్లుతుంటే
పాము కాటందినవాడిలా మెలికలుతిరిగిపోతుంటే నీకుతృప్తి-
జిల్లేడు ఆకుని ఎక్కడ గుచ్చినా పాలుబికినట్లు
సర్వే సర్వత్రా కన్నీటి పాలు.
నేపథ్యాలు కనపడవు
కళ్ళ పద్యాలు మాత్రం ముళ్ళల్లా కమ్ముకుంటాయి
శరీరం కనపడదు- జీవితం కనపడదు.
మూలుగు మాత్రం వినబడుతుంది.
టేబులు మీద తల ఆనించి విను,
కుర్చీలో వెనక్కి వాలి విను
చిన్నపిల్లల చేతుల్ని తీసుకొని కళ్ళమీద కప్పుకొని విను
ఆడా మగా జంతువుల తోకలెత్తి విను—
వాకిళ్ళ పుస్తకాల్ తెరిచి, కిటికీ కర్టెన్ ఆకుల్ని చీల్చి విను
ఆకాశం కేసి విను
భూమ్మీద వాలిపోయి రాలిపోయి విను
మూలుగే మూలుగు — మూలుగు = ముల్లు.

Edited & Published by V. Leelavathy Raghavaiah at 1-8-519/11, Chikkadapalli, Hyd-20, & Printed by P. Ramakrishna at Raghava Printers 1-8-4/1/1, Chikkadapalli, Hyderabad-20.



లైఫ్‌బాయ్ ఎక్కడో ఆరోగ్యం అక్కడ

రోజంతా పని చేసిచేసి
అలసిపోయినప్పుడు,
బాగా ఆటలాడినప్పుడు
లైఫ్‌బాయ్‌తో
స్నానాన్ని మించినది
లేదు. మీ అలసట
పోగొట్టి మీకు మళ్లీ
శుభ్రంగా, ఆరోగ్యంగా
ఉన్న అనుభూతినిస్తుంది
లైఫ్‌బాయ్.






లైఫ్‌బాయ్ మురికిలోని క్రిములను వదలగొడుతుంది

హిందుస్థాన్ లీవర్ వారి విశిష్ట ఉత్పత్తి

LINTAS L 88 1810 TL



స్త్రీ మనోభావాలకు
అందమైన
భాషలు ఎన్నెన్నో.
అందులో విమల్ ఒకటి.
VIM